
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 39, పేజీలు : 12 వెల : 6.50


మూడోసారి చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ 9లో

హెచ్3 ఎన్2 వైరస్‌తో ఇద్దరు మృతి

## నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు తిరస్కృతి

### స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలకపరిణామం

### సిఐడి పిటిషన్‌కు కోర్టు నిరాకరణ

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసుల్లో కీలక నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను సీఐడీ ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు.కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది. ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది.భాస్కర్‌ను సీఐడీ అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది.హైకోర్టులో లంచమోషన్ పిటిషన్ వేసింది.ఈ పిటిషన్‌ను విచారణకు హైకోర్టు అనుమతించింది.సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జీవీఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడీ అదుపులోకి తీసుకుంది.అనంతరం ఆయన్ని కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వచ్చారు.నిబంధనలను అనుసరించి విజయవాడలోని సీఐడీ కోర్టులో ఆయనను హాజరు పరిచారు. జీవీఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8మందిని సిఐడీ అరెస్ట్ చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజా ధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణలున్నాయి. ఈ స్కామ్‌లో జీవీఎస్ భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సీఐడీ దర్యాప్తులో వెల్లడించింది. టీడీపీ ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా ≫2

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

### ఎస్‌ఎల్‌బిసి సమావేశంలో సిఎం జగన్

### వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యసాధనా అధికమే

### విద్యా, గృహరుణాలు మరింతగా ఇవ్వాలని బ్యాంకులను కోరిన సిఎం


శుక్రవారం ఎస్‌ఎల్‌బిసి చైర్మన్ ఎ.మణిమేకలై తదితరులు సిఎం జగన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బ్యాంకింగ్ వ్యవస్థ అద్భుత విజయాలను సాధిస్తోందని,2022-23 ఆర్థిక సంవత్సరానికి సబంధించి మొదటి తొమ్మిది నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలకు మించి సాధించిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఇది 124.69శాతంగా ఉందని చెప్పడానికి సంతోషకరంగా ఉందన్నారు.ప్రభుత్వం చురుకైన విధానాల వలన గత ఆర్థిక సంవత్సరం రాష్ట్రం 11,43శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటను సాధించిందన్నారు.ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా అధిక వృద్ధి రేటు సాధించామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యాలను అధిగమస్తామన్నారు. విద్యా, గృహ నిర్మాణాలకు బ్యాంకర్లు మరింత అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన శుక్రవారం ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకుల సమావేశం (ఎస్ఎల్‌బీసీ)222 జరిగింది.ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ గత ఏడాది ఎంతమేర రుణ ప్రణా ళిక లక్ష్యాలను చేరుకున్నట్లు తెలిపింది. ప్రాథమిక రంగానికి ఇవాల్సిన రుణాలన్ని దాదాపు ఇచ్చామని తెలిపింది.మిగిలిన రంగాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల కన్నా ఎక్కువ రుణాలను ఇచ్చామని వెల్లడి చేసారు. ప్రాథమిక రంగానికి 2022-2రుణ ప్రణాళికలక్ష్యం రూ. 2,35, 680 కోట్లు ఇచ్చిన రుణాలు రూ. 2,34,442 కోట్లు అని తెలిపింది.99.47శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. వ్యవసాయరంగానికి రుణాల లక్ష్యం రూ.1,64,740 కోట్లు నిర్దేశించినట్లు ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంతకన్నా ఎక్కువగా రూ.1,72,225 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ తెలిపింది. అంటే 104.54 శాతం చేరుకున్నామని ఎస్ఎల్‌బీసీ వివరించింది. ఎంఎస్ఎంఈ రంగానికి రుణాలు లక్ష్యం రూ.50,100 కోట్లు నిర్దేశించామన్నారు. అంతకన్నా ఎక్కువగా 5,149 కోట్లు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ వెల్లడించింది. ప్రాథమికేతర రంగానికి రూ.83,800కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్య నిర్దేశితమని ఎస్ఎల్‌బీసీ తెలిపింది.దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.1,63,903 కోట్లు అంటే 195.59శాతం మేర రుణాలు ఇచ్చామని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో స్పష్టం చేసింది. ఎస్ ఎల్ బీసీలో సీఎం జగన్ మాట్లాడుతూ కొన్ని రంగాలకు సంబంధించి పనితీరు చాలా ప్రశంసనీయంగా ఉందన్నారు. అయినప్పటికి ≫2

## వైఎస్సార్సీ హయాంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

### మదనపల్లెను జిల్లా కేంద్రం చేస్తాం

### బహిరంగసభలో నారా లోకేష్

**మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువుగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. శుక్రవారం మదనపల్లె సమీపంలోని టికెఎం వెంచర్‌లో జరిగిన బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఏ పథం ప్రారంభించిన అందులో ఎక్కువ అవి నీతే ఉంటుందన్నారు. చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఏపిగా ఉంటే జగన్ పాలనలో ఫినిష్ ఆంధ్రాగా ఉంటుందన్నారు. ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రం లోనే టమోటా వ్యాపార లావాదేవీలకు పేరుపొందిన మార్కెట్‌యార్డును దత్తత తీసుకొని రైతులను అన్ని విధాల ఆదుకొంటామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నాలుగు నియోజకవర్గాలను కలిపి మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటి స్తామన్నారు. ఎంతో పవిత్రభూమిగా పేరుపొందిన మదనపల్లె స్వాతంత్ర్య ఉద్యమాలకు పుట్టిన గడ్డ అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మగాంధీ మదనపల్లెకు వచ్చినపుడు భారీగా విరాళాలు ఇచ్చి గొప్ప మనసును చాటుకొన్నా రన్నారు. బ్రిటీష్‌వాళ్ళను తరిమికట్టేలా బిటి కళాశాల విద్యార్థులు ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారన్నారు. జాతీయ గీతమైన జనగణమనను విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఇదే మదనపల్లెలోని బెంగాళి నుంచి ఆంగ్లంలోకి అనువధించారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం మదనపల్లెను నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను అవమానపరుస్తున్నారన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, మంత్రి ఉండికూడా పట్టణానికి అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబం ఇసుక, మట్టి, భూకబ్జాలు, అక్రమ క్వారీల పేరుతో వేల కోట్లు దోచుకొంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే వక్ఫ్‌బోర్డు ఆస్థులకు సంబంధించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాల్లో ఎంపి, ఎమ్మెల్యే, మంత్రులు భాగస్వామ్యం అని తెలిపారు. బాహుదా ప్రాజెక్టు నుంచి రోజుకు 100ట్రిప్పర్లు అక్రమంగా తరలిస్తూ లక్షలాదిరుపాయలు దండుకొంటున్నారన్నారు. బిల్డప్ బాయ్‌గా జగన్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అన్ని కొనసాగిస్తామన్నారు. వైకాపా పాలనలో ఎస్సి, ఎస్టిలతో పాటు మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. వైకాపా దాడులు అరికట్టాలంటే టిడిపిని ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైకాపా అరాచకాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో ఆడుకొం ≫2


శుక్రవారం మదనపల్లెలో జరిగిన సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

## ఆందోళనలు కొనసాగిస్తాం

### షెడ్యూల్‌ను సిఎస్‌కు అందజేసిన ఉద్యోగ సంఘం నేతలు

**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటి అధ్యర్యంలో ఉద్యో గుల ఆందోళనా కార్యక్రమాల షెడ్యూల్‌ను సిఎస్‌కి సియస్ క్యాంపు కార్యాలయంలో అంద జేసినట్లు ఆ సంఘనాయకులు బొప్పరాజు, పలి శెట్టి దామోదరరావు తెలిపారు. ఏపిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,రిటైర్డు, కాంట్రాక్టు మరి యు ఔట్ సోర్సింగు ఉద్యోగులు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యధోరణికి నిరసనగా ఉద్యోగుల నుండి వస్తున్న వత్తిడి మేరకు దశల వారిగా ఆందోళనా కార్యక్రమాలను కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్న విషయం తెలసిందేనన్నారు. రెండు సంవత్స రాలుగా ఉద్యోగులకు చెల్లించాల్సి న డబ్బులు చెల్లించకపోవడం, ఉద్యోగులకు చట్ట ప్రకారం చెల్లించాల్సి న అన్నీ రకాల ఆరియర్సు, లీవ్ ఎన్ క్యాష్మెంట్లు, మెడికల్ రీయింబర్స్ మెం టు బిల్లులు, డిఏ బకాయిలు, కొత్తగా ఇవ్వా ల్సిన డిఏలు తదితర ఆర్థికపరమైన అంశాలతో పాటు ప్రభుత్వమే హామీ ఇచ్చిన ≫2

## పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

### భారీగా డబ్బును పక్కా ప్లాన్‌తో దోపిడి చేసిన కేరళ ముఠాను పట్టుకున్న అనంత పోలీసులు

### మధ్యప్రదేశ్ తుపాకుల ముఠా, నైజీరియన్ ముఠాలకు చెక్ పెట్టిన అనంత పోలీసులు

### ఆపరేషన్ అనంతతో శ్రీధరన్ ముఠాలోని నలుగురి అరెస్టు

### రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న డబ్బును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, మార్చి 10 ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగళూరు రౌడీషీటర్ల అరాచకాలు/ అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపైఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హవాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వారినుంచి రూ.1.89కోట్లనగదు, 2 కార్లు, 5మొబై ≫2

## 13 దాకా అవినాష్‌ను అరెస్టు చేయొద్దు

### సిబిఐకి హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకా హత్య కేసులో సిబిఐ తనను అకారణంగా వేధిస్తోందని కడప ఎంపి అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన అత్యవసర పిటిషన్ శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. దీనిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అవినాష్ రెడ్డిని సోమవారం వరకు అరెస్టు చేయవద్దని సిబిఐని హైకోర్టు ఆదేశించింది. అంతకుముందు అవినాష్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పలు సిబిఐ గురించి పలు ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి విచారణలో భాగంగా తనపై సిబిఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా చూడాలని అవినాష్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. ఓవైపు ఈ కేసుకు సంబంధించి అవినాష్‌రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణలో వుండగానే దీనిపై హైకోర్టులో విచారణ సాగింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి తరపున ఆయన న్యాయవాది వాదించారు. సిబిఐ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తన క్లయింట్ సమాధానాలు ఇచ్చారని, విచారణకు పూర్తిగా సహకరిస్తూనే వున్నారని తెలిపారు. అయితే విచారణలో భాగంగా అవినాష్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలాన్ని సిబిఐ యధాతథంగా నమోదు చేస్తు ందనే నమ్మకం లేదని న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించి వీడియో రికార్డింగ్ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఎలాంటి అపనమ్మ ≫2

వివేకా హత్య ఆస్తుల కోసమే 10లో

సిబిఐ విచారణ సవ్యంగా సాగడంలేదు: అవినాష్





**VIJAYAWADA:** VARUN MOTORS: 9885701729, MITHRA AUTO AGENCY: 8886063544 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956, 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 9500164999 | **NELLORE:** BHARGAVI AUTOMOBILES: 9248788999, VISHNU CARS: 7995088876 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్‌హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

# భారతీయుల భద్రతకు ఆస్ట్రేలియా ప్రధాని హామీ

## ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ తనకు హామీ ఇచ్చారని ప్రధాని మోడీ తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయం ఇద్దరి మధ్యా జరిగిన చర్చల్లో ప్రస్తావనకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఇద్దరు ప్రధానులు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించిన నివేదికలు చూశాను. ఆ అంశాన్ని ఆస్ట్రేలియా ప్రధానికి తెలియజేశాను. ఆయన ఆస్ట్రేలియాలోని భారతీయుల భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని మాట ఇచ్చారు' అని తెలిపారు. గతవారం బ్రిస్బేన్‌లోని హిందూ ఆలయం శ్రీలక్ష్మీ నారాయణ్ ఆలయంపై ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేశారు. ఆస్ట్రేలియాలో గత రెండు నెలల్లో హిందూ ఆలయాలపై జరిగిన దాడుల్లో ఇది నాలుగోది. అలాగే ఇరు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక అంశాలపైనా ఇరువురు ప్రధానులు చర్చించారు. 'భారత్,ఆస్ట్రేలియా క్వాడ్‌లో సభ్యదేశాలు. ఈ యేడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా ప్రధాని నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జి 20 సమావేశానికి హాజరు కావాలని ఆయనను ఆహ్వానించాను' అని ప్రధాని మోడీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలులాంటి అంశాల్లో సంబంధాలు మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పరిస్థితులపై నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఇరువురు ప్రధానులు బోర్డర్..గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌ని తిలకించారు. 75 యేళ్ల ఇండో..ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోడీ, ఆల్బనీస్ స్టేడియానికి వెళ్లారు.

# రిమాండ్‌కు తిరస్కృతి

≫ వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇం డియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మక్కై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి. అయితే జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు పంపాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ సీఐడీ కోర్టు అంగీకరించలేదు.ఆయనను 41-ఏ సీఆర్పీసీ ప్రకారం నోటీసులు ఇచ్చి విచా రించాలని కోరింది. ప్రస్తుతం సిఐడీ కోర్టు ఆదేశాలపై సిఐడీ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన లంచమోషన్ పిటిషన్‌ను న్యాయస్థానం స్వీక రించింది.కేసు విచారణకు అనుమతించింది.

# ఎపి ఆర్థికవృద్ధిరేటు అధికం

≫ కొన్ని రంగాలకు సంబంధించి గమనించిన అంశాలను బ్యాంకింగ్ రంగం దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. విద్య,గృహ నిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాల స్థాయి కన్నా రుణాలు తక్కువగా ఉన్నాయన్నారు. విద్యారంగానికి కేవలం 42,91శాతం, గృహ నిర్మాణ రంగానికి 33.58శాతం మాత్రమే రుణాలు ఇచ్చాయన్నారు. సామాజిక - ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమన్నారు.బ్యాంకింగ్ రంగాలు విద్య,గృహ నిర్మాణం రంగాల పట్ల మరింత సానుకూల దృక్పథంతో,అనుకూల కార్యచరణత ముందడుగు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు.30.75 లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసామన్నారు. ప్రభుత్వమే ఈ ఇళ్ళ స్థలాలు సేకరించి, లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు.ఈ ఏప్రిల్ నెలలో మరో 3లక్షల ఇళ్ళను నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 25లక్షల ఇళ్ళు నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందిస్తోందన్నారు.సిమెంటు, స్టీలు రాయితీ ధరలకు అందిస్తోందన్నారు. వీటికి అదనంగా ఇళ్ళ నిర్మాణ లబ్ధిదారులకు రూ.35వేలు రుణం,3శాతం వడ్డీతో అందించాలని బ్యాంకులతో చర్చిచామన్నారు.గృహనిర్మాణ రంగంలో బ్యాంకులు మరింత ఊతం ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగా నికి వస్తే స్వల్పకాలిక పంట రుణాల విషయంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చూస్తే కేవలం 83.36శాతం మాత్రమే చేరుకున్నామన్నారు. ఎస్ఎల్‌బీసీ దీనికి సంబంధించిన కారణాలపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ కోరారు.ఇక కౌలు రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకింగ్ రంగం బాగా సహకరించాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలకన్నా చాలా తక్కువగా 49.37శాతం మాత్రమే రుణాలను ఇచ్చా రన్నారు.1,63,811 మంది కౌలు రైతులకు మాత్రమే వారి ఖాతాలకు క్రెడిట్ పొడిగించారన్నారు. కౌలు రైతులకు బ్యాంకులు మరింత బాసట నిలవాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ విషయంలో బ్యాంకర్లు పునర్ పరిశీలన చేయాలన్నారు.

మహిళలు దాచుకున్న డబ్బుపై నాలుగు శాతం వడ్డీని ఇస్తూ వారికి ఇచ్చే రుణాలపై అధిక వడ్డీలు సరికాదన్నారు.తక్కువ వడ్డీకి వారికి రుణాలు ఇవ్వాలన్నారు.వీరి పట్ల బ్యాంకులు ఉదారతతో ఉండాలన్నారు. సున్నా వడ్డీ,చేయూత,ఆసరా వంటి పథకాల వల్ల నేడు ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సంఘాల మహిళలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు. చిరు వ్యాపారులు సాంప్రదాయ చేతి వృత్తుల వారి అవసరాలను తీర్చడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రూ.10,000 చొప్పున రుణాలను అందిస్తూ,వీటిపై వడ్డీ బారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు.ఇప్పటి వరకు 25 లక్షల మంది రుణాలు పొందారన్నారు. వీరికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకింగ్ రంగం కుడా చక్కటి ఉత్సా హన్ని ప్రదర్శించిందన్నారు.ఈ ఏడాది కుడా బ్యాంకర్లు అదే ఉత్సాహన్ని కొనసాగించాలని కోరారు. జగనన్న తోడు తదుపరి దశను 2023 జూలైలో ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్దమ వుతుందన్నారు.

రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం,దృఢమైన మౌలిక సదుపాయాల లభ్యత, నైపుణ్యం కలిగిన మానవశక్తి, స్వాభావిక సహజ ప్రయోజనాల కారణంగా ఈ నెల 3,4 తేదిల్లో విశాఖ పట్టణంలో గ్లోబల్ ఇన్వస్టర్ సమ్మిట్ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించిందన్నారు.

ఈ సదస్సు వేదికగా రాష్ట్రంలో పెట్టుబడులకు తమ కృత నిశ్చయాన్ని వ్యక్తం చేసారు.352 ఎంవోయులు ఈ సదస్సులో కుదిరాయన్నారు. రూ.13,05,663 కోట్లు పెట్టుబడులు, 6,03,2234 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఎలాంటి అవంతరాలు లేకుండా ఈ పెట్టుబడులు పెట్టేందుకు రుణాలు లభ్యత అనేది చాలా ముఖ్యమన్నారు. అలాగే అనుబంధ యూనిట్లుకు అవసరమైన మద్దతుకు కుడా బ్యాంకింగ్ రంగం అందిస్తుందన్నారు.దీనికి సంబంధించి అధికారులు ఎప్పటికప్పుడు వస్తున్న పరి శ్రమలు తదితర అంశాలకు సంబంధించి సమాచారాన్ని బ్యాంకులకు అందిస్తారన్నారు.ఈ సమాచారం ఆదారంగా వారికి క్రెడిట్ సౌకర్యాన్ని కల్పించే దుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఎస్ఎల్‌బీసీ చర్చించుకున్న అంశాలన్ని లాజికల్ ఎండ్‌కు రావాలన్నారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, గ్రామవార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, పురపాలక పట్టణాభివృద్ధి స్పెషల్ సీఎస్ యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ,ఎండీ ఇంతియాజ్,ఏపీ టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, వ్యవసాయశాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఏపీఐఐసీ వీసీ అండ్ఎండీ జి.సృజన,ఇతర ఉన్నతాధికారులు, ఎస్ ఎల్‌బీసీ చైర్మన్ ఏ.మణిమేకలై,ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్, నాబార్డు సీజీఎం ఎంఆర్ గోపాల్, డీజీఎం ఏపీ, వికాస్ .జైస్వాల్ పలువురు బ్యాంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమా వేశంలో ఎస్ఎల్‌బీసీ చైర్మన్ ,యూనియన్ బ్యాంకు ఎండీ, సీఈవో ఏ.మణిమేకలై సీఎం జగన్‌ను సత్కరించారు.



శుక్రవారం న్యూఢిల్లీలో హెల్త్ టెక్నాలజీపై అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఆందోళనలు కొనసాగిస్తాం

≫ సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంపుదల తదితర ఆర్థికేతర అంశాలు పరిష్కరించేలా చూడనందున ఈ ఉద్యమ కార్యచరణను కొనసాగిస్తున్నామన్నారు. ఏపిజెఏసి అమరావతి అధ్వర్యంలో మార్చి 9 వ తేదీన నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 17 మరియు 20 తేదీలలో ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్నీ ప్రభుత్వ కార్యాలయాల సందర్శన కార్యక్రమాలు, 21 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఉద్యోగులు వర్కుటూరూల్, 27 వ తేదీన కారుణ్య నియామకాలు పొందని కుటుంబాల ఇండ్ల సందర్శన తదితర ఆందోళణా కార్యక్రమాలు గూర్చి ఈ నెల 9న జరిగిన రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న ఆందోళన కార్యక్రమాల షెడ్యూల్ నోటీసును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశామని ఏపిజెఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోషియట్ ఛైర్మన్ ఫణిపేర్రాజు, కోశాధికారి వి.వి. మురళీకృష్ణ నాయుడు, బి.కిషోర్ కుమార్, వి.అర్లయ్య, ఏ.సాంబశివరావు, యస్.మల్లీశ్వరరావు, బి. జగదీష్ తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

# స్కీమ్‌ల కంటే స్కామ్‌లే ఎక్కువ

≫ టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సంపూర్ణ మద్యపానం చేస్తామని చెప్పిన జగన్ దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అనంతరం లోకేష్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో రాజంపేట ఎంపి అభ్యర్థి గంటానరహరి, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మార్పూరి సుధాకర్‌నాయుడు, డిఆర్ తులసీప్రసాద్, ఎస్ఎ.మస్తాన్, భవానిప్రసాద్, మోడెం సిద్ధప్ప, ఎస్ఎం.రఫి, మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరెస్టు చేయొద్దు

≫ కానికి తావులేదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్న హైకోర్టు అవినాష్ రెడ్డి విచారణ ఏ దశలో వుందో తెలపాలని ఆదేశించిం ది. ఈ కేసుకు సంబంధించి పూర్తి ఫైల్‌ను సోమవారం తమకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై స్పం దించిన సిబిఐ తరపు న్యాయవాది అవినాష్ రెడ్డి విచారణకు సంబం ధించిన ఆడియో, వీడియో రికార్డింగ్ హార్డ్ డిస్క్, కేసు ఫైల్ ఇప్పుడే ఇచ్చేందుకు సిద్దంగా వున్నామని తెలిపారు. అవినాష్ రెడ్డికి సిఆర్‌పిసి 160 కింద నోటీసు ఇచ్చామని, అవసరం అ యితే అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని అదు పులోకి తీసుకునే అవకాశం వుందని సిబిఐ తరపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి అవినాష్ రెడ్డి విచారణకు సంబంధించిన వివరాలన్నీ సోమవారం నాడు సీల్డ్ కవర్‌లో తమకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయరాదని ఆయన ఆదేశించారు.

**వివేకా హత్య కేసు విచారణ మార్చి 31కి వాయిదా**

ఇదిలావుండగా వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై విచారణ జరుపుతున్న హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టు శుక్రవారం నాడు మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ఈ కేసులో నిందితులుగా జుడిషియల్ కస్టడీలో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితో పాటు బెయిలుపై వున్న గంగి రెడ్డి, దస్తగిరిలు హాజరయ్యారు. నిందితులను బందోబస్తు మధ్య పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. అనంతరం చంచల్‌గూడ జైల్లో రి మాండులో వున్న సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలను జైలుకు తరలించారు.

# పోలీసు వలలో హవాలా దోపిడీ ముఠా

≫ ల్స్,13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

**అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు :** కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఒతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం.

హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలో పలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హవాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మ ందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషణ్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హవాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హవాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హవాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హవాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హవాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియస్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హవాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనఖం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

**పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు :** అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.

**సబ్ ఇన్స్‌పెక్టర్లు :** రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్‌ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనంతపురం 3 టౌన్ ఎస్ః వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్దన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.



అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

## వారం - వర్జ్యం

11-3-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
చవితి రా.08-12; స్వాతి తె.06-19
వర్జ్యం ఉ.11-41 ల 01-18
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలు వస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** వ్యవసాయదారులకు చిన్న చిన్న సమస్యలు ఉంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. సామాన్య ధన లాభం.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**వృశ్చికం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది. ముఖ్య నిర్ణయం అమలు.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** గృహ సౌఖ్యం. శారీరక మానసిక ఒత్తిడికి లోనవుతారు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 253427
2nd Prize Rs.7000/- 64287
3rd Prize Rs.3500/-
02548 06829 11396 14914 25793
31117 77198 81532 85380 90131
4th Prize Rs.200/-
0403 1334 1948 2992 3185 4385 4431
5389 5709 9845
5th Prize Rs.100/-
0088 1021 1987 3970 4789 4883 7498
7681 8007 8757
6th Prize Rs.50/-
0021 1751 2957 4240 6116 7907 9030
0142 1765 2961 4466 6158 7944 9168
0427 1782 3426 4538 6391 7952 9228
0458 1866 3556 4571 6534 8193 9301
0579 2004 3610 4594 6648 8414 9306
0583 2014 3652 4607 6826 8418 9323
0932 2215 3738 4619 6905 8452 9605
0948 2338 3769 4699 6946 8569 9757
0989 2439 3798 5247 6963 8585 9919
1186 2542 3807 5398 7219 8698 9974
1295 2573 4030 5534 7309 8818
1393 2843 4037 5944 7526 8864
1465 2875 4166 5984 7583 8931
1569 2883 4169 6001 7701 9003
1708 2888 4196 6084 7804 9004

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 125286
2nd Prize Rs.7000/- 94805
3rd Prize Rs.3500/-
02562 13671 29224 37755 53545
58422 78141 78940 79630 95320
4th Prize Rs.200/-
1456 1689 2043 3960 4597 4703 5061
5278 5824 6389
5th Prize Rs.100/-
0010 1620 2564 2926 3088 3235 3609
4753 9215 9953
6th Prize Rs.50/-
0071 1132 2419 4039 5980 8088 9151
0214 1356 2477 4065 6068 8137 9248
0362 1417 2549 4413 6485 8221 9275
0443 1427 2617 4524 6535 8319 9306
0475 1745 2656 4582 6546 8514 9394
0476 1753 2697 4644 6623 8579 9517
0547 1863 2911 4698 6631 8633 9676
0752 1864 2912 4817 7067 8732 9748
0771 1933 2942 4927 7305 8769 9804
0822 2056 2992 4967 7447 8852 9834
0838 2137 3060 5201 7523 8885
0842 2193 3261 5243 7832 8921
0890 2204 3547 5473 7923 8982
0896 2341 3722 5812 7957 9004
0931 2388 3833 5847 8087 9010

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 367149
2nd Prize Rs.7000/- 17216
3rd Prize Rs.3500/-
00356 39359 43888 60119 62984
66251 75691 79017 92186 97907
4th Prize Rs.200/-
0540 0627 0687 1401 1967 3477 3884
6679 6953 8423
5th Prize Rs.100/-
0463 2208 2651 4096 4852 5960 6821
8922 9423 9932
6th Prize Rs.50/-
0098 1825 2957 4801 6312 7497 9369
0122 1838 2978 5152 6314 7528 9438
0458 1878 3005 5223 6324 7651 9471
0565 1928 3090 5242 6345 7878 9475
0812 1957 3120 5258 6371 8494 9580
0817 1973 3184 5284 6533 8508 9674
0962 2058 3402 5440 6537 8539 9748
0969 2072 3520 5560 6538 8694 9861
0979 2179 3578 5687 6568 8796 9862
1062 2417 3765 5690 6604 8809 9954
1257 2654 3936 5788 6980 8859
1262 2730 4002 5949 7090 9052
1281 2774 4218 6098 7255 9144
1314 2806 4634 6119 7442 9206
1348 2953 4745 6211 7460 9267

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 776465
2nd Prize Rs.7000/- 62586
3rd Prize Rs.3500/-
03897 09157 40546 40928 61478
84193 90004 93338 97004 98005
4th Prize Rs.200/-
0292 1088 1281 1614 1674 2320 4424
4468 8823 9536
5th Prize Rs.100/-
1747 2391 3632 5018 5690 5940 6203
6692 7856 8631
6th Prize Rs.50/-
0026 1037 2610 3933 6154 7574 9353
0232 1155 2678 4058 6307 7583 9417
0298 1181 2764 4103 6320 7776 9422
0307 1208 3134 4259 6377 7807 9439
0319 1365 3140 4351 6518 7836 9597
0458 1384 3172 4494 6606 8055 9715
0531 1516 3376 4546 6635 8316 9760
0568 1677 3465 4786 6645 8584 9826
0639 1718 3477 4881 6672 8695 9911
0756 1726 3489 5239 6681 8757 9912
0854 1819 3544 5242 6721 8894
0942 1878 3555 5250 6856 8895
0958 1933 3662 5282 6977 8912
1002 2229 3748 5754 7045 9181
1034 2243 3872 5953 7115 9282

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 535598
2nd Prize Rs.7000/- 07250
3rd Prize Rs.3500/-
25311 31085 31253 43940 45923
46642 55263 92983 96277 98937
4th Prize Rs.200/-
1099 1268 1388 1465 1560 5118 6158
6623 8533 9361
5th Prize Rs.100/-
0015 0151 2371 3951 4023 5634 6141
6487 7802 7976
6th Prize Rs.50/-
0049 1757 3570 4755 6721 7892 9325
0148 1836 3585 4821 6726 7909 9401
0553 1979 3635 5008 6867 8029 9449
0586 2151 3801 5058 6896 8110 9516
0753 2492 3815 5248 6947 8451 9652
0851 2501 3894 5403 7127 8612 9726
0890 2543 3910 5435 7140 8666 9762
1143 2809 4130 5459 7174 8703 9803
1190 2961 4144 5478 7237 8780 9919
1219 2964 4161 5498 7380 8784 9987
1350 3169 4238 5808 7459 8939
1473 3181 4494 5840 7578 8951
1500 3331 4669 5951 7581 9107
1646 3439 4704 6014 7616 9275
1675 3534 4739 6384 7721 9307

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 921932
2nd Prize Rs.7000/- 45839
3rd Prize Rs.3500/-
01400 02099 03107 03926 07495
17407 54029 76408 79893 90810
4th Prize Rs.200/-
0456 1048 1499 3847 4512 5491 8300
8578 8641 9001
5th Prize Rs.100/-
0080 0473 0713 1154 4433 5955 7211
8053 8535 9190
6th Prize Rs.50/-
0024 1825 3628 4646 6147 7105 8828
0033 1854 3671 4787 6286 7147 9118
0139 2188 3758 4906 6314 7415 9228
0172 2457 3821 5105 6442 7554 9248
0245 2469 3901 5255 6448 7556 9316
0704 2561 3910 5295 6454 7575 9334
0813 2576 3925 5385 6477 7875 9377
0885 2902 3947 5517 6575 7956 9669
0920 2978 3960 5627 6646 8106 9735
1262 3364 4078 5666 6696 8258 9937
1405 3373 4131 5777 6734 8314
1534 3380 4189 5876 6821 8523
1631 3581 4217 6040 6839 8599
1706 3611 4352 6074 6980 8614
1720 3621 4537 6141 7067 8683

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 147478
2nd Prize Rs.7000/- 50459
3rd Prize Rs.3500/-
15374 15508 15849 16971 29810
40426 49242 69124 70020 97426
4th Prize Rs.200/-
0801 1099 1543 4064 4885 5261 5843
6706 7537 7886
5th Prize Rs.100/-
1493 1637 3696 4238 4486 6206 6325
6465 8191 9919
6th Prize Rs.50/-
0118 1245 2669 4397 5662 7528 8741
0185 1320 2911 4479 5669 7643 8839
0285 1454 2977 4517 5838 7653 9059
0391 1489 3093 4696 6029 7805 9066
0427 1491 3170 4747 6065 7841 9142
0442 1510 3376 4782 6126 7893 9344
0457 1511 3608 4850 6263 8038 9413
0486 1516 3792 4919 6416 8067 9448
0642 1781 3821 5115 6647 8122 9883
0896 1962 3831 5133 6753 8201 9896
0940 2067 3974 5174 6768 8244
0969 2189 4078 5296 6837 8339
0987 2405 4079 5485 7381 8396
1215 2443 4288 5518 7436 8499
1240 2494 4388 5654 7454 8581

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 253649
2nd Prize Rs.7000/- 22698
3rd Prize Rs.3500/-
02997 38572 48574 62786 63124
67233 74442 75425 92698 94370
4th Prize Rs.200/-
1168 2031 2359 3304 4278 5365 5499
6381 7704 8002
5th Prize Rs.100/-
1983 2755 3491 3883 5599 6143 6234
8242 9559 9596
6th Prize Rs.50/-
0012 1630 3321 4931 6496 8321 9462
0213 1817 3327 5047 6553 8429 9522
0236 2294 3602 5136 6625 8490 9567
0319 2309 3616 5170 6653 8579 9597
0514 2396 3819 5309 6775 8586 9654
0527 2454 3846 5432 7074 8619 9676
0569 2483 3878 5433 7169 8630 9739
0624 2511 3885 5539 7181 8857 9746
0900 2600 3911 5745 7242 8888 9861
1231 2608 3990 5818 7477 8918 9935
1414 2656 4117 5862 7505 9145
1459 2798 4256 6055 7924 9213
1507 3073 4280 6192 7986 9286
1579 3223 4581 6360 8100 9317
1597 3239 4664 6400 8301 9394

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 963974
2nd Prize Rs.7000/- 44301
3rd Prize Rs.3500/-
00869 01630 08277 09126 29395
33806 46311 67433 67796 85012
4th Prize Rs.200/-
0274 0504 1527 3761 4952 5475 5478
9052 9261 9622
5th Prize Rs.100/-
1601 2501 3398 3513 4913 5736 6502
7964 8495 9015
6th Prize Rs.50/-
0146 1269 2542 4552 5925 6958 8828
0270 1316 2786 4618 5971 7106 9070
0363 1431 3027 5035 6133 7453 9162
0383 1432 3095 5150 6195 7599 9171
0402 1571 3192 5194 6262 7786 9400
0411 1861 3508 5212 6366 7923 9731
0658 2076 3535 5396 6437 7981 9876
0725 2080 4081 5555 6631 8013 9935
0777 2126 4114 5568 6648 8193 9970
0878 2281 4134 5606 6653 8261 9988
0899 2360 4140 5637 6748 8342
0936 2365 4143 5683 6760 8385
0951 2366 4263 5737 6851 8500
0979 2400 4466 5814 6854 8515
1078 2411 4526 5871 6882 8760

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 558501
2nd Prize Rs.7000/- 37689
3rd Prize Rs.3500/-
05685 09199 40814 57931 60880
70669 72846 80860 87420 99986
4th Prize Rs.200/-
0196 1461 1914 2056 2138 3350 3449
3614 4658 7648
5th Prize Rs.100/-
0169 1640 1680 1787 6167 6648 7253
7840 8778 8967
6th Prize Rs.50/-
0114 1283 3086 4511 5675 7450 8763
0139 1421 3122 4724 5746 7547 8792
0167 1432 3238 4747 5815 7814 9196
0298 1434 3239 4773 5871 7828 9283
0319 1481 3459 4814 6122 7833 9428
0348 1556 3516 4935 6226 7880 9432
0490 1659 3528 5108 6590 7883 9589
0506 1721 3557 5142 6913 7949 9859
0651 1796 3567 5235 6993 8081 9918
0875 2243 3647 5277 7041 8109 9963
0952 2399 3658 5294 7066 8193
0958 2519 3711 5343 7096 8390
1062 2605 4184 5539 7379 8432
1179 2709 4385 5554 7380 8546
1201 3077 4408 5639 7393 8561

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 396217
2nd Prize Rs.7000/- 96841
3rd Prize Rs.3500/-
17926 28979 39530 39954 41821
52958 63372 63801 74716 85618
4th Prize Rs.200/-
0372 1853 3112 4575 5158 5356 5669
5747 7178 7201
5th Prize Rs.100/-
0583 1257 2533 2552 3698 7252 8079
8401 9434 9733
6th Prize Rs.50/-
0055 1259 2482 3938 5312 7310 8916
0106 1292 2504 4137 5392 7319 8919
0311 1319 2556 4156 5404 7396 9079
0427 1394 2736 4182 5676 7411 9149
0555 1433 2914 4218 5990 7428 9331
0563 1453 2964 4302 6250 7879 9396
0596 1564 2972 4370 6264 8111 9579
0623 1738 3091 4507 6363 8329 9661
0743 1819 3344 4529 6751 8544 9684
0817 1823 3396 4714 6910 8555 9934
0877 2016 3486 4840 7022 8567
0903 2028 3554 4970 7085 8675
0912 2029 3732 5021 7172 8724
1014 2038 3798 5190 7234 8880
1222 2202 3811 5226 7240 8896

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 527776
2nd Prize Rs.7000/- 49151
3rd Prize Rs.3500/-
16901 27116 38528 49603 51933
62404 62712 73598 84320 95310
4th Prize Rs.200/-
0668 1263 1459 2024 3010 4527 4843
6625 7303 9972
5th Prize Rs.100/-
0822 1782 2549 3121 4343 4565 5352
5364 6299 8249
6th Prize Rs.50/-
0155 1628 3508 4882 6187 7320 8632
0193 1721 3633 4891 6234 7402 8743
0262 1988 3702 4965 6242 7482 8906
0304 2059 3726 4974 6467 7602 8975
0385 2072 3827 4976 6491 7682 9205
0583 2386 3999 5115 6608 7703 9340
0750 2502 4023 5133 6747 7731 9401
0860 2703 4255 5225 6853 7786 9698
0875 2785 4283 5280 6872 7900 9800
1029 2810 4301 5502 6908 8097 9814
1131 3123 4366 5561 6962 8156
1228 3357 4571 5585 6999 8165
1346 3438 4816 5688 7001 8401
1443 3478 4838 5734 7107 8489
1580 3490 4858 5947 7275 8536

# ప్రజావ్యతిరేక విధానాలతో అధికార పార్టీకి గడ్డు పరిస్థితులే

## రాష్ట్రంలో టిడిపి విజయకేతనం తథ్యం: అచ్చెన్నాయుడు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితులు దాపురించాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చంనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి సమీపంలో బ్రాహ్మణపల్లి వద్ద ఓ ఫంక్షన్ హాలులో జరిగిన జిల్లా టిడిపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 160అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. భగవాన్ సత్యసాయి బాబా నడయాడినీ ప్రదేశం నుండి చెప్తున్నా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయదుందుఃభి మోగిస్తుం దన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని, అన్ని వర్గాలలోనూ అధికార పార్టీపై వ్యతిరేకత చోటు చేసుకున్నదన్నారు. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రి జగన్ చేస్తున్నారని, ప్రజల నుండి వివిధ రూపాలలో గుమ్మడికాయంత దోచుకుంటూ, ఆవగింజంత ప్రయోజనాన్ని చేకూరుస్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత చిన్నాననే చంపుకున్న ఘనత జగన్‌ది అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. డ్రగ్స్ విక్రయంలోను దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తుందని, జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నేటి వరకు దాదాపు 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్నటువంటి ఘనుడన్నారు. ఈయన చేసే అరాచకాలతో రాష్ట్రానికి కొత్తపరిశ్రమలు రాకపోగా, ఉన్నటువంటివి సైతం పక్కరాష్ట్రాలకు తరలిపోవడం విచారకరమన్నారు. కల్లిబొల్లి మాటలతో నిరుద్యోగ యువతను నమ్మించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ నేడు వారికి మొండి చెయ్యి చూపడం రాష్ట్రంలో అభివృద్ధిని అటకెక్కించడం, ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తదతర అనేక అంశాలతో ప్రజలు విసిగి వేసారుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. నేతల మధ్య చిన్నపాటి విభేధాలు వీడి సమైక్యంగా పనిచేసి ప్రస్తుతం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందన్నారు. ప్రస్తుతం అధికారపార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు 5 నుండి 10 వేలు పంపిణీ చేసి విజయం సాధించేందుకు తహతహలాడుతున్నదన్నారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బీదర్ రవీంద్ర, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మి నారాయణ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అత్తర్ చాంద్‌బాషా, ఈరన్న, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, స్థానిక నేతలు కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం బ్రాహ్మణపల్లిలో జరిగిన టిడిపి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

## పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ కోసం జరగాల్సిన ఫిజికల్ ఈవెంట్స్‌టెస్ట్ వాయిదా

**విజయవాడ,మార్చి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 6100 పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకోసం ఈ నెల 14వ తేదీ నుంచి జరగాల్సిన పిజికల్ ఈవెంట్స్(పీఎంటీ/ పిఈటీ) టెస్ట్‌వాయిదా పడ్డాయి. పోలీసురిక్రూట్‌మెంట్ బోర్డు ఈ విషయాన్ని ప్రకటిం చింది. అసెంబ్లీ సమావేశాలు, ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఈ ఈవెం ట్స్‌ను వాయిదా వేస్తున్నట్లు బోర్డు తెలిపింది. ఈ పరీక్షలను నిర్వహించే కొత్త తేదిలను తరువాత ప్రకటించనున్నట్లు వెల్లడించింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి బోర్డు చింతిస్తున్నట్లు పేర్కొంది. ఈ పరీక్షలకు సంబంధించి ఎప్పటికప్పుడు తాజా సమాచా రం కోసం తమ వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ మనీష్ కుమార్ సిన్హా విజ్ఞప్తి చేసారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో అర్హత సాధించి ఫేజ్-2 పరీక్షల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫిజికల్ ఈవెంట్స్‌కు హాజరయ్యేందుకు ఇటీవలే హాల్ టిక్కెట్లును వెబ్‌సైట్‌లో ఉంచారు. జనవరి22 ప్రాథమిక పరీక్ష(ప్రిలిమ్స్) జరిగాయి. 4,59,182 మంది హాజరయ్యారు. వారిలో 95,20 మంది మాత్రమే ఉత్తీ ర్ణులయ్యారు, ఈ పరీక్షలో అర్హత సాధించిన 95,209 మందికి త్వరలో పిజికల్ ఈవెంట్స్‌లో టెస్ట్ జరుగుతుంది. ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారంతా స్టేజ్-2 పరీక్షల కోసం పిబ్రవరి 13 నుంచి 20 వరకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ సమయంలో అభ్యర్థుల అర్హత ధృవపత్రాలు పరిశీలన కూడా ఉంటుంది. ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన వారిలో 77,876 మంది పురుషులున్నారు. 17,332 మంది మహిళలు ఉన్నారు.


# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు ప్రారంభం

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆలయంలో నూతనంగా నిర్మించిన కౌంటర్లను చైర్మెన్ శ్రీనివాసులు పూజలు జరిపి భక్తులకు అంకితం చేసారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి భక్తులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. వచ్చిన భక్తుడు సుదర్శనం, సత్వర దర్శనానికి పలు



ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పరిపాలనకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ వార్త దినపత్రికలో 'అనధికారిక కౌంటర్ల అడ్డులేదు: దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు' అనే వార్తకు స్పందించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులను పరుగులు తీయించారు. సిద్ధం చేసి ప్రారంభించారు.

**దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లను దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు,ఇంజనీరింగ్‌శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. వాటిని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు పసల సుమతి, రమాప్రభా, లక్ష్మీపతి, ఎఇఓసతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ నాగ భూషణం యాదవ్, హరి, ప్రతాప్, సుదర్శనం రెడ్డి, వేదపండితులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లాలోనే 7 వేల దొంగ ఓట్లు

## ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు తెలుగుదేశం నాయకుల ఫిర్యాదు

**చిత్తూరు, మార్చి 10 ప్రభాతవార్త:** ఒక్క తిరుపతి జిల్లాలోనే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అధికార వైకాపానాయకులు 7వేల దొంగ ఓట్లను నమోదు చేశారని దీనిపై విచారించి చర్యలుతీసుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలుగుదేశం నాయకులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగుదేశం నాయకులు నిమ్మల రామానాయుడు, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దొంగ ఓట్ల నమోదుపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని, ఈ విషయంపై ఇప్పటికే తిరుపతి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో 18 పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సైతం ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు హక్కు పొందడానికి అర్హులని అయితే తిరుపతి జిల్లాలో టెన్త్ ఫెయిల్ అయిన వారిని సైతం డిగ్రీ పూర్తి చేసినట్లు చూపి ఓటర్లుగా నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

## వారసుడితో సినీనిర్మాత దిల్‌రాజు వెంకన్న దర్శనం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** తన వారసుడితోబాటు కుటుంబంతో కలసి సినీనిర్మాత దిల్‌రాజు శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్వీ జూ పార్కుకు చేరుకున్న పులి పిల్లలు

## అందులో ఒక పులి పిల్ల పరిస్థితి విషమం

## 24 గంటలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాం

## ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్ నాగభూషణం వెల్లడి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం, పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలోని అడవిలో తల్లి నుండి విడిపోయి దారి తప్పి గ్రామంలోకి వచ్చిన నాలుగు పులి పిల్లలను తిరుపతి ఎస్వీ జూ పార్కుకు సురక్షితంగా తీసుకొచ్చామని ఫారెస్ట్ అసిస్టెంట్ కన్జర్వేటర్(ఎసిఎఫ్) నాగభూషణం తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శన శాల నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జూ పార్కు వెటరినరీ వైద్యుడు అరుణ్‌కుమార్, ఫారెస్ట్ రేంజర్ మాధవరావులతో కలిసి మాట్లాడుతూ.. ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ కొత్తపల్లి అటవీ ప్రాంతంతలో గత నాలుగు రోజుల క్రితం నాలుగు పులి పిల్లలు దారి తప్పి సమీప గ్రామంలోకి రావడం, ఆ విషయం అక్కడి ప్రజలు అటవీ అధికారులకు తెలపడం, ఆ తల్లి పులి వద్దకు పులి పిల్లలను చేర్చాలనే ప్రయత్నం విఫలం కావడం అన్న విషయం అందరికీ విధితమేనన్నారు. తల్లి పులి కోసం వందల మంది అటవీ సిబ్బంది చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎస్వీ జూకు వాటిని ప్రత్యేక వాహనంలో తీసుకురావడం జరిగిందన్నారు. తీసుకొచ్చిన పులి కూనలను జూలోని వెటరినరీ ఆసుపత్రిలో ఓ ప్రత్యేక గదిలో ఉంచి వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పులి కూనల వయసు సుమారు 50 రోజులు ఉంటుందన్నారు. అయితే అవి ప్రస్తుతం డీహైడ్రేషన్‌లో ఉన్నాయని, ఒక పులి పిల్ల మాత్రం చాలా నీరసంగా ఉందన్నారు. వాటికి ఆహారంగా రాయల్ కెనాన్ పౌడర్‌లో 100 గ్రాముల చికెన్ లివర్ కలిపి అందిస్తున్నామన్నారు. అలాగే ఎస్వీ వెటరినరీ డాక్టర్ల పర్యవేక్షణలో వాటిని ఉంచి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వాటికి సంపూర్ణ ఆరోగ్యం వచ్చే వరకు 24 గంటల పాటు అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స అందిస్తామన్నారు. వాటికి స్వతహాగా తమ ఆహారాన్ని తామే వేటాడి తినే శక్తి వచ్చే వరకు తమ ఆధీనంలో ఒక ఎన్‌క్లోజర్‌లో ఉంచి సంరక్షిస్తామన్నారు. తమ ఆహారం కోసం జంతువులను వేటాడడానికి ముందుగా 50 సార్లు పరీక్షించి, అందులో అవి నైపుణ్యం కనబరిస్తే.. అప్పుడు వాటిని అధికారుల నిర్ణయం మేరకు అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిఎఫ్ నాగభూషణం

# 2024 ఎన్నికల్లో పోటీ చేస్తాం! త్వరలో పార్టీ పేరు ప్రకటిస్తాం

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 10 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో నాటి నుండి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి. అయితే తమకంటూ ఏ రంగంలోను సముచిత స్థానం కల్పించలేదు కాబట్టే రాష్ట్రంలోని బిసిలకు, ఎస్సీ ఎస్టీ, మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 2024 ఎన్నికల్లో పోటీ చేస్తామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశన శంకర్రావు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై గత ఏడాది కాలంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని బిసిలందరినీ ఐక్యం చేసే విషయంలో, అలాగే సోదర బహుజనులను సమైక్యం చేసే విషయంలో ఏపి బిసి సంక్షేమ సంఘం కృషి చేస్తోందన్నారు. నూటికి 80 శాతం బహుజనులకు గత 70 ఏళ్లుగా సరైన ప్రాతినిధ్యం లేకుండా పోతోందన్నారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం లభించడం లేదని వాపోయారు. చట్టసభల్లో బిసిలకు రాజకీ రిజర్వేషన్లు లేని కారణంగా రాజ్యాంగం ప్రకారం 50 శాతం రావాల్సి ఉన్నా 25 శాతం కూడా స్థానాలు దక్కడం లేదన్నారు. రాజ్యాధికారం లేని కారణంగా విద్య, ఉద్యోగ రంగాల్లో బహుజనులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఆధిపత్య కుల రాజకీయ పార్టీల ద్వారా బహుజనులకు సామాజిక న్యాయం లభిస్తుందని ఇంకా గుడ్డిగా నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. అందుకే ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కలిసి ఏపి బిసి సంక్షేమ సంఘం ద్వారా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఇప్పటికే కార్యకర్తలు, నాయకులను ఏర్పాటు చేసుకుని పటిష్టమైన పార్టీ నిర్మాణ దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనారిటాలను కలుపుకుని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయాలనే గట్టి సంకల్పంతో ఉన్నామని, దీనికి అందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. రాబోవు ఎన్నికల్లో ఆధిపత్య కుల శక్తులు వేసే ఎత్తులను చిత్తు చేసి, బహుజనుల సత్తా ఏంటో చూపించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆయన నాయకులతో కలిసి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సోమశేఖరాచారి, రాష్ట్ర నాయకులు కుమ్మరి క్రాంతికుమార్, రఘుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్, సురేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సి.శంకర్, తిరుపతి పట్టణ అధ్యక్షుడు కె.సెంథిల్, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, యువజన నాయకులు కిషోర్, వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి సాధ్యం

## జాతీయ సదస్సులో విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను రూపుమాపితేనే రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరుతుందని వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతంలో కుల వర్గం ప్రాతిపదికగా అణచివేతకు గురౌతున్న ప్రజల కోసం పూలే జరిపిన నిరంతర పోరాటాలతోనే డా॥అంబేద్కర్ లాంటి గొప్ప నాయకులు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడేందుకు స్ఫూర్తి లభించిందన్నారు. సమాజంలో కులం అనేది మనిషి పుట్టుక నుంచి శాసిస్తుందన్నారు. కులాన్ని సమాజం నుంచి తరిమేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మన మెదళ్ళ నుంచి కులం, వర్గం అనే ఆలోచనా భావాన్ని తీసివేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉచిత, ఖచ్చితమైన విద్య అందరికి



జాతీయ సదస్సు సావనీర్ ఆవిష్కరించిన విసి ప్రొఫెసర్ రాజశేఖర్, తదితరులు

అందాలని పాఠశాలలు స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన ఘనత విద్యావేత్తగా పూలేకు దక్కుతుందన్నారు. పూలే స్ఫూర్తితో నేటి సమాజం చైతన్యవంతమైన సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ దేశ చరిత్రలో లింగ సమానత్వం గురించి పోరాడిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి మాట్లాడుతూ దేశంలోని బ్రాహ్మణ ఆధిపత్య వ్యవస్థ సూద్ర, అతిశూద్ర కులాలుగా అంటరాని కులాలుగా విభజించి బహుజనులను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ఉస్మానియా వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సత్యన్నారాయణ, ఆలిండియా రేడియో వార్తా విభాగాధిపతి డా॥కొండలరావు, ఆచార్య రెహమాన్‌లు మాట్లాడుతూ సోషల్ డెమోక్రసీని ఒక సిద్ధాంతంగా పూలే ప్రతిపాదించాలరు. సంఘ సంస్కర్తలు ఎవరు చెప్పని మహిళా విద్య ద్వారా మాత్రమే సామాజిక చైతన్యం వస్తుందనే విషయాన్ని పూలే పేర్కొన్నారన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు విద్యావంతులు అయిన ప్పుడే సామాజిక సమా నత్వం, నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లన్నారు. పరాయిపా లనలోని పొరపాట్లను విమర్శిస్తూనే సమాజంంలో సానుకూల అంశాలను పూలే సమర్థించారని వివరించారు. సదస్సుకు పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు సదస్సు ఉద్దేశాలను వివ రించారు. ఈ సదస్సులో ఆచార్య సర్వతీ రాజు అయ్యర్, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు, ఆచార్య అశోక్‌కుమార్, ఓఎస్‌డి సునీత, మహిళా అధ్యయన కేం ద్రం డైరెక్టర్ డా॥ కె.వి.శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వారాంతంలో టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులు

**తిరుమల,మార్చి10 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ముందే తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం భక్తులు భారీగా చేరుకున్నారు. నాలుగునెలల తరువాత మళ్ళీ తిరుపతిలో విపరీతంగా భక్తుల రద్దీ కనిపంచింది. వరుససెలవులు కావడం, వారాంతం రెండవశని, ఆదివారాలు కలసి రావ దంతో శనివారం ఉదయం 5గంటలకే అటు తిరుమలలో ఇటు తిరుపతిలోనూ భక్తులు పోటెత్తారు. 30వేల మం దికి పైగా భక్తులు తమిళనాడు, కర్నాటకతో బాటు తెలుగురాష్ట్రాలనుంచి తరలివచ్చారు. ఉదయం 5గంట లకే తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని శ్రీనివాసం వసతి సముదాయం, రైల్వేస్టేషన్‌కు వెనుకవైపు ఉన్న టిటిడి ఉచిత సత్రాలు, అలిపిరి భూదేవికాం ప్లెక్స్‌లోని టోకెన్ జారీ కౌంటర్ల వద్ద కిలోమీటర్లు దూరం భక్తులు బారులు తీరినిలబడ్డారు. 25వేల టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం 30వేలమంది వరకు చేరుకోవడంతో రద్దీగా మారింది. మరోవైపు తిరుమలలోనూ 90వేలవరకు భక్తులు ఉన్నారు. ఇటు తిరుపతిలో అటు తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనంలో టోకెన్ లేని భక్తులను కూడా తిరుమలకు అనుమతినిస్తుండటంతో వేలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి వైకుంఠమ్ 2లో 16కంపార్టుమెంట్లలో భక్తులు నిరీక్షిస్తూ, స్వామివారి సర్వ దర్శనానికి 15గంటలు వేచివుండాల్సి వస్తోంది. తిరుమలలోనూ మరో 20వేలమంది వరకు భక్తులు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం నిరీక్షిస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి, టైమ్‌స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులకు దర్శనానికి నాలుగైదుగం టలపైగానే సమయం పడుతుంది. శుక్రవారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయిం చారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శ నం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా వారాంతం శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్య మైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టిం పు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు భారీగా తిరుమలకు చేరుకోవడంతో గదుల కోసం సామాన్యభక్తులు నిరీక్షిస్తున్నారు.


హీరో ఫిన్ కార్ప్ లిమిటెడ్
HeroFinCorp.
CIN : U74899DL1991PLC046774
నమోదిత కార్యాలయం: 34, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
టెలి: 011-49487150 /ఫ్యాక్స్: 011-49487150
ఇమెయిల్: litigation@herofincorp.com
వెబ్‌సైట్ : www.herofincorp.com

స్వాధీనతా ప్రకటన [(అనుబంధంIV) రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇందులో "యాక్ట్"గా వ్యవహరించబడునది) క్రింద హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (HFCL), నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ యొక్క అధీకృత అధికారి చట్టపు విభాగము 13(2) రూల్ 3 ద్వారా చదువదగునది యందలి అధికారములను నిర్వర్తించేందుకుగాను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 క్రింద దిగువ వారిని ఉద్దేశిస్తూ డిమాండ్ నోటీసు తేది: 12.12.2022న జారీ చేసియున్నది.

1. M/s. చంటి కార్స్, ప్రొప్రయిటర్, Mr. గంగాధర్ అరసవల్లి, కార్యాలయం: 32-2-3A, రత్నమాంబ వీధి, మొగల్రాజపురం, ప్రజాశక్తినగర్ SBI బ్రాంచి ఎదుట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. మరియు ఫ్లాట్ నెం. 501, రివర్ వ్యూ రెసిడెన్సీ, విజయవాడ క్లబ్ ఎదుట, తాడేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501.
2. Mr. గంగాధర్ అరసవల్లి, నివాసము : ఫ్లాట్ నెం.501,రివర్ వ్యూ రెసిడెన్సీ, విజయవాడ క్లబ్ ఎదుట, తాడేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-520010 మరియు ఇం.నెం.61-2-336, SRKM హైస్కూల్ రోడ్, రామలింగేశ్వర నగర్, విజయవాడ (అర్బన్), కృష్ణలంక, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520013.
3. Mrs. అరసవల్లి నాగమణి, నివాసము: ఫ్లాట్ నెం.501, రివర్ వ్యూ రెసిడెన్సీ, విజయవాడ క్లబ్ ఎదుట, తాడేపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522501, మరియు ఇం.నెం.61-2-336, SRKM హైస్కూల్ రోడ్, రామలింగేశ్వరనగర్, విజయవాడ (అర్బన్), కృష్ణలంక, కృష్ణా, ఆంధ్రప్రదేశ్- 520013.

(ఇక మీదట "రుణగ్రస్తులు"గా వ్యవహరించబడుదురు) వారికి నోటీసు యందు తెలుపబడిన మొత్తం రూ.3,65,35,003.6 (రూపాయలు మూడు కోట్ల అరవై ఐదు లక్షల ముప్పది ఐదు వేల మూడు మరియు ఆరు పైసలు మాత్రమే)లను 05-12-2022 నాటికి గలదానిని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా అరవై (60) రోజులలోగా ఈ నోటీసు స్వీకరణ తేది నుండి చెల్లించాల్సి ఉంటుందని తెలియజేయబడినది.

ఇట్టి రుణగ్రస్తుడు తీసుకొన్న మొత్తాన్ని వాపసు చేయడంలో విఫలమైనందున, రుణగ్రస్తుడికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 విభాగము 13 ఉప విభాగము (4) యందు రూల్ 8 ప్రకారముగా ఈ క్రింద తెలుపబడిన స్థిరాస్తులను తేది: 10.03.2023న స్వాధీనం చేసుకోవడం జరిగినది.

రుణగ్రస్తుడు ప్రత్యేకించి సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, ఇట్టి ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఎటువంటి లావాదేవీలైనా జరిపిన పక్షంలో రూ.3,65,35,003.6 (రూపాయలు మూడు కోట్ల అరవై ఐదు లక్షల ముప్పది ఐదు వేల మూడు మరియు ఆరు పైసలు మాత్రమే)లను 05-12-2022 నాటికి అమలులో గల వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలిపి చెల్లించవలసి యుంటుంది.

ఇట్టి ఆస్తులను తిరిగి పొందేందుకు తగు సమయం లభ్యంగా ఉన్నందున, రుణగ్రస్తుడిని చట్టపు విభాగము 13 ఉప విభాగము (8) యొక్క ప్రతిపాదనలను గమనించాల్సిందిగా కోరడమైనది.

స్థిరాస్తుల వివరములు/తనఖా పెట్టబడిన ఆస్తి-1 :
మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో గల గుంటూరు జిల్లా -522501, తాడేపల్లి మునిసిపాలిటీ, విజయవాడ క్లబ్ రోడ్, రివర్ వ్యూ అపార్ట్‌మెంట్ R.S.No.54/1A, నాల్గవ అంతస్తులో గల ఫ్లాట్ నెం.501 గల దానికి సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు (కృష్ణ కర్ణాటక మార్జిన్), దక్షిణం: కొద్దుమడుగుల కాంతారెడ్డికి చెందిన ఆస్తి, తూర్పు: కొద్దుమడుగుల కృష్ణారెడ్డికి చెందిన ఆస్తి, పడమర: భీమిరెడ్డి గోపిరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి. పైన తెలుపబడిన ఆస్తులకు నడుమ అవిభాజ్య భాగము 113.27చ॥ గజములు, ఇందులో 124.34 గజములలో గల ఫ్లాట్ నెం.501కి సరిహద్దులు: ఉత్తరం : కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, పై సరిహద్దుల నడుమ చ॥ అడుగులు 1979, చ॥ అడుగులు 594 ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ కామన్ ఏరియా మరియు 300చ॥ అడుగుల కార్ పార్కింగ్ మరియు అన్ని సౌకర్యాలతో కూడియున్నది.

స్థిరాస్తి-2 :
గన్నవరం సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని విజయవాడ-521101, గన్నవరం గ్రామ పంచాయతీ, డోర్ నెం. 2-132, R.S.No.477/2, ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ బజారు, దక్షిణం: శ్రీ లక్ష్మీ నారాయణ రైస్ మిల్లుకు చెందిన ఆస్తి, తూర్పు: మొహమ్మద్ గరాజీకు చెందిన ఆస్తి, పడమర: బొర్రా సుధాకర్‌కు చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల నడుమ 593-4 చ॥ గజముల విస్తీర్ణం గల ఖాళీ స్థలము (తనఖా పెట్టబడిన ఆస్తిగా పిలువబడునది).

ప్రదేశము : విజయవాడ
తేది: 10.03.2023
అధీకృత అధికారి
హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్



KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION

Roc No. E.1614/2023/E3. Dated: 10-03-2023

Tenders invited through ap e procurement platform for 36 works with an estimated contract value of Rs. 5,49,78,206/- from the eligible contractors in the following manner.

**Twenty Seven Works for an amount of Rs. 1,92,42,026/-**
Last date and time for downloading bid documents :20.03.2023 upto 10-00 AM
Last date and time for submission of bids: 20.03.2023 upto 10-30 AM

**Nine for an amount of Rs. 3,57,32,180/-**
Last date and time for downloading bid documents: 29.03.2023 upto 10-00 AM
Last date and time for submission of bids 29.03.2023 upto 10-30 AM

Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada. Mail: kkd mplcorp@yahoo.com
Call Centre Phone:0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd.. K.Ramesh, Commissioner,
Municipal Corporation, Kakinada



Ref: B1/49/2023, date: 07-03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
రాజమహేంద్రవరం

ఫారం - సి
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11వ విభాగం క్రింద)
(6/12 నియమం చూడండి)
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రెవెన్యూ (ఎల్.ఎ) శాఖ

ఆర్.ఒ.సి.నెం.28/2022/బి2 తేది.06.03.2023

క్రింద చూపిన విధముగా, ప్రజా ప్రయోజనం అంటే పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన పోలవరం మండలం ములకలగూడెం గ్రామము ముంపునకు గురిఅగుచున్నందున నిర్వాసితులకు శ్మశానవాటికి మంజూరు చేయుట కోసం రెడ్డి గణపవరం గ్రామం బుట్టాయిగూడెం మండలం లోని ఎ. 0.06 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టరు(భూ సేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: బుట్టాయగూడెం — షెడ్యూల్ — గ్రామం: రెడ్డిగణపవరం

| క్ర. సం ఖ్య | సర్వే నం. | మొత్తం విస్తీర్ణం | భూసేకరణ కింద విస్తీర్ణం | వివరం | పట్టాదారు పేరు మరియు తండ్రి పేరు | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 437/3B | 4.00 | 0.06 | [illegible] | [illegible] | 437/2C | 447 | 436 | 437/3A | ఖాళీ భూమి |
| మొత్తం | | | 0.06 | | | | | | | |

ఏదైనా పని రోజున పని గంటల (సమయంలో) స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి యూనిట్-1, కొవ్వూరు మరియు వారి సిబ్బందికి భూమిలోకి ప్రవేశించి, సర్వే చేయుటకు ఏదైనా భూమి సెట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింది పొరను త్రవ్వడానికి లేదా తొలగించడానికి మరియు వారి పనిని సక్రమ అమలు చేయడానికి అవసరమైన ఇతర చర్యలు చేయడానికి స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ వ్యక్తి ఏం లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క లావాదేవీకి అంటే అమ్మకం / కొనుగోలు వంటి వాటికి కారణం కాకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన రుణభారములను సృష్టించరాదు.

సేకరణకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిములను, ఈ ప్రకటనను ప్రచురించిన తేదీ నుండి 15 (పది హేను రోజులు) లోపు భూమిపై లోపల ప్రయోజనం ఉన్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త


ఉపదేశం కన్నా ఉదాహరణ గొప్ప ప్రతిభాశాలిగా కన్పిస్తుంది.

-శామ్యూల్ జాన్సన్

# చట్టం అందరికి సమానమేనా?


'దొరతనంబునందు దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు' అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందేమోకానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారుచెప్పింది నిజమేమోననిపిస్తున్నది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేవీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత,వర్గ, లింగ, భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు.అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను, బ్యాంకులను వేలాది కోట్ల రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలతో కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వంసిద్ధం చేసిన తరుణంలో పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నట్లు వస్తున్న ఆరోపణలను కొట్టివేయలేం.అలాంటి చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారులలో నిరాశానిస్పృహ పెంచుతుంది. దీనికి తోడు ఆనాటిపరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసీ,ఐపీసీ నిబంధనలను కాలానుగుణంగా సవరించాలని పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను,చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న.ధనిక,పేద తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం.ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. పోలీసుల ప్రవర్తనాశైలిలో మార్పులు తీసుకురావాలని దశాబ్దాల తరబడి ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు చేకూరలేదనే చెప్పొచ్చు. మనదేశంలో బ్యాంకులను మోసం చేసి వేలాది కోట్లరూపాయలు ముంచి విదేశాలకు పారిపోయిన ఘరానా మోసగాళ్లను మెడలువంచి ఇప్పటికీ దేశానికి తీసుకువచ్చి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక దేశంలో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇందులో రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపైకూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించవు.ఇలా ప్రజలను నిలువున ముంచిన ఘరానా పెద్దలు ఎలాంటి భయం, సిగ్గులేకుండా బాహాటంగానే తిరుగుతున్నారు. ఇరవైఐదు లక్షల రూపాయల నుంచి ఐదారువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీకావు.ఒకే ఫ్లాట్‌ను ఇద్దరు,ముగ్గురికి అమ్ముతున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు పొందకుండానే పొందినట్టు నకిలీ రికార్డులతోప్లాట్లు అమ్ముకుంటున్న పెద్దలుకూడా ఎందరో ఉన్నారు.చాలావరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇలా దగాచేసి సంపాదించిన దాంట్లో పదిశాతం ఖర్చుచేస్తే కేసుల నుంచి బయట పడవచ్చుననే నమ్మకం కూడా బలపడుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు.మొన్న ఈమధ్య హైదరాబాద్ నగరంలో పేరుమోసిన పెద్ద వ్యాపారిని ముంబాయి పోలీసులు అరెస్టు చేసి తీసుకు వెళ్లారు. ఈ విషయాల్లో సామాన్య బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదు.మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మావద్దకువచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరేపనిచేయలేరనే వాదన కూడా వాస్తవమేకావచ్చు. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు.ముఖ్యంగా విఐపిల బందోబస్తులోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఆయాప్రాంతాల్లో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గు చూపుతున్నారు. అందుకే ఇలాంటి మోసాల కేసులు సాధ్యమైనంతవరకు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా మోసాలు పెరిగిపోతున్నాయి. ఇందులో నష్టపోతున్నది, నలిగిపోతున్నది సామాన్యులే. పాలకపెద్దలు ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పదునుపెట్టాలి.

బోధకులు ఎప్పుడూ తాము చెప్పింది చేయమంటారే కాని, తాము చేసినట్లుగా చేయమని చెప్పరు.



జాన్ సెల్డన్

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### మరోసారి టెట్ పరీక్ష నిర్వహించాలి

కొత్తగా బి.ఎడ్,డి.ఎడ్ రెండోవ సంవత్సరం పూర్తిచేసిన వాళ్ల టెట్ పరీక్ష కోసం దాదాపు నాలుగు లక్షలమంది టెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ తెలంగాణ టెట్ పరీక్ష కోసం గతంలో నిర్వహించిన తెలంగాణటెట్‌కి ఇతరేతర కారణాల వల్ల హాజరు కాలేకపోయారు. దాదాపు రెండు లక్షల మందివరకు విద్యార్థులు అర్హత సాధించలేకపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 టెట్ వేశారు. మళ్లీ 2012లో టెట్ వేసిన తరువాత 2012లో డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2016లో టెట్ జరిగింది. తరువాత 2017లో టెట్‌పరీక్ష పెట్టి టీఆర్టీనోటిఫికేషన్ ఇచ్చారు.ఐదు సంవత్సరాల తరువాత 2022మార్చి 10 టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్ 12న పరీక్ష జరిగింది. పేపర్ 1కి 3,18,044 మంది అప్లై చేసుకుంటే 1,04,078 మందికి కేవలం 32 శాతం మాత్రమే అర్హత సాధించారు. పేపర్ 2కి 2,50,897 మంది అప్లై చేసుకుంటే 1,24,535 మందికి కేవలం 49.5శాతం మంది అర్హత సాధించారు. ఈ మధ్య గురుకుల, డిఎస్సీ లాంటి నోటిఫికేషన్లు ఇస్తారని సమాచారం. ఈ నోటిఫికేషన్ల కంటే ముందు మరోసారి టెట్ నిర్వహించాలి.

-ఎన్.హరీష్, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ముప్పైవేల పోస్టులు భర్తీ కావల్సి ఉంది.నాలుగు సంవత్సరాలుగా ఖాళీలభర్తీకి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో పశువులకు వైద్యం అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లకు చేరుకున్నాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే పాడి రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. దాణా, గడ్డి ధరలు పెరిగి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పాడి రైతుల దుస్థితిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బాల్యవివాహాలను అరికట్టాలి

ఈ మధ్య జరిగే బాల్యవివాహాలను అరికట్టేందుకు తహసిల్దార్, పోలీసు సిబ్బంది వయసు నిబంధనల కోసం జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌రికార్డులు కూడా చూసి కల్యాణ లక్ష్మి సర్టిఫికెట్ ధ్రువీకరించాలి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, మహిళా సంఘాలు యువజన సంఘాలు బాల్య వివాహాలను అరికట్టాలి.వరుడు, వధువుమధ్య వయసు తేడాలు కూడా చాలా ఎక్కువగా ఉంటున్నాయి.

-రాపాక రవీందర్, జనగాం

### కుక్కలు, కోతుల నుండి రక్షించండి!

రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజలపై నిత్యం వీధి కుక్కలుదాడులు ప్రమాదకరంగా మారాయి. ఇకదేశంలో యేటా లక్షల మంది గాయాలపాలవుతూ రేబిస్‌తో వేలాది మంది చనిపోతున్నారు.ముఖ్యంగా ఆలనాపాలనా లేని పేదల పిల్లలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, స్కూల్‌పిల్లలు వాటి బారిన పడుతున్నారు.కార్లు,విమానాల్లో తిరిగేమంత్రులకు,ఈ సమస్య తీవ్రత తెలియడం లేదు. కుక్కలసంఖ్య విపరీతంగా నాలుగైదు రెట్లు పైగా పెరుగుదలకి కారణం వాటి కాన్పులో నాలుగైదు పిల్లలుపుట్టడం.గతంలో వీధికుక్కల నిర్మూలనకు ఒక న్యాయస్థానం తప్పుపట్టిందని ఇప్పుడు వాటికివేసక్టమీ చేసి యధేచ్ఛగా వదిలేస్తున్నారు. అయితే వేసక్టమీ లెక్కలు కూడా కాకుల లెక్కలవలె ఉంటాయి. నేడు వీధికొక మాంసపు దుకాణం వెలిసింది. అక్కడ మిగిలిపోయిన వ్యర్థాలతో ఈ వీధికుక్కలు కూడామాంసాహారానికి అలవాటుపడుతూ ఆహారం దొరకనివేళ పసిపిల్లలనేతమ ఆహారమని వేటకుక్కల్లా పీకి పెడుతున్నాయి. ఒకపక్క అడవుల విస్తీర్ణం తగ్గిపోతుంటే కోతులువూళ్లలోకి వచ్చి ప్రజలను గాయపరుస్తున్నాయి. ముందు పౌరులప్రాణరక్షణ ప్రభుత్వ బాధ్యత. ఆ తరువాతే జీవకారుణ్యం.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### భూముల అమ్మకం కోర్టు ధిక్కారం కాదా?

రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో భూములు అమ్మకానికి పెట్టడం కోర్టుతీర్పు ఉల్లంఘన అవుతుంది. ఇప్పటికే ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇలా అమ్మకాలకు చర్యలు చేపట్టడం సరికాదు. సుప్రీంకోర్టు కూడా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వని నేపథ్యంలో భూముల కొనుగోలు చేసిన వారు న్యాయపరమైన చిక్కుల్లో పడటం ఖాయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### పట్టభద్రులకు పరాభవం!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వారిని ఓటర్లుగా నమోదు చేయించడంసిగ్గుచేటు. దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. ఇలాంటివెకిలి, చట్ట వ్యతిరేక చేష్టలకు సహకరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు.అసలైనఓటర్లుగానమోదైన పట్టభద్రులు తమ ఓటు ద్వారా ఇటువంటి నీతిబాహ్య చర్యలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న దుష్ట శక్తులకు గుణపాఠం చెప్పాలి.

-భారతీదేవి, కర్నూలు

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

*రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు,కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.*

దామెర్ల సాయిబాబ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి'ని రానురాను అంగడి బొమ్మగా మార్చేస్తున్నారు. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది.ఈ రాష్ట్రం,ఆరాష్ట్రం అనికాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల నిర్లక్ష్యానికి, అవినీతికి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్‌బడులు లేవు.ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. తెలంగాణలో 'కానిగ' బడులు అనేవారు.వాటిలో ఎలాంటి వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధంలేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, కొందరు అధికారుల అవినీతి, వీటన్నింటిని మించికొందరు నేతలు నీతులు వల్లిస్తున్నా విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపు స్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది, దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ,డాడీ చదువులపై మోజు పెరగడంతో దాన్ని ఆసరాగా తీసుకొని లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు.బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతులు లేక మరో దారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గత రెండు,మూడు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, ఆ తర్వాత మారుమూల గ్రామాలకు సైతం విద్యావ్యాపారం విస్తరించింది. మరొక పక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆకోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడమే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలసవచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీలుగానో మరో ఏదైన చిన్నాచితక జీవనోపాధి చూసుకొని ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపుచేసుకొని ఫీజులు కడుతున్నారు.అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధికశాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు,ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. ప్రాథమిక విద్యపరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత ఆందోళనకరంగా తయారైంది.విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఈ దశలోనే. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు పునాది లాంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు,ఒళ్లు పట్టించుకోకుండా ఒక తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించిన శ్రమ చేస్తున్నారు. ఆ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరోఉన్నారు.అటు యాజమాన్యాలు పెట్టేఇబ్బందులు, ఇటు తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు చూడలేక మధ్యలో అడకత్తెరలాగా నలిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు వందల సంఖ్యలో ఉంటు న్నారు. మొన్న హైదరాబాద్ శివారులో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మనోధైర్యాన్ని నింపాల్సిన గురువులే సూటిపోటి మాటలతో వేధించి అవమానపరచడంతో బంగారు భవిష్యత్ ఉన్నసాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నది వివరంగా లేఖరాసి,

ఒక్క మాట

ఎవరు బాధ్యులో స్పష్టంగా వివరించి తనువు చాలించాడు. ఆ లేఖ పోలీసులకు లభించడంతో ఆ అధ్యాపకులపై కేసు నమోదు చేసి అరెస్టుచేసి జైలుకు పంపారు. ఆ తర్వాత మొన్న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న బాలిక తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. చదువుల్లో వెనుక బడిందని ఉపాధ్యాయులు వేధించడం వల్లనే మనస్తాపంతో తమ కుమార్తె బలవన్మరణానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఆరోపించారు.తమకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు,మరొకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా ఇలా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆ మధ్య కేంద్ర హోంశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2011 నుండి 2016 వరకు నలభైతొమ్మిదివేల రెండువందల ఇరవై తొమ్మిది మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నారని జాతీయ నేరగణాంకాల విభాగం ఇటీవల పార్లమెంటుకు వెల్లడించింది. పరీక్షల ఒత్తిడి, యాజమాన్యాల వ్యవహారశైలితోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, ప్రేమ వ్యవహారాలు లాంటివి కూడా తోడవుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు ప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడి ఎలా తట్టుకొని బయటపడాలనే విషయాన్ని తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి ఎలా జయించాలో అనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానేకాదు ఎందరో మేధావులు, విద్యార్థులను ఈ ఒత్తిడి నుంచి బయటపడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.అయినా ఏ మాత్రం తగ్గడం లేదు. పోటీ పెరిగే కొద్దీ ఆ స్థాయిలో ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క ప్రభుత్వ కళాశాలల్లో దేశవ్యాప్తంగా వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం కుంటుపడేస్తున్నారేమోననే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్ష నిర్వహణను పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది నుంచి పదిహేను లక్షలరూపాయలు వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక ఇంటర్‌స్థాయిలోనే తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా.ప్రభుత్వ నిబంధనలను కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్నికార్పొరేట్ యాజమాన్యాలు అయితే విద్యాశాఖనే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. నిర్దిష్టమైన ఫీజులు వసూలుచేయాలని చట్టవిరుద్ధంగా ఏరూపంలో ఫీజులు పెంచి వసూలుచేసినా చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు,సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలి, ఉండేలా నిబంధనలను రూపొందించారు.వీటిని పాటించేవారికే అనుమతులివ్వాలన్నారు. కానీ ఎన్నో జూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకు మించి కుక్కుతున్నారు. ఆట స్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం లేని ఎన్నో కాలేజీలు ఉన్నాయి. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. దీనికి తోడు ప్రశ్నాపత్రాల లీక్‌లు, కాపీయింగ్‌ను సమర్థవంతంగా అరికట్టలేకపోతున్నారు. చదువుల తల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరుకోవడం చదువే జీవన్మరణసమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన ఈ చిరుదివ్వెలు ఇలా అర్థాంతరంగా ఆరిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# పనిగంటల పెంపు సమర్థనీయమేనా!

ఆళవందార్ వేణు మాధవ్

నాలుగు లేబర్ కోడ్‌లను బలవంతంగా అమలులోకి తెచ్చేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాలను ప్రోత్సహించేందుకు వివిధ చట్టాలను సవరిస్తున్నాయి. 22 ఫిబ్రవరి 2023న కర్ణాటక ప్రభుత్వం ఫ్యాక్టరీల చట్టం (కర్ణాటక సవరణ) బిల్లు 2023 అనే అటువంటి సవరణ బిల్లును ఆమోదించింది. మనదేశంలో నిత్యం శ్రామికుల పట్ల జరుగుతున్న దాడికి ఇది ఉదాహరణ. పాలకపక్షం లేదా సంకీర్ణం కొన్ని బిల్లులను ఆమోదించాలని నిర్ణయించిన తర్వాత, కొంతమంది ఎన్నికైన సభ్యులు వ్యతిరేకించినా, వ్యతిరేకించకపోయినా అది ఆమోదించబడుతుంది. ఈ కొత్త చట్టం పూర్తిగా కార్మిక వ్యతిరేక, పెట్టుబడిదారీ అనుకూల స్వభావాన్ని తెలియచేస్తుంది. రోజువారీ పని గంటలను తొమ్మిది నుండి పన్నెండు గంటలకు పెంచాలని, గరిష్టంగా వారానికి 48గంటలు పని చేయాలని ఈ బిల్లునుసమర్థిస్తూ కర్ణాటక లా, పార్లమెంటరీ మంత్రి శాసనసభలో మాట్లాడుతూ రోజుకు 12 గంటలు పని చేయడం తప్పనిసరి కాదు. అయితే యజమాని, ఉద్యోగి పరస్పరం అంగీకరించాలి. ఏ కార్మికుడైనా పని చేస్తే మొత్తం 48 గంటల పాటు వరుసగా నాలుగు రోజులు, అప్పుడు కార్మికులు మూడు రోజుల జీతం వీక్లీ ఆఫ్ పొందుతారని వెల్లడించడం జరిగింది. కార్మికుల, యాజమాన్యం పరస్పర అంగీకారం వాస్తవానికి ఉనికిలో లేదని కార్మికులందరికీ బాగా తెలుసు. చట్టం నిజమైన ఉద్దేశం చాలా స్పష్టంగా, కార్మికులను రోజుకు 12 గంటలు పని చేయమని చట్టబద్ధంగా బలవంతం చేయడానికి కంపెనీలు రేటు కంటే రెట్టింపు వేతనాలు చెల్లించాలి. కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇప్పుడు కార్మికుల ఓవర్‌టైమ్ వేతనాలు తగ్గించబడతాయి. కర్మాగారాలు, కార్యాలయాలలో రాత్రిషిఫ్టులలో పనిచేసేందుకు కూడా చట్టం మహిళలను అనుమతిస్తుంది. సాధారణంగా మహిళా ఉద్యోగుల



ప్రయోజనాలకు, తమ పరిరక్షణకు సంబంధించి లా చూపించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని హైకోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వం ఈ సవరణను కోరడానికి అసలు కారణాలను చట్టం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడించారు. మహిళలకు పనిగంటలపై పరిమితులు ఉన్నాయి. దీన్ని సడలించాలని సాఫ్ట్‌వేర్ పరిశ్రమతోసహా ప్రతిచోటా ప్రభుత్వంపై చాలా ఒత్తిడి వచ్చింది. మహిళల భద్రతపై కర్ణాటక ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ప్రదర్శించేందుకు చట్టంలో కొన్ని నిబంధనలు చేశారు. దానిప్రకారం యజమానులు ఉంచాల్సిన భద్రతా చర్యల సుదీర్ఘ జాబితాకు లోబడి మహిళలు రాత్రి 7నుండి ఉదయం ఆరు గంటల మధ్య పనిచేయవచ్చు. లైంగిక వేధింపు చర్యలను నిరోధించడం లేదా పని ప్రదేశాలలో యజమాని లేదా ఇతర బాధ్యతగల వ్యక్తుల విధి అని చట్టం నిర్దేశిస్తుంది. రాత్రి షిఫ్టులలో మహిళా కార్మికులకు వారి ఇళ్ల నుండి, తిరిగి రావడానికి యజమానులు రవాణా సౌకర్యాన్ని అందించాలి, ప్రతి రవాణా వాహనంలో సిసిటివి, జిపిఎస్ అమర్చాలని చెప్పారు. మహిళలపై హింసపెరుగుతున్న నేపథ్యంలో ఈ నిబంధనలన్నీ కేవలం మాటలకు పరిమితం. పగటిపూట కూడా మహిళలు తమ పని ప్రదేశాలలో సురక్షితంగా లేరన్నది వాస్తవం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా, ఇతర అధికారిక నివేదికల ప్రకారం, కర్ణాటకలో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2019లో మహిళలపై నేరాలకు సంబంధించి నమోదైన మొత్తం కేసుల సంఖ్య 13,828 కాగా, 2021 నాటికి 14,468కి పెరిగింది. కొత్త చట్టం మొత్తం కార్మికుల ప్రయోజనాలకు గాని, మహిళా కార్మికులకు గాని ప్రయోజనం చేకూర్చేది కాదని చాలా స్పష్టంగా అర్థమైంది.నాలుగు అపఖ్యాతి పాలైన లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూనే వివిధ రాష్ట్రప్రభుత్వాలు తీసుకుం టున్న కార్మికవ్యతిరేక చర్యలపట్ల కార్మికులు జాగ్రత్త వహించాలి. ●

# అవినీతి నేతలు జవాబు ఇవ్వాల్సిందే!

సభావాట్ కళ్యాణ్


దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికార దర్పం వెళ్లదీస్తున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకేతాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలుంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే.సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా కోడై కూస్తోంది. ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదుర్కోవాలి. కడిగిన ముత్యంలా బయటపడాలి. అంతేగానీ ఇడి, సిబిఐ, ఐటిలను తిడుతూ అధికార పార్టీ బిజెపిపై దండెత్తి తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కుదరదు. మొన్నటికి మొన్న కర్ణాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది.అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తనతండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకొని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చారు. ఆ కేసులేమీ తొలగిపోలేదు.ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. లాలూప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రుల, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదనలో దొరికిన వారే. లిక్కర్‌స్కామ్ ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను గతంలో ఓమారు విచారించారు.మరోమారు విచారించేందుకు రంగం సిద్ధం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై సిఎం కెసిఆర్‌ను, బిఆర్‌ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బిజెపి తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె హుందాతనాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తుతాం. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి తెలంగాణ ఎప్పటికీ తలవంచబోదని ఢిల్లీలో ఉన్న అధికార కాంక్షపరులకు గుర్తుచేస్తున్నాను. ప్రజల హక్కులకోసం ధైర్యంగా పోరాటం చేస్తామని కవిత చెప్పడంలో అర్థంలేదు. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అర్థంలేదు. యావత్తు తెలంగాణకు కవిత ప్రతినిధి ఏమీకాదు. అందువల్ల తమాయించుకుని మాట్లాడాలి. తెలంగాణ తలవంచదు కనుకనే పోరాటం చేసింది. అందుకే కేసులు ఎదుర్కోవడం వేరు, అధికార బిజెపిని నిలదీయడంవేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి.అవినీతి కేసులో విచారణ వేరు, రాజకీయ పోరాటం వేరు. నిజానికి ఉమెన్స్ డే రోజు కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు రావడంపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశంపై ఇప్పుడు సర్వత్రా చర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరు కలిసినా ఇదే అంశంపై మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. ఈ క్రమంలో ఒకవేళ అరెస్ట్ చేస్తే పరిస్థితి ఏంటనేదానిపై ఇప్పుడు జనం చర్చించుకుంటున్నారు. అంతేకాదు బిఆర్‌ఎస్ నాయకులు కేంద్రప్రభుత్వంతోపాటు దర్యాప్తు సంస్థల తీరును తప్పుపడుతున్నారు. మోడీకి మూడిందని కొందరు అంటున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు తెలంగాణ ఆడబిడ్డ, ఎమ్మెల్సీ కవితకు నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రులు మండిపడుతున్నారు. కేంద్రప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేశారని అంటున్నారు. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు విమర్శకు పొంతనలేదు. ఈ విషయం మంత్రులు కూడా తెలుసుకోవాలి. కొంతమంది బిఆర్‌ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని దీమా వ్యక్తం చేస్తున్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ మరికొందరు నాయకులు చెబుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని,కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు. ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఎపికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయ్యారు.దీంతో ఎపిలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసిఆర్‌సిపి సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఎపి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి బిజెపితోపాటు కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతోంది. రేపో మాపో కవిత అరెస్ట్ తప్పదనే ప్రచారం జరిగింది. ఇదే అంశంపై బిఆర్‌ఎస్, బిజెపి మధ్య మాటల యుద్ధం కూడాకొనసాగుతోంది. లిక్కర్ స్కామ్ కేసులో తన పేరు రావడంతోనే కవితకు, మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉందంటూ సెటైర్లు వేస్తోంది. దీనికి బిఆర్‌ఎస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. ప్రస్తుతం మెజార్టీసభ్యులు పార్లమెంటులో బిజెపికి ఉన్నందున ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించేలా చూడాలని మోడీసర్కారుపై ఒత్తిడి తెస్తోంది. మహిళ రిజర్వేషన్లపై పోరాటం చేస్తే తప్పులేదు. కవితను అంతా అభినందిస్తారు. కానీ లిక్కర్ స్కామ్‌లో వస్తున్న ఆరోపణలపై ఇప్పటి వరకు కవిత ఎక్కడా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియందికాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్నవారితో వివరాలను రాబట్టిన తరువాత ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఎందుకంటే కవితను గతంలోనే ఓమారు ఇడి విచారించింది. ఆ విషయం మరచిపోరాదు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒత్తిడి అధిగమిస్తేనే విజయం

## - యువత అన్ని రంగాల్లో మానసిక దృఢత్వం సాధించాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:**
నేటి యువత ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలంటే ఒత్తిడిని అధిగమించాల్సి ఉంటుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మానసికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యూత్: ఛాలెంజస్ అండ్ సైకలాజికల్ వెల్‌బీయింగ్ అనే అంశంపై రెండు రోజుల యూజిసి జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా




పాల్గొన్న వీసి మాట్లాడుతూ యువత సంగీతం, నృత్యం, సాహిత్యం, వివిధ కళల అధ్యయనం ద్వారా మానసిక ఆనందాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. దీని ద్వారా ఉన్నత స్థానాలు సాధించవచ్చునని పేర్కొన్నారు. మనసు బాగుంటేనే మనిషి బాగుంటాడని మనిషి మానవతా విలువలతో కూడిన ఆలోచనా దృక్పదాన్ని కలిగిఉండాలని సూచించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రాధికారెడ్డి మాట్లాడుతూ మానసకి ప్రశాంతతే యువతకు విజయసోపానంగా పేర్కొన్నారు. చిన్న చిన్న సమసయ్లకు మనసుపై ఒత్తిడిని పెంచుకోవద్దని అన్నారు. సదస్సు డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరికి ఎదురౌతున్న వివిధ రకాల మానసకి ఒత్తిళ్ళపై ముఖ్యంగా యువతపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. అటువంటి ఒత్తిడిని అధిగమించాలంటే యువతకు కనీస అవగాహన అవసరమని దాని లక్ష్యంగా సదస్సును నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఓఎస్‌డి ఆచార్య సునీత, డా॥సంతానం, పాండిచ్చేరి వర్సిటీకి చెందిన వి.భరణీకాంత్, లక్నో నుంచి పాల్గొన్న ఆచార్య విక్టోరియా సూజన్, ఎస్ఇఐఎఫ్ ఫౌండర్ చైర్మన్ డా॥ఈదా శామ్యూల్ రెడ్డి, సైకాలజీ విభాగం బిఓఎస్ చైర్మన్ డా॥బి.ప్రసాద్‌బాబు, ఉస్మానియా వర్సిటీ అధ్యాపకులు డా॥కె.స్వాతి, వైవియు ప్రొఫెసర్ కె.లలిత, ప్రముఖ సైకాలజిస్ట్, ఎన్ఆర్ఐ డా॥ ఫణి భూషణ్, సదస్సు కన్వీనర్ డా॥టి.డి.విమల, కో-కన్వీనర్ డా॥యం.వసంతరావు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఫైనాన్స్ కమిటీ సమావేశం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:**
వర్సిటీ వార్షిక బడ్జెట్ రూపకల్పనపై శుక్రవారం ఫైనాన్స్ కమిటీ సమావేశం జరిగింది. వీసి ఆచార్య రాజశేఖర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో యూనివర్సిటీ బడ్జెట్‌లో మార్పులు చేర్పులు, రాబడి, ఖర్చు వంటి అంశాలపై , వచ్చే విద్యా సంవత్సరంలో తీసుకునే నూతన ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఫైనాన్స్ సెక్రటరి కె.వి.వి సత్యన్నారాయణను సన్మానించారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, ఫైనాన్స్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆర్థిక విధానాలకు దగ్గరగా ఆర్థిక శాస్త్ర సదస్సు


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి10, ప్రభాతవార్త:**
వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగంలో జరిగిన ' 75 ఏళ్ళ భారతీయ ఆర్థిక వ్యవస్థ- ఆర్థిక వృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ




జాతీయ సదస్సులో చర్చలు, ఉపన్యాసాలు జరగటం అభినందనీయమన్నారు. అంబేద్కర్ సూచించినట్లు సామాజిక న్యాయం అనేది మానవులందరి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంపై ఆధారపడి ఉంటుందని సూచించారు. సామాజిక న్యాం అనేది సాంఘీక, రాజకీయ, ఆర్థిక వనరులు వ్యక్తులందరికీ సమానమైన పంపిణీ తెస్తుందన్నారు. సమన్యాయ పంపిణీ నిజమైన అర్హులకు అందించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని తెలిపారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న ఓఎస్‌డి ఆచార్య సునీత మాట్లాడుతూ కోవిద్ అనంతరం ఆందోళనకు గురిచేస్తున్న గుండె సంబందింత వ్యాధులు, ప్రాణాంతకరోగమైన క్యాన్సర్ వంటి వాటిపై అవగాహనతె పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సదస్సుకు హాజరైన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సదస్సులో విభాగం అధ్యాపకులు డా॥ఎ.బాలకృష్ణ, డా॥కె.కిషోర్, డా॥ కె.మహేంద్రకుమార్, డా॥ఎన్‌బాబు, డా॥ పి.శ్యాంసన్, విశ్రాంత అధ్యాపకులు డా॥వి.ఆర్.కె.ప్రసాద్, డా॥సత్యానందం, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**గుంటూరు విద్య, మార్చి 10,ప్రభాతవార్త :**
వ్యాధులు వచ్చాక చికిత్సల కోసం ఆస్పత్రులకు పరుగులు తీయడం కంటే వ్యాధులు రాకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ఉత్తమమని కేర్‌వెల్ హాస్పటల్ అధినేత,ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్‌భాషా అన్నారు.శు క్రవారం స్థానిక గుంటూరువారితోట లోని కేర్‌వెల్ హాస్పటల్లో ఉచిత వైద్య శిబిరం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నాగూర్‌భాషా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి వల్ల జీర్ణకోశ వ్యాధుల సమస్యలు,లివర్ సమస్యలు బాగా పెరిగిపోతున్నాయని చెప్పారు.సదరు వ్యాధులను ముందస్తుగానే గుర్తించే అత్యాధునిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు నేడు అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రతినెలా సుమారు రూ.10వేలు ఖరీదుచేసే ఫైబ్రోస్కాన్ పరీక్షను తమ హాస్పటల్‌లో ఉచితంగా చేసు_న్నామన్నారు.పేదలకు కార్పొరేట్ వైద్యం నామమాత్రపు ఫీజులతో అందించాలనే ఉద్దేశ్యంతో పలు వైద్య పరీక్షల్లో అత్యంత రాయితీతో సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.అనంతరం డాక ్టర్ నాగూర్‌భాషా పుట్టినరోజు సందర్భంగా పలువురు వైద్యులు,వైద్య సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు.భారీ కేక్‌ను కట్‌చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌భాషా,హాజీ షేక్ మస్తాన్‌వలీ,షేక్ అర్షిత్ పటేల్,కార్డియాలజిస్టు డాక్టర్ శివశంకర్,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నరేంద్రరెడ్డి,జనరల్ సర్జన్ డాక్టర్ హర్షవర్ధన్,నెఫ్రాలజిస్టు డాక్టర్ మొహమ్మద్ అస్లాం,తదితరులు పాల్గొన్నారు.



# షేక్ షీరీన్‌బేగంకు ఐపిఎస్ కేడర్ పట్ల హర్షం

**గుంటూరు విద్య, మార్చి 10,ప్రభాతవార్త :**
షేక్ షిరీన్‌బేగం ను ఐపిఎస్ కేడర్‌కు కేంద్రప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల మైనార్టీ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ షేక్ నాగుల్‌మీరా హర్షం వ ్యక్తంచేశారు.సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ షిరిన్ బేగంకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఐపిఎస్ కి ఎంపికచేయడం పట్ల నాగుల్‌మీరా హర్షం వ్యక్తంచేశారు.గతంలో షీరిన్‌బేగం అందించిన సముచితమైన పారదర్శకంగా ఉన్నటువంటి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం ఐపిఎస్‌కు ఎంపికచేయడం జరిగిందని ఆయన అనా ్నరు.ఈ సందర్భంగా షీరిన్‌బేగం ను శుక్రవారం మర్యాదపూర ్వంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అవరోధించాలని ఆకాంక్షించారు.

విజయవాడ వార్త



# ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇక్కడ గుణదల స్టేషన్‌ను ఏర్పాటు చేసాం

## : సిపి క్రాంతి రాణాటాటా

**విజయవాడ క్రైం,మార్చి 10,ప్రభాతవార్త**
ప్రజలకు అందుబాటులో ఉండాలనే గుణదల పోలీస్‌స్టేషన్‌ను మధురానగర్ వివి నరసరాజు వీధిలో ఏర్పాటు చేసామని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన గుణదల స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పాలనా సౌలభ్యం నిమిత్తం మాచవరం పోలీస్‌స్టేషన్ పై అంతస్థులో ఉన్న



గుణదల పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న సిపి క్రాంతి రాణా టాటా

గుణదల స్టేషన్‌ను మధురానగర్‌లోని వివి నరసరాజు వీధిలో ఒక ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకొని,ఆధునీకరించి దానిలో గుణదల స్టేషన్‌ను ఏర్పాటు చేసామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నేటి నుండి గుణదల స్టేషన్ వారి కార్యకలాపాలను ఇక్కడ నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. గుణదల,మధురానగర్ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. గుణదల పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో క్రైం రేటు తగ్గుతుందని,రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మూడు నెలల నుండి యాంటీ గంజాయి కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఎన్టీఆర్ కమీషనరేట్‌లో 80 కేసులు నమోదు చేసి,230 మందిని అరెస్ట్ చేసామన్నారు. చింతపల్లి,పాడేరు ఏజెన్సీ ప్రాంతాల నుండి ఇక్కడకు తీసుకొచ్చి గంజాయిని సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు. యాంటీ గంజాయి కార్యక్రమంలో పోలీసుతో పాటు యస్ఈబి కూడ పనిచేయడంతో మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి విశాల్ గున్ని,ట్రైనీ ఐపిఎస్ నచికేత్,సెంట్రల్ ఎంఎల్ఏ మల్లాది విష్ణు,తూర్పు నియోజక వర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్,ఏఆర ఏడిసిపి కె.శ్రీనివాసరావు,సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,సౌత్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్,గుణదల ఇనస్పెక్టర్ కృష్ణమోహన్,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వదంతులను నమ్మకండి

**గుంటూరు విద్య, మార్చి 10,ప్రభాతవార్త :**
సా ్ధనిక లాలాపేటలో వందలయేళ్ళ చరిత్రగల పెద్దమసీదు నిర ్వహణ ఆస్తుల పరిరక్షణపై ఈ మద్యకాలంలో సోషల్ మీడియాలో వస్తున్న వదంతులతో కూడిన వార ్తలు అపోహలని పెద్దమసీదు,ముతవల్లి ఎం.ఏ.కలీంబేగ్ అన్నారు.మసీదులో జరుగుతున్న అభివృద్ధి పనులు సందరి ్శంచడానికి వస్తున ్న అధికారులను ఉటంకిస్తూ తమ తమ భావాలను మసీదు ప్రతిష్ఠకు భంగం చేసేలా వార్తలను ప్రచురిస్తున్నారని ఆవేదనను వ్యక్తపరిచారు.ఈ తరహా వార్తలు పవిత్ర మసీదును కించపరిచేవని సంయమనంతో వ్యవహరించమని విజ్ఞప్తి చేశారు

# చదవుతోనే బంగారు భవిష్యత్తు

## వికాస్ విద్యాసంస్థల అధినేత నర్శిరెడ్డి

**చాట్రాయి,మార్చి10,ప్రభాతవార్త**
విద్యార్థులు చదువుపట్ల ఆశక్తి చూపిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని వికాస్ విద్యాసంస్థల అధినేత ఎన్.నర్శిరెడ్డి చెప్పారు.శుక్రవారం చాట్రాయి వికాస్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చదువుకున్న వారి భవిష్యత్తు ఎలా ఉన్నదో మనకన్నా ముందువారిని చూసి బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. చదువుకునే సమయంలో చెడు వ్యసనాలకు లోనుకాకుండా శ్రద్దగా చదువుకొని బంగారు జీవితాన్ని సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలకు చదువు చెప్పిస్తున్నారని ఆ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ చదువులో పోటీ పడాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులకు చదువు లేకపోయినా తన కొడుకు,కూతురులు బాగా చదివి ప్రయోజకులు అవ్వాలనే తలంపుతో కూలికి వెళ్లి మరీ చదివిస్తున్నారని ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని ఆయన హితవు చెప్పారు. వెనుకబడిన చాట్రాయి మండలంలో ఎన్నో నిరుపేద కుటుంబాలు ఉన్నప్పటికీ ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు పిల్లల్ని చదివించాలనే లక్ష్యంతో ఉన్నారని వారి ఆశలను అడియాసలు చేయకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాయించాలని ఆయన కోరారు. విద్యార్థి వయస్సులో విద్యను నిర్లక్ష్యం చేస్తే ప్రయోజనం ఉండదని ఉపాధ్యాయులు చెపుతున్న పాఠాలపై ఆసక్తి కనపర్చి ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చదువులు మొదటి స్థానం సాధించిన వారితోపాటు, ఆటలలో విజయం సాధించిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, వికాస్ స్కూల్ ప్రిన్సిపల్ పి.చెన్నకేశవరెడ్డి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రుణం తీర్చుకుందాం

## -ఉద్యోగ సంఘం నేత డాక్టర్ కిషోర్

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 10,ప్రభాతవార్త :**తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పి.చంద్రశేఖర్‌రెడ్డి,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాదరెడ్డి లను గెలిపించాల్సిన బాద్యత ఉందని గ్రామ,వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, అదనపు ప్రధాన కార్యదర్శి బి.ఆర్. కిషోర్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్సీ అభ్యరు ్ధలను ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంతరం విలేఖరుల తో మాట్లాడుతూ చైర్మన్‌కాకర్ల వెంకట రామిరెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపిన నేపధ్యంలో వారి సూచనలు మేరకు సంఘ సభ్యులందరూ మార్చి 13న జరుగు ఎన్నికల్లో మన సభ్య సంఘా ల్లో ఉన్న టీచర్,గ్రాడ్యుయేట్ ఓటర్ల అందర్ని కలసి ఓటు వేయించి గెలిపించాల్సిన బాద్యత మన అసోస యేషన్ పైన ఉందన్నారు.ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మన అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనదే అన్నారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ గవర ్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మద్దతు తెలిపింది,.అంటే అందులో మన అసోసియేషన్ కూడా భాగంగా ఉంది కనుక మన అభ్యర్థులను గెలిపించాల్సిన బాద్యత ఉందని సవినయంగా విజ్ఞప్తిచేశారు.ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామ,వార్డు సచివాలయ సంఘ సభ్యులు ప్రధానపాత్ర వహించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ అభ్యర్థులను కలిసిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి నిఖిల్ కృష్ణ బార్గవ్ సుతేజ్,సుధాకర్ మధుబాబు ఉన్నారు.



# ప్రభుత్వ సేవలు.. ప్రజల ముంగిట్లో తెచ్చిన ఘనత సిఎందే

## .. కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌ల వెల్లడి

**ఎ కొండూరు, మార్చి 10, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా (ఆర్‌బికె) కేంద్రాల గ్రామీణ హెల్త్ క్లీనిక్‌ల వల్ల ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిట్లోకి తెచ్చిన ఘనత సిఎంకే దక్కిందని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామంలో రూ.76.5 లక్షలతో నిర్మించిన భవనాలను రక్షణనిధి, నాగేశ్వరరావు శుక్రవారం ఎంతో అట్టహాసంగా ఆర్భాటంగా ప్రారంభించారు. సచివాలయాలు, ఆర్‌బికె గ్రామీణ ఆరోగ ఓయ కేంద్రాల ఏర్పాటు ప్రజలకు, రైతులకు, వివిధ రకాల రోగులకు ఎంతో సౌలభ్యంగా అందుబాటులో ఉంటాయని సిఎం జగనన్న ముందు చూపుకు ఆలోచనా విధానాలకు తార్కాణమని వీరు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గంపలగూడెం ఎంపిపి జి.శ్రీలక్ష్మి, జడ్పీటిసి మెంబర్ కోట శామ్యూల్, సర్పంచ్ ఎన్ మాధవి, ఎంపిటిసి మెంబర్ విజయమ్మ, ఎ కొండూరు జడ్పీటిసి మెంబర్ మండల వైసిపి కన్వీనర్ భూక్యా గనియా గంపలగూడెం మండల వైసిపి అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, వైసిపి ముఖ్య నాయకులు, ఎంపిడివో వై.పిచ్చిరెడ్డి తహసిల్దార్ గడ్డం బాలకృష్ణారెడ్డి, తిరువూరు పంచాయతీరాజ్ శాఖ డిఈఈ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు, అనధికారులు, వైసిపి కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కార్యకర్త 'జానమ్మ' అకాలమృతి..

## సిడిపివో సూపర్‌వైజర్లు, కార్యకర్తలు ఘననివాళి

**ఎ కొండూరు, మార్చి 10, ప్రభాతవార్త :**
ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశతండా (ఎస్‌టి) మహిళ నూతన గ్రామ పంచాయతీలో ఐసిడిఎస్ అంగన్‌వాఈ కేంద్రం నెం.190లో పనిచేస్తున్న కార్యకర్త భూక్యా జానమ్మ (36) అకాల మృతి చెందింది. ఆమె అకాలమృతి పట్ల తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సిడిపివోఓ) జి.సత్యవతి, ఎ కొండూరు, కంభంపాడు సెక్టార్ సూపర్‌వైజర్లు టి.శివకుమారి, బి.ఝాన్సీ, మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం తండా గ్రామంలోని ఆమె స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్ద బాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. మృతురాలు జానమ్మకు భర్త భూక్యా రాంబాబు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# డ్రోన్ కెమెరాతో సర్వే సులభం

**చాట్రాయి,మార్చి10,ప్రభాతవార్త**
డ్రోన్ కెమెరాతో రీ సర్వే మరింత సులభం అవుతుందని చాట్రాయి మండల తహిశిల్దారు విశ్వనాధరావు అన్నారు. మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలో డ్రోన్ కెమెరాతో సర్వేను ఆయన శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే వేగవంతం చేసేందకు గాను ఉన్నతాదికారులు చాట్రాయి మండలానికి డ్రోన్ కెమెరాను పంపించారని చెప్పారు. అందువల్ల మండలంలో అన్ని గ్రామాలలో త్వరితగతిన సర్వే పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో సర్వే పూర్తి అయిందని అన్ని గ్రామాలపై దృష్టి పెట్టి షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు. గ్రామాలలో రైతులు రీ సర్వేకి సహకరించి తమ భూముల రికార్డులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామ సచివాలయాలలో సర్వే ఏరోజు జరిగేది షెడ్యూలు ఉంచుతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ లక్ష్మీనారాయణ, తుమ్మగూడెం సహకార సంఘ అద్యక్షులు మాదాల నర్శింహరావు,ఎం.పి.టి.సి. వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




కెనరా బ్యాంక్ Canara Bank
బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ (13341)
విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా-520002.
0866-2574718, 9440905153

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ ఎంకాల రమేష్ మరియు శ్రీమతి ఎంకాల కనక దుర్గ, 20-6-69/3, 2వ లైన్, రామలింగేశ్వరపేట, అయోధ్యనగర్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.74,50,418/- (అక్షరాల డబ్బై నాలుగు లక్షల యాభై వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు)** మొత్తంను సదరు నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా **26.12.2022వ తేదీన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **08.03.2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 07.03.2023 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.76,18,004/-** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

**స్థిరాస్తి వివరములు:**
విజయవాడ, అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట, 2వ లేన్, ఆర్.ఎస్. నెం. 109, ప్లాట్ నెం. 5, డి.నెం 20-6-69/3, నందు 250 చ॥గ॥ భూమి మరియు అందులోనున్న బిల్డింగ్ యావత్తు. **హద్దులు:** తూర్పు: ఇ. రాజేశ్వరి యొక్క ఆస్తి, దక్షిణం: జి. మల్లికార్జునరావు యొక్క ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: ఇ. రాజేశ్వరి యొక్క దారి మరియు ఇ. రాజేశ్వరి యొక్క 2వ ఐటమ్.

తేది: 08-03-2023
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు తేది: 27-03-2023, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | ఎన్‌పిఏ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: ఉప్పలూరు బ్రాంచ్, ఉప్పలూరు, ఫోన్: 9581098999** | | | | | |
| 1 | 16760600014807 | జుజ్జవరపు రవికుమార్ | 22-11-2022 | 32,000/-+వడ్డీ | 12.00 |
| 2 | 16760600013127 | జె. బెనర్జీ | 28-11-2022 | 25,000/-+వడ్డీ | 10.20 |
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఫోన్: 8309252118** | | | | | |
| 1 | 58990600002356 | డి. వీరస్వామి | 14-11-2022 | 55,000/-+వడ్డీ | 21.00 |
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: బాపులపాడు బ్రాంచ్, బాపులపాడు, కృష్ణా జిల్లా, ఫోన్: 8919176145** | | | | | |
| 1 | 92590600002235 | పలగాని వీరాంజనేయులు | 09-12-2022 | 59,000/-+వడ్డీ | 19.60 |
| **వేలం తేది & సమయం: 27.03.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: జగ్గయ్యపేట బ్రాంచ్, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా., ఫోన్: 7989214131** | | | | | |
| 1 | 45170600011098 | పంద్రకోల జయరాజు | 26-10-2022 | 51,000/-+వడ్డీ | 16.100 |

తేది: 10-03-2023
సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఘనంగా విఎన్ఆర్ ధవ మహోత్సవం

**పొన్నూరు, మార్చి 10,ప్రభాతవార్త:** స్థానిక వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాలలో దశ మహోత్సవం-2023 శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.తిరుమలేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు ఎక్కడైతే ఆట పాటల్లో రాణిస్తారో, అదే విధంగా చదువులో కూడా రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను ఎదిగి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదల ఉన్న



విద్యార్థులు అన్ని అంశాల్లో రాణిస్తారన్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. కలలు కనండి....కలలు సాకారం అయ్యేవరకు విశ్రమించవద్దని చెప్పిన ఎపిజె అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇరువురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.

# సస్యరక్షణా చర్యలు చేపట్టాలి

**-లాంఫాం శాస్త్రవేత్త డాక్టర్ శిరీష**

**పొన్నూరు, మార్చి 10,ప్రభాతవార్త:**



లాం ఫారమ్ కీటక శాస్త్రవేత్త డాక్టర్ కె.శిరీష మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో తమలపాకు తోటలో సస్యరక్షణ రైతు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ తమలపాకు తోటలో ఎర్ర నల్లి తెగులు కనిపిస్తుందని, దీని నివారణకు వేపనూనె 1500పిపిఎ 2ఎంఎల్ ఒక్క లీటరు నీటికి లేదా వేపగింజలు కషాయం పిచికారి చేయాలన్నారు. ఎండు తెగులు తోటలకు ఫైటాప్తరా కాప్సిసి అనే శిలీంధ్రమయు తెగులుకు కారణమవుతుందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలు ఒకసారి జొన్న లేదా మొక్కజొన్నతో పంట మార్పిడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కందుల దుర్గాదేవి, మిక్కిలి సునీత,ఎంపిటిసి తలతోటి ఏసుమనమ్మ, ఉద్యానశాఖాధికారి పి.ఉష విఏఏ రత్న తేజేశ్వరి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా రామకృష్ణ



**పొన్నూరు, మార్చి 10,ప్రభాతవార్త:** పొన్నూరు తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా గుండెబోయిన రామకృష్ణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. రామకృష్ణ గుంటూరు తూర్పు తహశీల్దార్ కార్యాయలంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. రామకృష్ణ గతంలో తాడికొండ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించారు. రామకృష్ణ ఎక్కడ పనిచేసినా అక్కడి ప్రజల, ఉన్నతాధికారుల మన్ననలు అందుకొనే విధంగా పనిచేస్తారనే నానుడి ఉంది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పొన్నూరు మండలంపై పూర్తి అవగాహన చేసుకొని విఆర్వోలు, తహశీల్దార్ సలహాలు, సూచనలతో సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**

**పొన్నూరు, మార్చి 10,ప్రభాతవార్త:** బిజెపిని గద్దె దించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 30,31వార్డుల్లో శుక్రవారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అధికార బిజెపి వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తూ ప్రతిపక్షాల, పత్రిక గొంతు నొక్కి దేశవ్యాప్తంగా బిజెపి చేస్తున్న అధికార దుర్వినియోగాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన పోరాటం



చేసు _న్నామన్నారు. మోడి వస్తే ధరలన్నీ నియంత్రిస్తామని చెప్పిన నాయకులు ఆ విధంగా నడుచుకోకపోవడం శోచనీయమన్నారు. ధరల నియంత్రణలో బిజెపి పూర్తిగా విఫలమైందన్నారు. మోడి తీసుకొంటున్న అనాలోచన నిర్ణయాలతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపికి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. మోడి పరిపాలనా కాలంలో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అంబాని, అదాని వంటి వారికి దేశంలోని ఉన్న అన్ని వనులను మోడి దారాదత్తం చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా మోడి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సాంబశివరావు, చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, గౌస్, అప్పికట్ల శ్రీను, యరసాని మునలయ్య, ఫణి, రేవంత్, కాశీ తదితరులున్నారు.

# రాజకీయ పార్టీలకు నాయకులు సహకరించాలి

**పొన్నూరు, మార్చి 10,ప్రభాతవార్త:**

ఓటుకు గుర్తింపు కార్డు అనుసంధాన ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి(ఈఆర్వో) యడ్లపల్లి హరిహరనాథ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటుకు గుర్తింపుకార్డు అనుసంధానం అనేది తప్పనిసరిగా చేయాల్సిందేనన్నారు. ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవడానికి అభ్యంతరాలు



ఉన్నటువంటి వారు ఇతర కార్డులతో అనుసంధానం చేయించుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పతకం జాబ్‌కార్డు, బ్యాంక్/పోస్టాఫీసు జారీ చేసిన ఫోటో గ్రాప్‌తో కూడిన పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ యొక్క పథకం కింద జారీ చేయబడ్డ ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఎన్‌పిఆర్ కిందవ ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయపాస్‌పోర్టు, ఫోటో గ్రాఫ్‌తో కూడిన ఫించన్ పత్రం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పిఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోగ్రాప్‌తో కూడిన సర్వీస్ గుర్తింపు కార్డు, ఎంపిలు/ఎంఎల్ఏలు/ ఎంఎల్‌సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డు, భారత ప్రభుత్వపు సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ ద్వారా జారీ చేయబడిన విశిష్ట గుర్తింపు కార్డు(యుడిఐడి)లతో ఓటును అనుసంధానం చేసుకోవచ్చున్నారు. కొంత మంది బియల్వోలు ఓటర్లను వివిధ రకాలుగా ఇబ్బందులు పాల్జేస్తున్నారని ఈఆర్వో దృష్టికి టిడిపి నాయకులు తీసుకొచ్చారు. అందుకు సంబంధించి విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పక్కాగా తయారు చేయడం జరిగిందన్నారు. జాబితాకు 6బి ఫారాన్ని అనుసంధానం చేసే ప్రక్రియలో వెనుకబడి ఉన్నామని, నూరుశాతం అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసేందుకు అన్ని పార్టీల నాయకు సహకరించాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, రత్నం, డిప్యూటీ తహశీల్దార్లు సివిఎల్ ఫణికుమార్, నేలబొట్ల వాసు, ప్రణతి, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు,మురళీకృష్ణ, పఠాన్ అహమ్మద్‌ఖాన్, వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు, గేరా సంజీవ్, ప్రగడ వీరభద్ర బాలాజి, రుద్రపాటి ఆదిశేషు, బిజెపి నాయకులు కలపాల శ్రీనివాసరావు, మొగిలిపువ్వు సాంబశివరావు, జనసేన పార్టీ నాయకులు తాళ్ళూరి అప్పారావు, యరసాని నాగభూషణరావు, దేశంశెట్టి సూర్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# విచారణదశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**-గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చెపట్టాలి**

**బాపట్లరూరల్,మార్చి10,ప్రభాతవార్త :** విచారణ దశలో ఉన్న కేసులను పోలీసు అధికారులు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జిల్లాలోని సబ్ డివిజన్ పరిదిలోగల పోలీసు అదికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెడ్డింగ్‌లో



ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దర్యాప్తు సాగించి ముద్దాయిలను అరెస్టు చేసి విలైనంత త్వరలో చార్జీషీటును దాఖలు చేయాలన్నారు.సైబర్ నేరాలకు సంబందించిన పిర్యాదులు అందిన వెంటనే నేరస్తుని ఖాతాలోని నగదు ఇతర ఖాతాలోకి బదిలీ కాకుండా నిలుపుదల చేసి బ్యాంకు అదికారుల నుంచి సదరు ఖాతాకు సంబందించిన వివరాలను తెలుసుకోవాలన్నారు.సైబర్‌నేరాలలో విచారణ వేగవంతం గా పూర్తి చేస్తేనే బాధితులకు త్వరిత గతిన న్యాయం చేయవచ్చునన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్ధాల అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టెందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి డ్రగ్స్ విక్రయించే వారు ప్రధానంగా విద్యార్ధులు,యువతను లక్ష్యంగా చేసుకుని వారి కార్యకలాపాలను సాగిస్తుంటారన్నారు. అదే విధంగా క్యారీలలో,ఫ్యాక్టరీలలో పనిచేయడానికి ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే కార్మికులను కూడా లక్ష్యంగా చేసుకుని వారికి గంజాయి ఇతర మత్తు పదార్ధాలను విక్రయించే అవకాశం ఉందన్నారు. అందువలన పోలీసు అధికారులు అనుమానిత ప్రాంతాలల్లో తరచూ సోదాలు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్ధులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించాలన్నారు2022 లో నమోదై ఇప్పటికి విచారణ దశలో ఉన్న కేసులను త్వరతగతిన పరిష్కరించాలన్నారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి .మహేష్,బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు,చీరాల డిఎస్పీ పి.శ్రీకాంత్,రేపల్లె డిఎస్పీ పి.మురళీకృష్ణ,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ పి.బాలమురళీకృష్ణ,డిఎస్బీ ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాసరావు,పట్టణ సిఐ కృష్ణయ్య,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,మార్టురూ సిఐ షేక్‌ఫిరోజ్,చీరాల వన్‌టౌన్‌సిఐ మల్లిఖార్జునరావు, ఇన్స్‌పెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజి ఎంపి మాదాల నారాయణస్వామి కాలనీవాసులకు న్యాయం చేయాలి

**బాపట్ల,మార్చి10,ప్రభాతవార్త :** పట్టణంలోని మాజి ఎంపి మాదాల నారాయణస్వామి కాలనీ వాసులకు న్యాయం చేయాని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం కాలనీ వాసులు ఎఐకెఎంఎస్ అధ్వర్యంలో తమకు



న్యాయం చేయాలని ధర్నా కార్యాక్రమాని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో అ స్థలాలు కలెక్టర్ కార్యాలయాని అవసరం అనుకుంటే గ్రామ పునంనిర్మాణ ప్యాకేజితో పాటు వారు నివాసముండే స్థలానికి ఉచిత పక్కా గృహాలు నిర్మాణం చేసి పట్టాలు ఇప్పించాలన్నారు. ఇప్పటి వరకు కాలనీ లో నివాసముంటున్న నివాసాలకు నష్టపరిహారం చెల్లించి వారి హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.కర్లపాలెం రోడ్డులో ఏజి ఇంజనీరింగ్ కళాశ్శాల ఎదురుగా నివాసముండే 220 పేద కుంటుంబాలకు ఈ తోడ్పాటు అందించాలని లేని పక్షంలో విద్యుత్ సౌకర్యకల్పించాన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# మరమత్తుల నేపద్యంలో విద్యుత్ నిలుపుదల

**బాపట్ల,మార్చి10,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలో ఈ నెల 11వ తేది న మరమత్తుల నిమిత్తం విద్యుత్ ను నిలుపుదల చేస్తున్నట్లు పట్టణ విద్యుత్ శాఖ ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక పట్టణ విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం1గంట వరకు విద్యుత్ కోత ఉటుందన్నారు. విద్యుత్ మరమత్తుల కారణంగానే విద్యుత్‌ను నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్ వినియోగదారులు,అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

# భారత ప్రధమ మహిళాప్రధానోపాధ్యాయిని సావిత్రిబాయిపూలే

**బాపట్ల,మార్చి10,ప్రభాతవార్త :** భారత ప్రధమ మహిళా ప్రధానోపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని బిటిఎ రాష్ట్ర నాయకులు గడ్డం ఏలియా అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్దగల పూలే దంపతుల విగ్రహానికి సావిత్రిబాయి పూలే 126 వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి చదువుల తల్లి అని స్త్రీలకు శూద్రులకు అంటరాని వారికి బాలికలను విద్యకు దూరంగా ఉన్న వారందరిని చేరదీసి విద్యను అందించిన త్యాగశీలి అని అన్నారు. ఆరు _ల పట్ల,అనారు _ల పట్ల ,పేదల పట్ల,అనిచివేయబడినవారిపట్ల,దయాగుణం చూపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి ఇంట్లో చదుకోసం వచ్చిన పిల_ల పట్ల ప్రేమను పంచేవారన్నారు. వితంతువులు వదిలివెల్లిన పిల్లలను కూడా ఎంతో మందిని అదరించిందన్నారు. అమెజీవితం నేటి యువతరానికి అదర్శప్రాయమన్నారు. అమె బాటలో ప్రతి ఒక్కరూ పయణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్‌వాదీపార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వినయ్‌రాజు,న్యాయవాది కట్టా కోర్నేలు,దాసరి లక్ష్మీ,గుంటూరు సురేష్,నక్కల ప్రసాద్,యశ్వంత్,చిన్నా,సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుంటుంబానికి చేయూత

**కర్లపాలెం,,మార్చి10,ప్రభాతవార్త :** కర్లపాలెం మండలంలోని ఎంవిరాజు పాలెంలో నిరుపేదలకు ముస్లీం పెద్దల సహాకారంతోపాటు కర్లపాలెం గ్రామం ఉపసర్పంచ్ పఠాన అహ్మద్ బాషా అద్వర్యంలో రెండు నిరుపేద కుటుంబాలకు 10 కేజిల చోప్పున బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ప్రతి శుక్రవారం ఒక పేద కుటుంబానికి సహాయాన్ని అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం,రియాజ్,సాబీర్,భాషా,కాకుమాను బుడా,గ్రోమెర్ మేనేజర్ సతీష్,ఈశ్వరాచారి,షేక చాన్‌బాషా,తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొల్లూరు, మార్చి 10, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కొల్లూరు గౌడపాలెం కు చెందిన అనంత విక్రమ్ కుమార్తె తేజస్విని(10) గత నెలలో అగ్నిప్రమాదానికి గురై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. అయితే వారి కుటుంబాన్ని కృష్ణా పశ్చిమడెల్టా



ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ కొల్లూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితోపాటు గౌడపాలెం పెద్దలు, నాయకులు ఉన్నారు.

# యువగళం పాదయాత్రకు తెలుగు యువత సిద్ధంగా ఉండాలి

**కొల్లూరు, మార్చి 10, ప్రభాతవార్తః** టిడిపి యువ నాయకుడు నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర 500 రోజులు పూర్తయిన సందర్భంగా కొల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ యువకుల చేత శుక్రవారం కేక్ కట్ చేయించి తెలుగు యువతకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత మురళీకృష్ణను దుశ్శాలువాతో సత్కరించి వారి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర మన



నియోజకవర్గంలో జులైలో అడుగుపెడుతుందని తెలుగు యువత సిద్ధంగా ఉండాలని, నియోజకవర్గంలో కొల్లూరుమండలంలో ఎవరూ ఊహించనివిధంగా భారీ స్థాయిలో యువగళం పాదయాత్రను జయప్రదం చేయటానికి ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ కార్యనిర్వాహకకార్యదర్శి బుర్రి జగన్, ఐటిడిపి అధికార ప్రతినిధి యడ్ల శ్రీనివాస్, తెలుగు యువత రమావత్‌నాయక్, శ్యాం నాయక్, శ్రీనునాయక్, లోక్ సింగ్ నాయక్, ఎస్సి సెల్ నాయకులు కొమ్ము తులామన్, కొల్లూరు మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళాహక్కుల ఉద్యమ కెరటం సావిత్రిబాయి పూలే

**అమృతలూరు, మార్చి 10, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన అమృతలూరు గ్రామపంచాయితీ నందు సర్పంచ్ దేవరకొండ రాము ఆధ్వర్యంలో సావిత్రి బాయిఫూలే 126వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి ఫూలే



చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ మహిళా లోకానికి చదువులు నేర్పించిన చదువులతల్లి, మహిళా హక్కుల ఉద్యమకెరటం సావిత్రిబాయిఫూలే అని కొనియాడారు. 1890 దశకంలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం వైద్య శిభిరాలు నిర్వహించిందన్నారు. 1897 మార్చి 10న ఒక పిల్లవానికి సేవ చేస్తూ ఆ వ్యాధే సోకి మరణించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి అనిల్‌కుమార్, బి తిరుమలరావు, సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

# కర్లపాలెం ఆర్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేంద్రప్రసాద్

**కర్లపాలెం,మార్చి10,ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై కర్లపాలెం ఆర్ఐగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు చెపడుతున్నట్లు తహశీల్దార్ కేశవ నారాయణ తెలిపారు.ఈ మేరకు రాజేంద్రప్రసాద్ కర్లపాలెం ఆర్ఐగా బాధ్యతు చెపట్టారు.ఈ సంరదృంగా రాజేం ద్రప్రసాద్‌కు తహశీల్దార్ కేశవనారాయణ విఆర్‌వోలు ప్రజాప్రతినిధులు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# కోడెల శివరామ్‌పై చీటింగ్ కేసు



**తెనాలి,మార్చి 10 ప్రభాతవార్త:** పల్నాడు ప్రాంతానికి చెందిన టీడీపీ నేత,శాసనసభ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల ప్రసాద్ తనయుడు కోడెల శివరామ్‌పై చీటీంగ్ కేసు నమోదు అయింది.తన కంపెనీలో పెట్టుబడి పెట్టించి మోసం చేసాడని బాధితులు తెనాలి కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు రూరల్ పోలీస్‌స్టేషనులో కేసు నమోదు చేసారు.శివరామ్,ఆయన భార్య పద్మప్రియలకు చెందిన కైరా ఇన్‌ఫ్రా కంపెనీలో,గుంటూరు జిల్లా తెనాలి మండలం పెదరావూరు గ్రామానికి చెందిన పాలడుగు బాల వెంకట సురేష్‌లను నమ్మబలికించి క్రమంలో 2016లో రూ24.25 లక్షల పెట్టుబడి పెట్టారు.మరో ముగ్గురు సుమారు రూ.కోటి వరకు పెట్టుబడి పెట్టారు.అందుకు సంభందించి చెక్కుల ద్వారా లావాదేవీ జరిపారు.వీరి పెట్టుబడి అందుకు తగిన ప్రతి ఫలాన్ని మరుసటి ఏడాది 2017లో తిరిగి ఇచ్చేలా శివరామ్,అతడి భార్య ఒప్పందం చేసుకున్నారు.ఎన్ని సార్లు అడిగినా డబ్బులు తిరిగి చెల్లించక పోవటంతో బాధితులు తెనాలి కోర్టును ఆశ్రయించారు.బాల వెంకట సురేష్ పిటీషన్‌పై కోర్టు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు శివరామ్‌పై 420,407,403,386,389,120 బి,506,509 ఐపీసీ,156(3) ఈఆర్‌పీసీ సెక్షన్‌ల క్రింద రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి కేసు నమోదు చేసారు.

# రైతులు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి

**కొల్లిపర,మార్చి 10 ప్రభాతవార్త:** ఈ క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు పెట్టుబడి రాయితీ,పంట భీమా,సున్నా వడ్డీ పంటరుణాలు,పంట కొనుగోలు వంటి ఇన్‌పుట్ సబ్సిడీ వర్తిస్తుందని ఏడిఏ వెంకట్రావు అన్నారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి అద్యక్షతన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోకపోతే రైతులు అనేక రకాలుగా నష్ట పోతారని,కావున రైతులు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.సమావేశంలో ఎంపిడిఓ శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అవుతు పోతిరెడ్డి,వ్యవసాయ విస్తరణాధికారులు,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి

**కొల్లిపర,మార్చి 10 ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చివలూరు,కొల్లిపర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి కూలీలకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కూలీలు సమయపాలన



పాటించాలన్నారు.ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కూలీలకు కొలతలను బట్టి వేతనం చెల్లించటం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవి,ఏపిఓ నాగరాజు,పంచరాయతీ కార్యదర్శులు ప్రసాద్,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఆర్డీవో రాజకుమారి



**పెదకూరపాడు, మార్చి 10 ప్రభాతవార్త :** మండల రెవిన్యూ అధికారులతో సత్తెనపల్లి ఆర్డీవో రాజకుమారి రెవిన్యూ సమస్యలపై మాట్లాడారు. రీ సర్వే జరుగుతున్న సందర్భంగా సర్వేయర్‌తో పాటు ప్రతి విఆర్ఓ, విఆర్ఏ అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే ముందుకు సాగేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామంలో రెవిన్యూకి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రీ సర్వే ముఖ్య ఉద్దేశం సమస్యలను పరిష్కరించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ క్షమారాణి, విఆర్ఓలు, సర్వేయర్, ఆర్.ఐ. తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో బహిరంగ సభను జయప్రదం చేయాలి

**సత్తెనపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :** విజయవాడలో బహిరంగ సభను జయప్రదం చేయాలని జై భీమ్ భారత్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ న్యాయం కోసం నేను సైతం అనే కార్యక్రమంలో భాగంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇంటి ముంగిటే న్యాయం పొందే అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకరరావు, కమల్‌కుమార్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్.ఐ. ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు



**రాజుపాలెం, మార్చి 10 ప్రభాతవార్త :** రాజుపాలెం మండల నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు చేపట్టిన ఎం.నారాయణను రాజుపాలెం ప్రింట్ మీడియా యూనియన్ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చెవుల వెంకట మస్తాన్‌రావుల ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్.ఐ.నారాయణను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.నారాయణ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఎస్.ఐ.ను సన్మానించిన వారిలో బత్తుల సాంబశివరావు, పోలూరి వెంకటేశ్వర్లు, నీలిశెట్టి చెన్నకేశవ, మద్ది రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి సేవలు మరువలేం

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**అచ్చంపేట, మార్చి 10 ప్రభాతవార్త :** రాజకీయంగా చింతగుంట్ల రామిరెడ్డి అందించిన సేవలను తాను మరువలేనని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం చెరుకుంపాలెంలో మాజీ సర్పంచ్, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ స్వర్గీయ చింతగుంట్ల రామిరెడ్డి విగ్రహావిష్కరణలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావులు పాల్గొన్నారు. చింతగుంట్ల రామిరెడ్డి విగ్రహావిష్కరణ చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో తనకు ఎంతో ఆప్యాయత పంచిన వ్యక్తి రామిరెడ్డి అని చెప్పారు. తనను వ్యక్తిగతంగా ఎంతో అభిమానించి ఎన్నో సలహాలిచ్చేవారన్నారు. తన గెలుపు వెనుక రామిరెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రామిరెడ్డి లేని లోటు ఎవరూ పూడ్చలేరని వారి కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాను ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నాలుగు తరాలుగా రామిరెడ్డి కుటుంబం రాజకీయాల్లో ఉందని కానీ కొంచెం కూడా వ్యతిరేకత లేకపోవడం చాలా గొప్ప విషయమన్నారు. రామిరెడ్డి చేసిన ఎన్నో మంచి పనులు ఆయన్ను మన హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా చేశాయన్నారు. అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయమని అలాంటి వ్యక్తి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పాటించినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ రజిని కృష్ణనాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, చినశ్రీను, అంబటి నారాయణ, జానీ, సాయిరెడ్డి, బాబు, ఆర్లరెడ్డి, చిన్న యల్లమందయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రయ్య, నెల్లూరి చంద్రబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గురవయ్యకు ఘనంగా నివాళి


**సత్తెనపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :** సిపిఐ నాయకులు నరిశేటి గురవయ్యకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం లెలిన్‌నగర్‌లో 5వ వర్ధంతిని నిర్వహించారు. సిపిఐ నాయకులు, కుటుంబసభ్యులు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఆయన వివాదరహితుడని, మృధుస్వభావి అని తెలిపారు. నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్మియా, తాండవకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం



**రాజుపాలెం, మార్చి 10 ప్రభాతవార్త :** కొండమోడు గ్రామంలో మహాత్మ శ్రీ జ్యోతిరావుపూలే ధర్మపత్ని సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం కె.యస్.ఆర్.విద్యాసంస్థలు పిఎస్ఆర్ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్‌రావులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు మహిళల చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పాఠశాలను ప్రారంభించి విద్య యొక్క ప్రాముఖ్యతను నాటి సమాజానికి తెలియజేశారన్నారు. సావిత్రిబాయి పూలే సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరిచారన్నారు. కుల పితృస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేశారన్నారు. అలాగే నేటి సమాజంలో సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి బిడ్డ చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ముందుగా కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహారావు, వీరాంజనేయులు, సోమశేఖర్, మల్లేశ్వరి, రత్నకుమారి, శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ



**పెదకూరపాడు, మార్చి 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసేందుకు పిహెచ్‌సి సిబ్బంది ముందుకు వచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ వలిగొండరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఈ మాత్ర వేసుకునేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. అపరిశుభ్రత వల్లే నులి పురుగులు పిల్లలకు సంక్రమిస్తాయని, చేతి గోర్లు శుభ్రంగా లేకపోవడం, కలుషిత ఆహారం వల్ల ఇవి సంక్రమిస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం వల్ల కూడా నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించి హాని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ దిలీప్, ప్రధాన ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## కృష్ణ రివర్ క్రాస్ స్విమ్మింగ్ పోటీలు



**నరసరావుపేట, మార్చి 10 ప్రభాతవార్త :** కృష్ణ రివర్ క్రాస్ 23వ స్విమ్మింగ్ పోటీలలో విజేతలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అభినందించారు. పల్నాడు జిల్లా నుండి ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవడం సంతోషమన్నారు. స్విమ్మింగ్ పోటీలు వంటి వాటిని ప్రభుత్వపరంగా ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. స్విమ్మింగ్ కోచ్ జి.సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌కు చెందిన ఎనిమిది మంది స్విమ్మర్లు ఈ పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. ధైర్యంగా 1.5 కిలో మీటర్లు స్విమ్మింగ్ చేయగలిగారని తెలియజేశారు. మూడు నెలల శిక్షణా కాలంలోనే చిన్నారులు ఐదుగురు విజయవంతంగా ఈ ఘనత సాధించారని తెలిపారు. పతకాలు సాధించిన వారిలో బి.ఆర్నవ్‌రెడ్డి 43 నిమిషాల 30 సెకండ్లు, జి.లోచన్ పద్మనాభరెడ్డి 35 నిమిషాల 40 సెకండ్లు, ఎ.దిలీప్‌కుమార్ 35 నిమిషాల 10 సెకండ్లు, జి.నాగ యశ్వంత్ 28 నిమిషాల 52 సెకండ్లు, యన్నం వెంకట సుబ్బారెడ్డి 35 నిమిషాల 45 సెకండ్లు, బి.అశోక్ 38 నిమిషాల 40 సెకండ్లు, జె.బాబురావు 40 నిమిషాల 45 సెకండ్లలో ఈదడం జరిగిందన్నారు. వీరిలో హర్షవర్ధన్‌రాజు కాంస్య పతకం సాధించారని తెలిపారు. భవిష్యత్తులో పల్నాడు జిల్లాకు మరిన్ని పతకాలను తీసుకువస్తారనే ఆకాంక్షను కోచ్ సురేష్ తెలియజేశారు.

## మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నరసరావుపేట, మార్చి 10 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి 48వ వార్షిక తిరునాళ్ళను రెండవ రోజు శుక్రవారం నిర్వహించారు. ఉదయం వాస్తు పూజ, వాస్తు హోమం, కలశారాధన, అమ్మవారికి పంచామృత స్నపనము, మహాలింగార్చన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. సీతారామశర్మ ఆధ్వర్యంలో పలువురు పండితులు, అర్చక స్వాములు కార్తీకేయ, కాళీ కృష్ణ హోమాలను జరిపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు క్యూలైన్లు, త్రాగునీరు, అమ్మవారి దర్శనానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాట్లు చేశారు. పలువురు భక్తులు రాగిజావ, పులిహోర, మజ్జిగ, మంచినీరు వంటి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆటో బోల్తా : ఒకరికి తీవ్ర గాయాలు

**మాచర్ల క్రైం, మార్చి 10 ప్రభాతవార్త:** ఆటో బోల్తా పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని చింతలతండా వద్ద జరిగింది. విజయపురిసౌత్ నుంచి మాచర్లకు వస్తున్న ఆటో మార్గ మధ్యంలోని చింతలతండా బోల్తాపడింది. ఈ సంఘటనలో ఆటోలో ఉన్న నలుగురికి గాయాలుకాగా వీరిలో జ్వానయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. జ్వానయ్యకు మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించారు.

## చింతలతండా సచివాలయం ఆకస్మిక తనిఖీ



**మాచర్ల, మార్చి 10 ప్రభాతవార్త:** మండలంలోని చింతలతండా గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మండల స్పెషలాఫీసర్ గ్రబునాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కోటేశ్వరరావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో చర్చి ప్రారంభం



**వెల్దుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన జీసస్ క్రైస్ట్ కల్వరి కృపా మినిస్ట్రీస్ చర్చిని శుక్రవారం వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన వెంకట్రామిరెడ్డిని చర్చి పెద్దలు దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ప్రత్యేక ప్రార్థనల నడుమ చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ వైసీపీనే అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వర్లు, చర్చి పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం



**మాచర్ల, మార్చి 10 ప్రభాతవార్త:** వైసీపీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని రాయవరంలో టీడీపీకి చెందిన గౌడ సామాజిక వర్గీయులు 25 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. గ్రామానికి విచ్చేసిన వెంకట్రామిరెడ్డికి పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలవాన కురిపిస్తూ ప్రత్యేక వాహనంపై గ్రామంలో ఊరేగింపు జరిపారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా

**విజయపురిసౌత్, మార్చి 10 ప్రభాతవార్త :** వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి చింతలతండా వద్ద బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో దుర్గి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన కిన్నెర జ్వానయ్య తండ్రి సాల్మన్ తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సకాలంలో ఎదను గుర్తించడం ద్వారా ఏడాదికి ఒక దూడ పొందొచ్చు




**ఈవూరు, మార్చి 10, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇనిమెళ్ళ గ్రామంలో పశు విజ్ఞానబడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి హాజరయ్యారు. పశువుల్లో సకాలంలో ఎదను గుర్తించడం ద్వారా ఏడాదికి ఒక దూడను పొందే విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులకు సోకే వ్యాధులపై అవగాహన కల్పించారు. పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సంచార పశు వైద్య సేవలకు 1962కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ళ పశువైద్యాధికారి ఎం. సునీత, సిబ్బంది, రైతులు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి వినతి



**వినుకొండ, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు తాలుకా యూనిట్ వినుకొండ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినతిపత్రం అందజేశారు. జూలై 2018 నుంచి బకాయి ఉన్న డిఆర్ అరియర్లు, ప్రస్తుత బకాయి ఉన్న అరియర్లు చెల్లించాలని, 11వ పిఆర్సి ఆరియర్లు వెంటనే చెల్లించాలి, పే ఫిక్సేషన్ స్టేట్మెంట్ ఇవ్వాలి , పెన్షన్ల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలని తదితర సమస్యల డిమాండ్లను వినతిపత్రంలో పొందుపరిచారు. కార్యక్రమంలో కె. కృష్ణమూర్తి, బి. సుబ్రహ్మణ్యం, ఏ, రమేష్, రాఘవయ్య, ఎం.వి శర్మ, సిహెచ్ సుబ్బారావు, ఎం. సుబ్బారెడ్డి, యు. గురవయ్య, దుబ్బల దాసు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వినుకొండ, మార్చి 10, ప్రభాతవార్త:** మండలంలోని అరుంధతి కాలనీ వద్ద సుమారు రూ. 3కోట్ల రూపాయలతో ఏపీ గిరిజన గురుకుల పాఠశాల అదనపు వసతుల సదుపాయం కొరకు నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో అహోరాత్రి, మహా మృత్యుంజయయాగం



**వినుకొండ, మార్చి 10, ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద ఈ నెల 11వ తేది నుంచి 14వ తేది వరకు అహోరాత్రి, మహా మృత్యుంజయయాగం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ గురూజీ మాట్లాడుతూ లోక క్షేమాభివృద్ధి నిమిత్తం, ప్రజల ఆయురారోగ్యాలు నిమిత్తం 72 గంటల పాటు ఈ యాగం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు చెప్పారు.

## 31వ తేది కల్లా అందరూ పిఎం కిసాన్ ఇకేవైసీ చేయించుకోవాలి



**దాచేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల అగ్రి అడ్వైజరీ బోర్డు మీటింగ్ శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయధికిరి డి.పాపకుమారి మాట్లాడుతూ ఈనెల 31వ తేది కల్లా రైతులందరూ పిఎం కిసాన్ ఇకేవైసీ చేయిండుకోవాలని అదే విధంగా వేసవికాలంలో పత్తి పంటను ఎవరు వేయవద్దని అలా వేసినచో గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కెవ అవుతుందని సూచించారు. ఇరిగేషన్ ఏఈ ఇరిగేషన్ కెనాల్స్ గురించి, విద్యుత్ ఏఈ విద్యుత్ మీటర్ల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రి అడ్వైజరీ బోర్డు మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి 126వ వర్ధంతి వేడుకలు



**అచ్చంపేట, మార్చి 10 ప్రభాతవార్త :** అచ్చంపేటలో అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి 126వ వర్ధంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, వైకాపా మండల అధ్యక్షుడు చిలుకా చంద్రయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళల విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన వీర వనిత అని కొనియాడారు. ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అని, అంటరానితనానికి వ్యతిరేకంగా దళిత బహుజనుల విద్యాభివృద్ధి కోసం పూలే దంపతులు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాతర్ల శ్రీను, ఎంపీపీ భుక్యా రజిని కృష్ణానాయక్, రామిశెట్టి యలమంద, తుమ్మ చిన్నపరెడ్డి, కంబాల వీరబాబు, సికా నరసింహారావు, ఎస్.కె.జానీ, ఎం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరిగడ్డి ట్రాక్టర్లు ఢీ

**సత్తెనపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :** మండలంలోని నందిగామ అడ్డరోడ్డు వద్ద ప్రమాదవశాత్తు రెండు వరిగడ్డి ట్రాక్టర్లు ఢీ కొన్నాయి. అయితే ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని కలగలేదు. ఇరు ట్రాక్టర్ల డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనిఖీ



**అచ్చంపేట, మార్చి 10 ప్రభాతవార్త :** అచ్చంపేటలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూఏరు శంకరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవినీతి రాజ్యమేలుతోందని రక్త పరీక్షలు సరిగా చేయడం లేదని ఆరోపణలు రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే తనిఖీ చేసిన సమయంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, ఓపీ తక్కువగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న చిరుద్యోగి డాక్టర్లు, సిబ్బంది చేసే అన్ని పాత్రలు తానే పోషిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే మందులను తన సొంత మెడికల్ షాపు ద్వారా విక్రయిస్తున్నాడని కూడా ఆరోపణలు వచ్చాయి. అవినీతికి పాల్పడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేశారు. ఉన్న సిబ్బందితో మాట్లాడి పేద రోగుల పట్ల మానవత్వంతో కూడా వైద్య సేవలు అందించాలని సూచించారు.




# ఇది ఎవరూ కాదనలేని నిజం...

**ఆదివారం జరగబోయే ఆస్కార్ ఈవెంట్ కోసం ఎంటర్‌టైన్‌మెంట్ టు నైట్‌ప్రోగ్రామ్ హోస్ట్ యాష్ క్రాసన్ మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్‌ను ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'నాటు నాటు' పాట సాధించిన ఘనత గురించి చరణ్‌ప్రస్తావించారు. అలాగే దర్శకధీరుడు రాజమౌళితో వర్క్‌చేయటం తనకెలాంటి అనుభూతినిస్తుందో కూడ ఆయన వివరించారు. ఇదే ఇంటర్వ్యూలో మన వెర్సటైల్ యాక్షన్ హీరో చరణ్ ఆస్కార్ ఈవెంట్‌లో పాల్గొనాలనుకునే సెలబ్రిటీల పేర్లను వెల్లడించారు. తనకెంతో ఇష్టమైన ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇద్దరు ఫిల్మ్‌మేకర్స్ పేర్లను తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో చరణ్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..**

–నాటు నాటు సాంగ్ కేవలం ఆర్ఆర్ఆర్ మూవీలోని పాట మాత్రమే కాదు. ఇది అందరి పాట.. ప్రజలందరూ మెచ్చిన పాట.. భిన్న సంస్కృతులకు చెందిన వేర్వేరు వయసుల కు చెందినవారు పాటలోని సాహిత్యం అర్థం కానప్పటికీ తమ పాగా స్వీకరించారు. పాట బీట్ పుట ట్యాపింగ్‌గా అందరూ మెచ్చేలా ఉంది. జపాన్ నుంచి యుఎస్ వరకు ప్రతి ఒక్కరూ పాటను ఇష్టపడ్డారు. దీన్నంతా మూడో వ్యక్తిగా నేను గమనిస్తూనే ఉన్నాను. ఇది ఎవరూ కాదనలేని నిజం.. ఇంత కంటే గొప్పగా ఏదీ కోరుకోను..

–ఉక్రెయిన్‌లోని ప్రెసిడెంట్స్ ప్యాలెస్ ముందు వారం రోజులపాటు నాటు నాటు.. పాటను రిహార్సల్స్ చేశాం.. అక్కడి ప్రెసిడెంట్ కూడ ఓ నటుడే .కాబట్టి ఆయన అక్కడ షూటింగ్ చేసుకుం టామనే మా అభ్యర్థనను మన్నించారు. పాట చిత్రీకరణ లో నూట యాభై మంది డ్యాన్సర్లు సెట్‌లో పాల్గొన్నారు.. ఇంకా 200 మంది యూనిట్ సభ్యులున్నారు.. ఈ పాటను చిత్రీకరించటానికి 17 రోజుల సమయం పట్టింది.. డాన్స్ చేసే క్రమంలో చాలా రీటేక్స్ తీసుకున్నాం.. నేనైతే నాలుగు కిలోల బరువు తగ్గిపోయాను. ఆ కష్టం గురించి ఇపుడలా లోచించినా నా కాళ్లు వణుకుతాయి..

– నా నుంచి , నా సహ నటుడు (ఎన్టీఆర్) నుంచి ఎలాంటి అవుట్‌పుట్ రావాలనే దానిపై మా దర్శకుడు రాజమౌళి చాలా చాలా జాగ్రత్తలు తీసుకునేవారు.. మా డానన్స మూమెంట్స్ లయబద్ధత, ప్రతి ఫ్రేమ్ పర్ఫెక్ట్‌గా ఉండాలని మా డైరెక్టర్ చాలా పర్టిక్యులర్‌గా ఉండేవారు.. ఆయన ఆ సమయంలో మమ్మల్ని ఎంత హింస పెట్టినా దానికి తగ్గ ఫలితం దక్కింది.. (నవ్వుతూ).. నేను రాజమౌళిగారితో ఎపుడు పనిచేసినా నా బ్రెయిన్‌ని స్విచ్చాఫ్ మోడ్‌లో పెట్టేసుకుంటాను. ఎందుకంటే ఆయన మనసులో ఏముందో మనం ఊహించలేం.. అలాగే ఆయన పనిలో ఆయన చాలా నిష్ణాతుడు.. ఓ టెక్నీషి యన్‌గా తనకేం కావాలో బాగా తెలుసు.

– కేట్ బ్లాంచెట్, టామ్ క్రూయిజ్, వంటి వారి సినిమాలను చూస్తూ పెరిగాను.. టామ్‌క్రూయిజ్ చాలా గొప్ప వ్యక్తి... ఆయనతో కలిసి పనిచేసే అవకాశం వస్తే చాలా గొప్ప.. ఆయ నెంతో స్ఫూర్తిదాయకమైన వ్యక్తి.

**త్వరలోనే జరగబోతున్న ఆస్కార్ అవార్డ్స్ కార్యక్రమం సంద్భంగా ఎగ్జయిటెడ్‌గా ఉన్నాను.. అలాగే తెలియని నెర్వస్‌నెస్ ఉంది. ఓ నటుడిగా అక్కడ ఉంటానో లేక ఫ్యాన్‌బాయ్‌గా ఉంటానో తెలియటం లేదు.. ఎందుకంటే నేను ఎవరినైతే చూస్తూ పెరిగాను వారందరినీ అక్కడ చూడబో తున్నాను. అది తలుచుకుంటుంటేనే చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పిస్తుంది..**

– ఆస్కార్‌న అవార్డుకి మా సంగీత దర్శకులు ఎంఎం కీరవాణిగారు అర్హులు.. ఆయన తన రంగంలో 27 ఏళ్లుగా పయనిస్తు న్నారు.. ఇన్నేళ్లకు ఆయనకు ఆస్కార్ అవార్డు వస్తుంది.. కీరవాణిగారికి సపోర్ట్ చేయటానికి ఓ కుటుంబంలాగా మేమంతా ఇక్కడకు వచ్చాం..

–ఆర్ఆర్ఆర్ గొప్ప కళాత్మక చిత్రం. దీని పరంగా మాకు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రేమ, అభినందనలుదక్కాయి.. ఇపుడేదైతే దక్కుతుందో అదంతా అదనం.. మేం ఈ క్షణాలను ఆస్వాదిస్తున్నాం.. మక్కా ఆఫ్ సినిమా అయిన హాలీవుడ్ మమ్మల్ని రసీవ్ చేసుకున్న తీరు ఎంతో గొప్పగా ఉంది.. మారు సహృదయంతో ఆదరించారు. మంచి సినిమా కు భాషతో పనిలేదు. ఆర్ఆర్ ఆర్ అందుకు ఒక మంచి ఉదాహరణ.. ఇలాంటి గొప్ప క్షణాల్లో నా దర్శకుడు రాజమౌళి గారితో భాగమైనందుకు ఎంతో గొప్పగా ఆనందంగా ఉంది.

–భిన్న సంస్కృతులతో కూడిన ఆడియెన్స్ ఎంతగానో ఇష్టపడే ఫ్రాంచైజీ చిత్రాల్లో నేను భాగం కావాలనుకుంటున్నాను.. ఇపుడు సినిమా గ్లోబల్ అయ్యింది.. సినిమాకున్న హద్దులన్నీ చెరిగిపో తున్నాయి.. ఇలాంటి సినీ గ్లోబలైజేషన్ సమయంలో నేను సినీ ఇండస్ట్రీలో ఉండటం అదష్టంగా భావిస్తున్నాను..నేను హాలీవుడ్‌లో చాలా మంద ఇదర్శకులతో కలిసి పనిచేయాలనుకుంటున్నాను.. వారిలో జెజె అబ్రమ్స్ ఒకరు. క్వెంటిన్ టరాన్టినో నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడు. ఆయన డైరెక్టు చేసిన వార్ మూవీ ఇన్‌గ్లోరి యస్ బాస్టర్డ్స్ నాకు ఆల్ టైం ఫేవరేట్ మూవీ... ఆయన నాపై ఎంతో ప్రభావాన్ని చూపారు. ఈ దర్శకులు వారితో పనిచేసే నటులకు సవాలు విసురుతుంటారు.

# తెలుగులో కాజల్ అగర్వాల్ 'ఘోస్టీ'

అగ్ర హీరోయిన్ కాజల్ అగర్వాల్, సీనియర్ హీరోయిన్ రాధిక శరత్‌కుమారన, కోలీవుడ్ నటుడు యోగిబాబు ప్రధాన తారాగణంగా రూపొందిన తమిళ చిత్రం 'ఘోస్టీ' . కళ్యాణ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ తీసుకొస్తోంది.. ఉగాది సందర్బంగా తెలుగు, తమిళ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఉగాదికి సినిమా విడుదల కానున్న సందర్భంగా గంగ ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత మాట్లాడుతూ, ఘోస్టీలో కాజల్ అగర్వాల్ ద్విపాత్రాభినం చేస్తున్నారని అన్నారు. పోలీసు, హీరోయిన్.. రెండు పాత్రల్లో ఆమె కన్పించను న్నారని అన్నారు. రెండిటి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు. ఆత్మలకు, కాజల్ పాత్రలకు సంబంధం ఏమిటనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించటంతోపాటు ఉత్కంఠకు గురిచేసేచిత్రమన్నారు. సామ్ సిఎస్ సంగీతం మెయిన్ పిల్లర్‌గా పేర్కొన్నారు.. త్వరలో ఈచిత్రం తెలుగు ట్రైలర్‌ను విడుదల చేయను న్నామని పేర్కొన్నారు. ఈ చిత్రంలో షార్ట్‌ఫిల్మ్ తీయాలనుకునే ఔత్సాహిక దర్శకుడిగా యోగి బాబు నటిస్తు న్నారు.. తనతోపాటు స్నేహతుల ను మణిరత్నం అసిస్టెం ట్లుగా కాజల్ అగర్వాల్‌కు పరిచయం చేసుకుంటారు.. హీరోయిన్ దగ్గరకు వెళ్లబోయి పోలీసు దగ్గరకు వెళతారు. యోగిబాబు మాత్రమే కాదు.. చాలా మంది ఆ విధంగా కన్‌ఫ్యూజ్ అవు తారు.. హీరోయిన్ అనుకుని దగ్గరకు వచ్చిన వాళ్లతో నేను పోలీస్ అని చెబుతూ కాజల్ ఒక్కటి పీకడం వంటి సన్నివేశాలుంటాయి.. ఇందులో కెఎస్ రవికుమార్ గన్స్‌ను డీల్‌చేసే మాఫియా పాత్రలో కన్పించనున్నారు..





# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

సూపర్‌హిట్ చిత్రాల తర్వాత నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌లో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. కల్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. మార్చి 17న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి మూడో పాటను యూనిట్ విడుదల చేసింది.. నీతో ఈ గడిచిన కాలం.. అనే పాట ఆకట్టుకుంటోంది.. ఈ పాట కూడ కనుల చాటు మేఘమా.. టైటిల్ సాంగ్ తరహాలోనే వినసొంపుగా , వినగానే నచ్చేలా ఉంది. గాయని గీతామాధురితో కలిసి కల్యాణి మాలిక్ ఈ పాటను ఎంతో అందంగా ఆలపించారు. నాయకా, నాయికలకు ఒకరిపై ఒకరకున్ననఇష్టాన్ని , ప్రేమని తెలిపేలా సాగిన నాతో ఈ గడిచిన కాలం.. సాంగ్ లిరికల్ వీడియో ఎంతో ఆకట్టుకుంటోంది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ , విజువల్స్ కట్టిపడేస్తున్నాయి.. ప్రకృతి అందాల మధ్య వారి ప్రేమ బంధాన్ని చూపించిన తీరు మెప్పిస్తోంది.. ఈ పాటకు రఘు మాస్టర్ కొరియోగ్రఫీ వహించారు.



# రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'చిక్లెట్స్'

శ్రీనివాసన్ గురు సమర్పణలో ఎస్ఎస్‌బి ఫిల్మ్స్ పతాకంపై సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, మంజీరా రెడ్డి, అమీర్తా హాల్డర్ నటీనటులుగా ముత్తు ఎం దర్శకత్వంలో శ్రీనివాసనన గురు తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం చిక్లెట్స్.. ఈచిత్రం నుంచి విడుదలైన ఒక పాటకు, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. అన్నికార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో రెండోపాట నా ఆశే వేవే.లు. అనే సాంగ్‌ను విడుదలచేశారు.. ఈసినిమాకు బాలమురళి బాబు చక్కటి సంగీతం అందించారు.. అందరికీ అర్థమయ్యేలా వనమాలి రాసిన లిరిక్స్‌కు సింగర్ సౌమ్య మాధవన్ చాలా చక్కగా ఆలపించారు. నిర్మాత శ్రీనివాసన్ గురు మాట్లాడుతూ, ఈ పాటను వింటుంటే చాలా క్లాసీగా ఇంట్రెస్ట్‌గా చాలా కొత్తగా అన్పిస్తుందన్నారు. తక్కువ సమయంలో ఈ పాటకు మంచి స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా కథ విషయానికొస్తే.. ఇపుడున్న జనరేషన్ అందరూ వారిక ఏం కావాలి..ఏది వద్దు అనే వాటిపై పూర్ మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తున్నారని, అందుకే 90 జనరేషన్ పిల్లలకు, 2కె జనరేషన్ పిల్లలకు ఉన్న తేడా ఏంటి. అలాగే పిల్లలకు పేరెంట్స్‌కు మధ్య జరుగుతున్న సంఘర్షణ ఏంటి అనేది మా చిక్లెట్స్ సినిమాలో చెప్పటం జరిగిందన్నారు. కుటుంబానికి నచ్చే విధంగా మంచి మెసేజ్ ఉండేలా తెరకెక్కించటం జరిగిందన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మాచిత్రాన్ని అందూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.





# ఏంజిల్ లుక్స్

బాలీవుడ్ బ్యూటీ హ్యూమాఖురేషీ... నిత్యం సోషల్ మీడియాలో అభిమానులకు టచ్‌లోనే ఉంటుంది. ఈ భామ తాజాగా అందాల విందు వడ్డిస్తూ చేసిన ఫొటోషూట్ కాస్తా వైరలైకూర్చుంది..ఏంజిల్ తరహాలో భిన్నమైన కాస్ట్యూమ్స్‌తో అలరి స్తోందనే కామెంట్లు వచ్చిపడు తున్నాయి..ఈ ఫొటోలను ఆందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ భామ కెరీర్ విషయానికొస్తే.. దక్షిణాదిన పలు చిత్రాల్లో కన్పించి పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత గుర్తింపు తెచ్చుకుంది..ప్రస్తుతం హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా రెండు వెబ్‌సిరీస్‌లుకూడ నటిస్తూ అలరిస్తోంది.. అందమైన ముఖకవళికలు, ఆకట్టుకునే ఫిజిక్ ఈ భామ సొంతం అనే చెప్పాలి..

# వాళ్లిద్దరూ ఒకటయ్యారట!

## సోషల్‌మీడియాలో నరేష్ ట్వీట్!



సీనియర్ నటుడు నరేష్, నటి పవిత్ర వ్యవహారంపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ ఆయన మరోసారి వివాహ బంధంలోకి అడుగు పెట్టారు.. పవిత్రా లోకేష్‌ను వివాహం చేసుకున్నట్టు ఆయన ట్వీట్ చేశారు. ఒక పవిత్రం బంధం, రెండు మనసులు మూడు ముళ్లు, ఏడడుగులు మీ ఆశీస్సులు కోరుకుంటూ పవిత్ర నరేష్ అంటూ. పోస్ట్‌చేశారు. ఈ ట్వీట్‌లో ఒక వీడియో కూడ ఉంది.. అందులో నరేష్, పవిత్ర వివాహం చేసుకున్నట్టు కన్పిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో కొంతమంది ఉన్నారు. అయితే నిజం పెళ్లా, లేదా ఏదైనా సినిమా కోసమా ..లేదావెబ్‌సిరీసన కోసమా? అనేది తెలియదు.. అయితే ప్రమోషనల్ స్టంట్ అనే కామెంట్లు విన్పిస్తున్నాయి..ఇదంతా ఏదైనా సినిమానో లేక వెబ్ సిరీస్‌కు చెందిన ప్రమోషన్ స్టంట్ అయి ఉంటుందనే టాక్ కూడ లేకపోలేదు. కాగా గత డిసెంబర్ 31న తాము కొత్త అడుగులు వేస్తున్నామని చెబుతూ, లిప్‌లాక్ ఇస్తున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే.. అది అప్పట్లో తెగ వైరల్ అయ్యింది.. ఇపుడు మరో సారి ఈ జంట సోషల్‌మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది..

# 'భీష్మ పర్వం' ప్రారంభం

చేతన్ చేను హీరోగా నూతన దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం భీష్మపర్వం.. ప్రేమ్‌కుమార్, చేతన్‌చేను నిర్మిస్తున్న ఈచిత్రం పూజాకార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఎర్రవెల్లి భాస్కర్, ఎర్రవెల్లి ప్రవీణ్, తరుణ్‌భాస్కర్, జయశంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కనున్న ఈచిత్రం కోసం రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గరలో 40 అడుగుల కాళీ మాత సెట్ వేసి వందమంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. పిఎంకే ఇంటర్నేషనల్స్, చేతన్ చేను ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంలో రోషిని సహోతా హీరోయిన్‌గా నటిస్తోంది.. అనూప్ శర్మ విలన్‌గా నటిస్తున్నారు.



# 'ఇంటింటి రామాయణం'

సూర్యదేవర నాగవంశీ, మారుతి టీమ్ సమర్పణలో ఐవిపై ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథాచిత్రం 'ఇంటింటి రామాయణం'.. వెంకట్ ఉప్పుటూరి గోపీ చంద్ యిన్నమూరి నిర్మాతలు.. నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధానపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. గ్రామీణ నేపథ్యంలో మధ్య తరగతి కుటుంబ కథగా తెరకెక్కిన ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈచిత్రం త్వరలోనే థియే టర్లలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత నాగవంశీ సూర్యదేవర మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్న వెంకట్‌కి నిర్మాతగా మారమని సూచించానని, అలా మారుతిగారుని వెళ్లి కవవగా, ఆయన వీరిద్దరికీ ఇచ్చిన బహుమతి ఈసినిమా అన్నారు. మొదట దీన్ని డిజిటల్ సినిమాగా ప్రారంభించటం జరిగింద"న్నారు. అవుట్‌పుట్ చూసినతర్వాత థియేటర్‌లోఆడతుందన్న నమ్మకంతో విడుదల చేస్తున్నామని తెలిపారు. నా స్నేహితులు నిర్మాతలుగా మారి తీసిన ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, సురేష్ నా దగ్గర కొత్తజంట నుంచి ఐదారు సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేశాడని అన్నారు. ఆ తర్వాత దర్శకత్వ ప్రయత్నాలు మొదలుపెట్టి సురేష్ ఒక సారి కథ రాసుకున్నాను అని చెప్పాడని అన్నారు. కథ వినగానే నాకు చాలా నచ్చిందన్నారు. ఇది ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అన్నారు. ఇతర భాషల్లో విడుదల చేసినా ఈచిత్రానికి చక్కటి ఆదరణ లభిస్తుందన్నారు. దర్శకుడు సురేష్ నరెడ్ల, ప్రముఖ నటుడు నరేష్, రాహుల్ రామకృష్ణ, నటి నవ్యస్వామి, నిర్మాతలు వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ యిన్నమూరి తదితరులు మాట్లాడారు.



# ప్రకృతి వైపరీత్యాలను కట్టడిచేసేందుకు భావితరం టెక్నాలజీ వినియోగం ఎంతో మేలు

## ఎన్డీఆర్ఆర్ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రకృతి వైపరీత్యా లనష్టాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని భవిష్యత్ టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలని ప్రధానిమోడీ సూచించారు. ప్రకృతి భీభత్సాల్లో జరిగే నష్టాలనునివారించేందుకు భావితరం టెక్నాలజీలను మూలవనరులుగా వినియోగిస్తే నష్టం సాధ్యమైనంతగా తగ్గించు కోవచ్చని, సానుకూలదృక్పథంతో వ్యవ హరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నష్టం తగ్గింపుపై టెక్నాలజీ వినియోగం అన్న అంశంపైనిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలపై తక్షణ స్పందనతోపాటు సానుకూల ధృక్పథం ఎంతో అవసరమని అన్నారు. స్వాతం త్ర్యం వచ్చిన ఐదు దశాబ్దాల తర్వాత కూడా ప్రకృతి ఉపద్రవాలను అధిగమించేందుకు సరైన చట్టం లేదని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. గుజరాత్‌లోని కచ్‌లో 2001లో భారీ భూకంపం సంభవించిందని అప్పుడే రాష్ట్రంలో ఉపద్రవ నివారణ చట్టం ఇచ్చిందని అన్నారు. ఈ చట్టంపరిగణనలోనికి తీసుకుని కేంద్రం జాతీయ ఉపద్రవ నివారణ పర్యవేక్షణ చట్టాన్ని 2005లో అమలుకు తెచ్చిందని మోడీ గుర్తుచేసారు. ఆ తర్వాత జాతీయ ఉపద్రవ నివారణ ప్రాధికారసంస్థను కూడా ఏర్పాటుచేసామని ప్రధాని అన్నారు. ఇలాంటి ఉపద్రవాలను ఎదుర్కొనేందుకువీలుగా భావితరం టెక్నాలజీ అత్యంతమేలుచేస్తుందని స్థానిక మౌలికవనరులను కూడా అవసరానికి తగినట్లు వినియోగించు కోగలుగుతామన్నారు. టర్కీ, సిరియాల్లో జరిగిన భారీ భూకంపాల తర్వాత భారత్ అందించిన సేవలను యావత్తు ప్రపంచం ప్రశంసించిందని ఆయన అన్నారు. ఇదే సదస్సులో హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ టర్కీ సిరియాల్లో భారత ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు అందించిన సేవలను ప్రశంసించారు. గత నెలలో సంభవించిన భారీ భూకంపంలో 50వేల మంది కిపైగా చనిపోయారని, అనేక మంది ఈ రెండుదేశాల్లోను తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. ఈసదస్సులోనే ప్రధాని సుభాష్‌చంద్రబోస్ అపద ప్రబంధన్ పురస్కార్ 2023 అవార్డులను బహూకరించారు. ఒడిశా రాష్ట్ర మేనేజ్‌మెంట్ అథారిటీ, మిజోరమ్‌లోని లుంగ్లీఫైర్‌స్టేషన్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

# మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్



**బీజింగ్, మార్చి 10:** చైనా అధ్యక్షుడిగా షీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. ముచ్చటగా మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేళ్ల పాటు జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ చైనా పార్లమెంట్ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. దీంతో చైనా దేశానికి ఆయన జీవితకాల అధినాయకుడిగా ఉండేందుకు మార్గం లభించినట్లయింది. గతేడాది అక్టోబరులో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) కాంగ్రెస్ సమావేశాల్లో 69యేళ్ల జిన్‌పింగ్‌ను మరోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న విషయం విదితమే. దీంతో సిపిసి వ్యవస్థాపకుడు మావో తర్వాత మడోసారి పార్టీ పగ్గాలు అందుకున్న తొలి నేతగా జిన్‌పింగ్ ఘనత సాధించారు. సిపిసిలో ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. సాధారణంగా సిపిసి నిర్ణయాలనే యాంత్రికంగా అమలు చేస్తూ రబ్బర్ స్టాంప్ పార్లమెంట్‌గా పేర్కొందిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ జిన్‌పింగ్‌ను మూడోసారి అధ్యక్షుడిగా శుక్రవారం ఎన్నుకుంది. మొత్తం 2,950 మందికిపైగా సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తర్వాత జిన్‌పింగ్ రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇక జిన్‌పింగ్ అత్యంత సన్నిహితుడు హన్ ఝెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా గుర్తింపు తెచ్చుకున్న చైనా సాయుధ దళాలకు అధిష్ఠానమైన కేంద్ర మిలిటరీ కమిషన్ చైర్మన్‌గానూ జిన్‌పింగ్‌నే ఎన్నుకుంటే నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ శుక్రవారం తీర్మానించింది. దీంతో అధికారాల్నీ మళ్లీ జిన్‌పింగ్ చేతుల్లోకే వెళ్లాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా చైనాలోని మూడు అధికార కేంద్రాలకు ఆయన నాయకుడిగా కొనసాగనున్నారు. దీంతో ఇక జిన్‌పింగ్ జీవితకాలం అధికారంలో ఉండనున్నట్లు తెలుస్తోంది. 2012లో చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిన్‌పింగ్ తొలిసారి నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పదేళ్ల పదవీకాలంలో ఆయన, చైనా కమ్యూనిస్టు అధినాయకుడు మావో జెడాంగ్ తర్వాత అంతటి శక్తిమంతమైన నేతగా ఆవిర్భవించారు. సాధారణంగా చైనాలో ఉన్నత నాయకులెవరూ రెండుసార్లకు మించి పదవిలో కొనసాగకూడదనీ, 68 యేళ్లు నిండిన తర్వాత రిటైరైపోవాల్సిందేనని మావో తర్వాత పగ్గాలు చేపట్టిన డెంగ్ జియావోపింగ్ నిర్దేశించారు. అయితే ఈ నిబంధనను మారుస్తూ 2018లో జిన్‌పింగ్ ప్రభుత్వం రాజ్యాంగంలో కీలక సవరణ చేసింది. దీంతో రెండు పర్యాయాల పదవీకాల పరిమితి నుంచి దేశాధ్యక్షుడికి మినహాయింపు కల్పించింది. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ మూడోసారి పగ్గాలు చేపట్టేందుకు ఆ సవరణ మార్గం కల్పించింది. ఇక జిన్‌పింగ్ చైనాకు ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

# రూ.1.96 లక్షలకోట్లతో పంజాబ్ ఆమ్ ఆద్మీ బడ్జెట్



**అమృత్‌సర్, మార్చి 10:** వ్యవసాయం, విద్య, ఆరోగ్యరంగాలకు ఎక్కువప్రాధాన్యతకల్పించి కేటాయింపులు పెంచి పంజాబ్‌ప్రభుత్వం కొత్త బడ్జెట్‌ను అసెంబ్లీలోప్రవేశపెట్టింది. 2023:24 సంవత్సరానికిగాను పంజాబ్ ఆర్థిక మంత్రి హర్‌పాల్‌సింగ్ చీమా కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత బడ్జెట్‌కంటే కొత్త బడ్జెట్ 26శాతం ఎక్కువ అని 1,96,462 కోట్ల రూపాయలుగా ఉందని ఆర్థిక మంత్రి వివరించారు. ఆప్ ప్రభుత్వం మొదటిపూర్తిస్థాయి బడ్జెట్‌నుప్రవేశపెట్టినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్‌ప్రభుత్వం మొదట ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను జూన్‌లో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత పూర్తి స్థాయి తొలిబడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. 13,888 కోట్లరూపాయలు వ్యవ సాయం అనుబంధ రంగాలకు కేటాయించారు. గత ఏడాదికంటే 20శాతం కేటాయింపులు పెంచారు. చకొత్త వ్యవసాయ విధానం అమలుకు తెస్తామని, నిపుణులతో కూడిన కమిటీని నియమించనున్నట్లు తెలిపారు. అలాగే విభిన్న పంటల సాగుకోసం ప్రత్యేకించి వెయ్యికోట్లు కేటాయించారు. బాస్మతి పంట కొనుగోళ్లకోసం ప్రత్యేకనిధిని ఏర్పాటుచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. ప్రభుత్వం ప్రకృతివైపరీత్యాలనుంచి ఆదుకునేందుకు వీలుగా పంటలబీమా పథకం భావ్ అంతర్ భుగ్తన్ యోజన పథకాన్ని అమలుకు తెచ్చింది. నేరుగా వరిసాగుకోసం 125 కోట్లు కేటాయించారు. అలాగే పప్పుదినుసులు, అవసరమైన విత్తనాల కొనుగోలుకు కూడా ఈ మొత్తం వినియోగిస్తారు. ఇక వరిదుబ్బులదగ్ధం కేసులకు సంబంధించి చీమా మాట్లాడుతూ ఈ సంఘటనలు దాదాపుగా 30శాతం తగ్గించామన్నారు. ఉచిత విద్యుత్ సబ్సిడీకి 9331 కోట్లు కేటాయించామని, కొత్త బడ్జెట్‌లో ఈమొత్తంకేవలం వ్యవసాయ రంగానికి మాత్రమే అమలుచేస్తామని వివరించారు. ఇక ఆరోగ్యరంగపరంగా 10.50 లక్షలమందికి ఆమ్ ఆద్మీ క్లినిక్‌లద్వారా చికిత్సలు అందించామని చెప్పారు. 26,797 కొలువులు ఇప్పటివరకూ తమ ప్రభుత్వంలో కల్పించినట్లు తెలిపారు. స్థూల దేశీయోత్పత్తిలో రాబడి లోటును 3.32శాతం, ఆర్థికలోటు 4.98శాతానికి కట్టడిచేసినట్లు చీమా వివరించారు. ప్రభుత్వ వ్యయం కింద 74,620 కోట్లరూపాయలు కేటాయించామని, గత ఏడాది బడ్జెట్‌కంటే ఈసారి ప్రభుత్వ వ్యయం 12శాతంపెరిగిందని ఆర్థిక మంత్రి అసెంబ్లీలో వివరించారు. ఇక మూలధన వ్యయం కింద 11,782 కోట్లుగా ఉందని, గత ప్రభుత్వ బడ్జెట్‌కంటే 22శాతం అధికంగా ప్రతిపాదించామన్నారు.

# బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ నివాసం, లాలూ అల్లుడి ఇళ్లలో ఇడి సోదాలు



**న్యూఢిల్లీ, మార్చి 10:** ల్యాండ్స్ ఫర్ జాబ్స్ స్కాంలో బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌కు చెందిన ఢిల్లీలోని నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) శుక్రవారం సోదాలు నిర్వహించింది. బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, ముంబయిలోని ఆయన కుటుంబానికి చెందిన పలు చోట్ల ఈ సోదాలు జరిగాయి. బీహార్ మాజీ సిఎం లాలూ ప్రసాద్‌యాదవ్ సన్నిహితుడైన ఎమ్మెల్యే అబుదోజానాకు చెందిన పాట్నాలోని ఇంట్లో కూడా ఇడి సోదాలు జరిపింది. ఇదే కేసులో ఇడి అధికారులు ఉత్తర్‌ప్రదేశ్ ఘజియాబాద్ లోని సమాజ్‌వాదీ పార్టీ నేత జితేంద్రయాదవ్ నివాసంలోనూ సోదాలు జరిపింది. జితేంద్ర లాలూయాదవ్ కుమార్తె రాగిణి భర్త అన్నది గమనార్హం. కొద్దిరోజుల క్రితం లాలూతోపాటు ఆయన భార్య రబ్రీదేవిని సిబిఐ ప్రశ్నించింది. సిబిఐ నివేదిక ఆధారంగా మనీలాండరింగ్ కేసులో ఇడి తనిఖీలు చేపట్టింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో లాలూ రైల్వేమంత్రిగా పని చేశారు. 2008..2009 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి లంచంగా లాలూ కుటుంబ సభ్యులు భూములు, ఇతర ఆస్తులను తీసుకున్నట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇదే కేసులో నిందితులపై మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉండటంతో ఇడి తనిఖీలు చేపట్టింది.

# కాంగోలోని ఓ గ్రామంపై విరుచుకుపడ్డ ఐఎస్ ఉగ్రసంస్థ, 36మంది మృతి

**గోమా, మార్చి 10:** ఆఫ్రికా దేశం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో(డిఆర్‌సి)లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన అలైడ్ డెమోక్రటిక్ ఫోర్సెస్(ఎడిఎఫ్) జరిపిన హత్యాకాండలో 36మంది పౌరులు మృతి చెందినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. నార్త్ కివు ప్రావిన్స్‌లోని ముకొండి గ్రామంలోకి కత్తులు, తుపాకులతో ప్రవేశించిన ఉగ్రవాదులు ఇళ్లకు నిప్పుపెట్టి, విధ్వంసం సృష్టించారు. స్థానిక పౌరులపై తుపాకులు, కత్తులతో దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 36మంది చనిపోగా, పలువురు గాయపడ్డారు. కొందరు మహిళలను ఉగ్రవాదులు ఎత్తుకుపోయినట్లు తెలుస్తోంది. తూర్పు కాంగోపై ఆధిపత్యం కోసం దాదాపు 120 సాయుధ ముఠాలు పని చేస్తున్నాయి. వాటిలో ఎడిఎఫ్ నార్త్ కివులో చురుగ్గా ఉంది. ఈ ఉగ్రసంస్థ గురించి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. మహిళలు, బాలికల్ని అపహరించి అత్యాచారాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

# ఇమ్రాన్ నాన్‌బెయిల్‌బుల్ వారంట్ రద్దు ప్రభుత్వసంస్థలకు సమన్లు జారీచేసిన కోర్టు



ఇస్లామాబాద్, మార్చి 10: పాకిస్థాన్‌లోని ఉన్నతన్యాయస్థానం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు జారీచేసిన నాన్‌బెలయిబుల్ అరెస్టు వారంట్‌ను సస్పెండ్‌చేసింది. ప్రభుత్వ సంస్థలపై ఇటీవల చేసిన ఆవేశ పూరిత ప్రసంగాలపై బెలూచిస్తాన్ ప్రాంతంలో ఆయనపై కేసులునమోదయ్యాయి. దీనితో న్యాయస్థానానికి హాజరుకాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఒకపౌరుడు దాఖలుచేసిన పిటిషన్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీ అయింది. ప్రభుత్వసంస్థలు, ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలపై విద్వేషపూరిత ప్రచారంచేయడంపై ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలయింది. క్వెట్టాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ జారీచేసిన ఈ ఉత్తర్వులపై పిటిఐ బెలూచిస్తాన్ హైకోర్టులో అప్పీలుచేసింది. క్వెట్టాపోలీస్‌స్టేషన్‌లో నమోదయిన ఎఫ్ఐఆర్‌ను రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జహీర్ ఉద్ దిన్ కకర్ అరెస్టు వారంట్‌ను సస్పెండ్‌చేసి విచారణను రెండువారాలపాటు వాయిదా వేసారు. అంతేకాకుండా బెలూచిస్తాన్ ఐజి, ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్; ఎస్ఎస్‌పి లీగల్, ఎస్‌హెచ్‌ఒలకు నోటీసులు జారీచేసారు. 70 ఏళ్ల ఖాన్‌ను అరెస్టుచేయాలని క్వెట్టా జ్యుడిషియల్‌మేజిస్ట్రేట్ ఆదేశించి కోర్టుకు హాజరుపరచాలని సూచించారు. గత ఏడాది ఏప్రిల్‌లో పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత ఇమ్రాన్‌ఖాన్‌పై మొత్తం 76 కేసులునమోదయ్యాయి. తోషాఖానా కేసుకు సంబంధించి జమన్‌పార్క్ నివాసంలో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వంపై తీవ్ర విమర్శలుచేసారు.

# రేప్‌కేసు నిందితుడి ఇంటిని కూల్చివేసిన పోలీస్‌సిబ్బంది!



**భోపాల్, మార్చి 10:** మధ్యప్రదేశ్‌లోని ఒక అత్యాచారంకేసునిందితుడి ఇంటిని మహిళా కానిస్టేబుళ్లు స్వయంగా బుల్‌డోజర్‌సాయంతో కూల్చివేసారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతున్న బుల్‌డోజర్‌న్యాయం ఇపుడు ఇండోర్‌కు సైతం ఎగబాకింది. అత్యాచారం అనేది ఎంతో హేయకరమైన చర్య అని పోలీసులు మంచి పనిచేసారని ఇలాంటి నిందితులకు ఇదే సరైన శిక్ష అని పేర్కొన్నారు. భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని దామోహ్‌లో ఒకమైనర్ బాలికను సామూహిక అత్యాచారంచేసినట్లు కేసు నమోదయింది. ముగ్గురు వ్యక్తులను ఈకేసులో అరెస్టుచేసారు. నాలుగో నిందితుడు కౌశల్‌కిషోర్ చౌబె పరారీలో ఉన్నాడు. ఆక్రమిత స్థలంలో ఆతడు అక్రమంగా ఇంటినినిర్మించినట్లుపోలీసులు గుర్తించారు. వెంటనే ఆ ఇంటిని బుల్‌డోజర్‌తో కూల్చివేసారు. బుల్‌డోజర్‌ను ఒక మహిళా పోలీస్ అధికారుల బృందం కొనసాగించింది. రాణే స్టేషన్ అధికారి ప్రశితా కుర్మి మాట్లాడుతూ తమ అధికారులు మంచి పనిచేసారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు చోటులేకుండా కఠిన చర్యలు ఇలాగే ఉండాలని అభిప్రాయపడింది.

# ప్రపంచదేశాల్లో 68.12 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.12 కోట్లమందికికరోనాసోకి 68.10 లక్షలమంది చనిపోయారు. మరో 40,372 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.68 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 20.21 లక్షలమంది చనిపోయారు. మరో 6485 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.49 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.14 లక్షలమంది చనిపోయారు. మరో 7555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో ఇప్పటివరకూ 21.46 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.38 లక్షలమంది చనిపోయారు. మరో 15,547 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,182 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.05 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,760 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

# రెండు మగ ఎలుకలకు ఉమ్మడి సంతానాన్ని సృష్టించిన జపాన్ శాస్త్రవేత్తలు

**టోక్యో, మార్చి 10:** జంతువుల ప్రత్యుత్పత్తి ప్రక్రియలో జపాన్ శాస్త్రవేత్తలు వినూత్న ప్రయోగాన్ని విజయవంతం చేశారు. రెండు మగ ఎలుకలకు ఉమ్మడి సంతానాన్ని సృష్టించారు. తాజా పరిశోధనను జపాన్‌లోని క్యుషు, ఒసాకా విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు నిర్వహించారు. వీరు తమ ప్రయోగం కోసం తొలుత ఓ మగ ఎలుక చర్మ కణాలను తీసుకున్నారు. ఆ చర్మ కణాలను మూలకణాలుగా మార్చారు. వాటి నుంచి వై క్రోమోజోమ్‌లను తొలగించారు. ఆ స్థానంలో ఎక్స్ క్రోమోజోమ్‌లను ప్రవేశపెట్టారు. ఆ కణాలు అండాలుగా తయారయ్యేలా చేశారు. ఆ తర్వాత ఆ అండాలను మరో ఎలుక వీర్యంతో ఫలదీకరణ జరిపించారు. ఈ విధానంలో మొత్తం 600 పిండాలు తయారయ్యాయి. వాటిని సరోగేట్ ఎలుకలో ప్రవేశపెట్టగా..అది ఏడు ఎలుకలకు జన్మనిచ్చింది. అవి ఆరోగ్యంగా ఉన్నాయి. ఈ ఎలుక పిల్లలకు జీవశాస్త్రపరంగా రెండు తండ్రి ఎలుకలు(బయోలాజికల్ ఫాదర్స్) ఉన్నట్లు లెక్క. మానవవులపైనా ఇలాంటి ప్రయోగాలు మరో పదేళ్లలో సాధ్యం కావొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

# సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ రంగాల్లో మహిళలు

## అమెరికాకంటే భారత్‌లోనే ఎక్కువ బడ్జెట్ అనంతర వెబినార్‌లోప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 10:** ఇంజనీరింగ్, సైన్స్ టెక్నాలజీ రంగాల్లో మహిళల ఎన్‌రోల్‌మెంట్ రాను రాను పెరుగుతున్నదని, అమెరికా, బ్రిటన్ ఇతర అభివృద్ధి చెందిన దేశాలకంటే భారత్‌లో వీరిశాతం పెరుగుతున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతూ ఈరంగాల్లో మహిళలు 42శాతం పెరిగారని అమెరికాకంటే భారత్‌లోనే వీరి చేరికలు పెరుగుతున్నాయని ఇదొక మంచిపరిణామంగా ఆయన చెప్పారు. మహిళాభివృద్ధితో పాటు మహిళల నేతృత్వంలో అభివృద్ధిస్థాయికి భారత్ చేరిందని మోడీ అన్నారు. ముద్రా రుణాలపై మాట్లాడుతూ 70శాతం లబ్దిదారులు ముద్రారుణాల్లో మహిళలే ఉన్నారని, వీటివల్ల వారి కుటుంబాలకు రుణభారం తగ్గడంతోపాటు వారికి ఆదాయ వనరులు పెరుగుతు న్నాయ న్నారు. స్వయం సహాయక బృందాలు వీటిలో క్రియాశీలకంగా ఉన్నారన్నారు. ఈ బృందాల్లో కూడా యూనికార్న్‌లను సృష్టించేస్థాయి ఉందని ఆయన అన్నారు. నారిశక్తి ఇపుడు కీలకపాత్ర పోషిస్తోందని, విభిన్నరంగాల్లో మహిళలు అద్వితీయంగా రాణిస్తున్నారన్నారు. ప్రనతి రంగంలోను మహిళల ప్రమేయం భారత్‌లోపెరిగిందని, భారత ప్రగతి, అభివృద్ధి వేగవంతం చేయడంలో మహిళలు కూడా ఇపుడు అగ్రశ్రేణిపాత్ర పోషిస్తున్నారన్నారు. జి20 సదస్సులో కూడా మహిళాధారిత అభివృద్ధికూడా ఒక చర్చనీయాంశం అవుతున్నదని అన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ ఈదిశగానే ముందుకు పోతున్నదని, ఇపుడు ప్రపంచ వేదికలపైకి ఈ అంశాన్ని తీసుకువస్తున్నదన్నారు. జి20 సదస్సులో మహిళల ఆధారిత అభివృద్ధి అన్న అంశంపైనా ఒక చర్చ నిర్వహించనున్నట్లు అజెండాలో కూడా చేరిందని ప్రధానిపేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 440, మృతి ముగ్గురు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,89,512

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 440 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,512కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,439 మంది కోలుకోగా 3294 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,779కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,129కి చేరగా, 79,89,286 మంది వరకు కోలుకున్నారు. 1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,358కి చేరింది. అందులో 67,58,303మంది కోలుకున్నారు.

# మంటల్లో చిక్కుకున్న బస్సు, కండక్టర్ మృతి



**బెంగళూరు, మార్చి 10:** బస్టాప్ వద్ద పార్క్ చేసి ఉన్న ఓ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో బస్సులో కండక్టర్ నిద్రించగా, బస్టాప్‌లోని రెస్ట్‌రూంలో డ్రైవర్ నిద్రించడానికి వెళ్లాడు. దీంతో కండక్టర్ ఈ ప్రమాదం బారినపడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ ఘటన బెంగళూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బెంగళూరులోని లింగధీరహల్లిలో బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (బిఎంటిసి) బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సులో అగ్నిప్రమాదం జరిగింది. బిఎంటిసి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అదే సమయంలో ఆ బస్సులో కండక్టర్ నిద్రపోతు న్నాడు. దీంతో అతను మంటల్లో చిక్కుకుని 80శాతం కాలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే బస్సు డ్రైవర్ ప్రకాశ్ ఆ సమయంలో బస్టాప్‌లోని రెస్ట్ రూంలో నిద్ర పోవడంతో అతను సురక్షితంగా ఉన్నాడు. అర్థరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్‌టిసి డిసిపి పేర్కొన్నారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు అధికారులు.

# జర్మనీలో కాల్పులు, 8మంది మృతి బైబిల్ పఠనం జరుగుతుండగా ఘటన



**హాంబర్గ్, మార్చి 10:** జర్మనీలోని హంబర్గ్ నగరంలో కాల్పులు కలకలం సృష్టించాయి. జెహోవా విట్‌నెస్ సెంటర్‌లో జరిగిన కాల్పుల ఘటనలో 8మంది చనిపోగా, పలువురు గాయపడ్డారని శుక్రవారం స్థానిక పోలీసులు వెల్లడించారు. గురువారం రాత్రి 9 గంటలకు ఈ కాల్పుల ఘటన జరిగిందని వారు తెలిపారు. మృతుల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు కూడా ఉన్నాడు. విట్‌నెస్ సెంటర్‌లో దుండగుడు కాల్పులు జరుగుతుండగా.. అప్రమత్తమైన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు స్థానిక ప్రజలు బయటకు రాకుండా అలారం మ్రోగించారు. అందరూ ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ఈ కాల్పుల వెనుక దుండగుడి ఉద్దేశమేమిటన్నది తెలియదని స్థానిక అధికారి తెలిపారు. ప్రతివారం విట్‌నెస్ సెంటర్‌లో నిర్వహించే బైబిల్ పఠనానికి హాజరు కావడంలో భాగంగా జనం అక్కడికి చేరుకున్న సమయంలో ఈ కాల్పుల ఘటన జరిగింది. క్రిస్టియన్ మతానికి చెందిన జెహోవా విట్‌నెస్ సెంటర్‌కు చెందినవారు అహింస గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం సాగిస్తారు. జర్మనీలో ఈ మతానికి చెందినవారు 1,75,000మంది ఉన్నారు. హాంబర్గ్‌లో వీరి సంఖ్య 3800 అని స్థానిక మీడియా పేర్కొంది.

# పుల్వామా అమర జవాన్ల భార్యల అరెస్ట్



**జైపూర్, మార్చి 10:** పుల్వామా ఉగ్ర దాడిలో మరణించిన అమరవీర జవాన్‌ల భార్యలను రాజస్థాన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలు డిమాండ్లతో ముగ్గురు సిఆర్‌పిఎఫ్ జవాన్ల భార్యలు జైపూర్‌లోని సచిన్ పైలట్ ఇంటి ఎదుట అమరణ దీక్ష చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం దీక్షను భగ్నం చేసి, స్థానిక స్టేషన్‌కు తరలించారు పోలీసులు. కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ నివాసం ఎదుట ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఈ ముగ్గురు మహిళలు నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ క్రమంలో సచిన్ పైలట్ ఆ ముగ్గురితో మాట్లాడినా కూడా స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారు. దీంతో తమ దీక్షను అమరణ దీక్షగా మార్చుకున్నారు వాళ్లు. అయితే శుక్రవారం ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి స్థానిక పిఎస్‌కు తరలించారు. అరెస్ట్ క్రమంలో పోలీసులు ఆ మహిళలతో దురుసుగా ప్రవర్తించగా, సచిన్ పైలట్ పోలీసుల తీరును తప్పుబట్టారు. మరోవైపు ఈ ఉదంతంపై జాతీయ మహిళా కమిషన్ మండిపడింది. వితంతువులపై భౌతిక దాడి జరిగిందంటూ రాజస్థాన్ డిజిపి లేఖ రాసి, ఘటనపై వివరణ కోరింది. అయితే రాత పూర్వకంగా స్పష్టమైన హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తామని చెబుతూ, దీక్షను కొనసాగించారు వాళ్లు. మరోవైపు బిజెపి ఈ పరిణామాల ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతోంది. అయితే దీనిని రాజకీయం చేయడం సరికాదని అంటున్నారు సిఎం గెహ్లాట్. జమ్మూ కశ్మీర్ పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14వ తేదీన శ్రీనగర్ జాతీయ రహదారిపై పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది కాన్వాయ్ మీద ఆత్మాహుతి దాడికి ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో 40మంది జవాన్లు అమరులు కాగా, దేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

# ఆపరేషన్ 'అనంత' వలలో కేరళ ముఠా

## - రూ.1.89 కోట్ల నగదు స్వాధీనం

## - అనంతపురం జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప వెల్లడి

**అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో** ఇటీవల కాలంలో మధ్యప్రదేశ్‌కు చెందిన తుపాకుల ముఠాలు, బెంగుళూరు రైడీషీటర్ల అరాచకాలు/అక్రమాల గుట్టు రట్టు తర్వాత నైజీరియన్ డ్రగ్స్ ముఠా ఆగడాలు పసిగట్టాక నటోరియస్ శ్రీధరన్ గ్యాంగుపై ఆపరేషన్ అనంత చేపట్టి చాకచక్యంగా హవాలా సొమ్మును దోపిడి చేసిన కేరళ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి నుంచి రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, 5 మొబైల్స్, 13 నెంబరు ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లాఎ స్పీ డాక్టర్ కె.పక్కీరప్ప వెల్లడించారు.

**అరెస్టు చేసిన ముఠా సభ్యుల వివరాలు :**
కొలపురంబిల్ నిషాద్ (40) ఆలువ వెస్ట్ గ్రామం, ఎర్నాకులం జిల్లా, కేరళ రాష్ట్రం, జాక్సన్ ఫిలిప్ (29) చెంగానచేరి కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రం, కన్నన్ రియాగు (25) వేలం కులంగర, హరిపాడు పోస్టు, అలప్పుజా జిల్లా కేరళ రాష్ట్రం, ఒతవాత్ షమీమ్(38) కేజాల్‌పోస్టు, వడకర గ్రామం కాలికట్ జిల్లా కేరళ రాష్ట్రం.

హవలా దోపిడిలో పేరు మోసిన కేరళ శ్రీధరన్ ఆధ్వర్యంలోపలు గ్యాంగులు ఈ తరహా దోపిడిలు చేస్తున్నట్లు అనంతపురం పోలీసులకు సమాచారం, కేరళ శ్రీధరన్ ముఠా సభ్యులను పట్టుకోవడంలో అనంత పోలీసులు సేవలు శ్లాఘనీయం, 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వందలాది సిసి కెమెరాలను పరిశీలించిన అనంత పోలీసులు 40 టోల్ గేట్ల నుంచి వేలాది హవాలా నెంబర్ ప్లేట్లు, వాహనాల రాకపోకలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. 5 రాష్ట్రాలలో 25 పోలీసు బృందాలు సంచరించి సమాచారం రాబట్టిన అనంత పోలీసులు జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లా ఎస్పీ డాపక్కీరప్ప కాగినెల్లి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, డిఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, ఎస్.మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో 100 మ ందికిపైగా ఆపరేషన్‌లో పాల్గొన్నారు. రాప్తాడు పోలీసు స్టేషన్ పరిధిలో గత నెల 23న జరిగిన దారి దోపిడి ఈ ముఠానే పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. హవాలా సొమ్ము ఇంకా రికవరీ కావాల్సి ఉంది. (సిఆర్ నెం.49/2023 యు/ఎస్ 363, 395 ఐపిసి అండ్ సిఆర్ నెం.58/2023 యు/ఎస్ 395 ఐపిసి ఆఫ్ రాప్తాడు పిఎస్) హవాలా దోపిడి ముఠాల నేతలను అరెస్టు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. కేరళ శ్రీధర్ ముఠా ఆగడాలపై మరింత నిఘా పెట్టి ఆపరేషన్ కొనసాగింపు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హవాలా సొమ్మును కార్ (కెఎ 02 ఎంపి 6658)లో తరలిస్తున్న భరత్, రామచంద్రలను అదుపులోకి తీసుకుని హవాలా సొమ్ము మూలాల గురించి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హవాలా డబ్బు దోపిడిల ఘటనల్లో పేరు మోసిన నటోరియన్ కేరళ శ్రీధర్ ముఠా సభ్యులను పట్టుకుని



అరెస్టు అయిన వారిని, స్వాధీనం చేసుకున్న నెంబర్‌ప్లేట్లను చూపుతున్న జిల్లా ఎస్పీ, పక్కన డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది

భారీగా రూ.1.89 కోట్ల నగదు, 2 కార్లు, తదితరాలు స్వాధీనం చేసుకున్న అనంత పోలీసులను రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆపరేషన్‌లో పోలీసులకు సహకరించిన తమిళనాడు, కర్ణాటక పోలీసులకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి, ప్రస్తుతం రికవరీ చేసిన ఈ హవాలా డబ్బును తదుపరి చర్యల్లో భాగంగా ఇనఖం ట్యాక్స్ శాఖకు పంపనున్నాట్లు తెలిపారు.

**పోలీసు అధికారులు, సిబ్బందికి రివార్డులు :**
అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం సిసిఎస్ డిఎస్పీ ఎస్.మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సిఐ మోహన్, అనంతపురం నాల్గవ పట్టణం సిఐ జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం సిఐ టౌన్ తేజోమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ సిఐ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, అనంతపురం మూడవ పట్టణం కత్తి శ్రీనివాసులు, పామిడి సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డిలకు రివార్డులను ప్రకటించారు.
సబ్ ఇన్స్‌పెక్టర్లు : రాప్తాడు ఆంజినేయులు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐ
రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం వన్‌టౌన్‌ఎస్ఐ జయపాల్‌రెడ్డి, అనంతపురం రూరల్ ఎస్సై నభిరసూల్, అనంతపురం 3 టౌన్ ఎస్ః వలి బాషా, కళ్యాణదుర్గం రూరల్ ఎస్సై సుధాకర్, శెట్టూరు ఎస్సై యువరాజ్, కణేకల్లు ఎస్సై దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శివ, ముదిగుబ్బ ఎస్సై హేమంత్‌కుమార్, బత్తలపల్లి ఎస్సై వెంకట శ్రీహర్షవర్ధన్, పెద్దవడుగూరు ఎస్సై ఎం.రాజశేఖర్‌రెడ్డి, గుత్తి ఎస్సై వెంకటరామిరెడ్డి, ఆత్మకూరు ఎస్సై రంగడు యాదవ్, స్పెషల్ పార్టీ, టెక్నికల్ విభాగం బృంద సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# తిరుపతమ్మవారి మొక్కుబడికి వెళ్లిన టిడిపి ప్రభ బండ్లపై వైఎస్సార్సీ దాడులు

## – టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 10, ప్రభాతవార్త :** పెనుగంచిప్రోలు గోపయ్య సమేత శ్రీతిరుపతమ్మతల్లి వారి చిన తిరునాళ్ళకు వెళ్ళిన తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రభబండ్లపై వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు దాడులుచేసి ప్రభలను, ట్రాక్టర్‌ను ధ్వంసం చేయబూనటం దుర్మార్గచర్య అని పోలీసులు స క్రమంగా విధులు నిర్వహించటం లేదనేందుకు ఈసంఘటన ఒక ఉదాహరణ అని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలుకు వెళ్ళిన రాజగోపాల్ అనిగండ్లపాడు గ్రామానికి చేరుకుని దాడిలో ధ్వంసమైన వాటిని పరిశీలించారు. అమ్మవారి పసుపు కుంకుమల బండ్లతోపాటు గురువారం సాయంత్రం టిడిపి తరపున వెళ్ళిన వల్లంశెట్టి నాగకృష్ణ ప్రభ బండి అనిగండ్లపాడు గ్రామం వచ్చే క్రమంలో మునేటి వంతెన వద్ద వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు అడ్డంతిరిగి ట్రాక్టర్‌పైకి వచ్చి దాడిచేశారని ఆరోపించారు. వాహనంలో మహిళలు ఉన్నారనే సోయి కూడా లేకుండా మహిళలను దుర్భాషలాడుతూ ట్రాక్టర్‌తోపాటు ట్రాక్టర్‌కు కట్టిన ప్రభును ధ్వంసం చేశారన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఇలా బరితెగించటం దుర్మార్గచర్య అని, పోలీసులు వెంటనే దాడిచేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కాగా కార్యక్రమంలో రాజగోపాల్‌తోపాటు అత్తులూరి అచ్చుతరావు, తొట్టెంపూడి మురళి, పొందూరు సుధాకర్, పొందూరు చంద్రశేఖర్, పున్నం గోపిమనోహర్, తోట గోపి తదితరులు పాల్గొన్నారు.

### తిరునాళ్ళలో విచ్చలవిడిగా జూదాలు.. పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ మీడియాకు ప్రకటనలు జారీచేసే పోలీసులు శ్రీతిరుపతమ్మతల్లి చిన తిరునాళ్ళలో అసాంఘికంగా, నిర్భయంగా కొనసాగిన జూదాలపై ఎందుకో కనికరం ప్రదర్శించారనేది పెద్ద ప్రశ్నగా మారింది. అమ్మవారి ఆలయ సమీపం, పరిసర ప్రాంతాల్లో జూదాలకు ఏర్పాట్లుచేసి లక్షలాది రూపాయలు జూదాల్లో ఒడ్డుతుంటే ఒక్క పోలీసుకూడా అక్కడకు వచ్చిన జాడలేదు. ఒకరోజు ముందు విజయవాడ


పెనుగంచిప్రోలులో టిడిపి వారికి చెందిన ప్రభబండ్లపై వైసిపి కార్యకర్తల దాడిలో ధ్వంసమైన వాటిని పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

సిటీ కమిషనరేట్ కమిషనర్ క్రాంతిరాణా టాటా పెనుగంచిప్రోలు విచ్చేసి తిరునాళ్ళ నిర్వహణ తీరుతెన్నులు,
బందోబస్తు అంశాలను పరిశీలించి పలుసూచనలిచ్చి వెళ్ళారు. అయినా జూదాలు అడ్డుఅదుపులేకుండా యధేచ్ఛగా జరుగటం, పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంతో వ్యవహరించటం దారుణమంటూ భక్తులు విచారం వ్యక్తంచేశారు.
జూదక్రీడలను నియంత్రించలేని అశక్తతలో పోలీసులున్నారంటూ విమర్శలొచ్చాయి. సంక్రాంతి సంబరాల్లో జరిగిన విచ్చలవిడి జూదాల మాదిరిగానే తిరుపతమ్మతల్లి తిరునాళ్ళలో కూడా భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగటంపట్ల ప్రభుత్వానికి వచ్చే అపఖ్యాతి గురించి పాలకులు సైతం గణనలోకి తీసుకోకపోవటం గమనార్హం అంటూ పలువురు విద్యావంతులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

# టంగుటూరులో అక్రమ గంజాయి రవాణా గ్యాంగ్‌ను గుట్టురట్టు చేసిన పోలీసులు

## - రూ.16.50లక్షలు విలువ కలిగిన 110 కేజీల గంజాయి స్వాధీనం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** పకాశం జిల్లా టంగుటూరులో గురువారం సాయంత్రం పోలీసు అధికారులకు వచ్చిన సమాచారం మేరకు కొండపి రోడ్డులో మహేంద్ర బొల్లోరా కారులో సంచరిస్తున్న 9మంది గంజాయి ముఠాను, మరో ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకుని వారిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై ఎస్‌కే ఖాదర్‌భాషా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రా, ఒరిస్సా ఏజన్సీ నుంచి తమిళనాడు, కేరళవైపుకు తీసుకెళు _న్న 110 కేజీల అక్రమ గంజాయిని, రెండు వాహనాలను తరలిస్తున్నందున.. రెండు వాహనాలను సీజ్ చేసి వాహనాల్లో ఉన్న కంద్రపు నాయుడు (విశాఖ పట్నం), కే.దినకర్(తమిళనాడు), సులేమాన్ సికందర్ (కేరళ), దిలీప్(కేరళ), ఉసు మాన్‌ఆలిరియాజ్(తమిళనాడు), ముప్పరాజు వెంకన్న(అనకర్లపూడి)లను అదుపులోకి తీసుకుని వారు అక్రమంగా తరలిస్తున్న గంజాయిను పట్టుకుని వారిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు పర్యవేక్షణలో సింగరాయకొండ సీఐ రంగనాథ్, టంగుటూరు ఎస్సై ఎస్‌కే



ఖాదర్‌భాషా, టంగుటూరు, జరుగుమల్లి, సింగరాయకొండ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో వీరిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వారిని ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు.

# ఓయో వ్యవస్థాపకుడు రితేశ్ తండ్రి మృతి

## 20వ అంతస్తు నుంచి కిందపడి మరణం

**గురుగ్రామ్, మార్చి 10:** ఓయో వ్యవస్థాపకుడు రితేశ్ తండ్రి రమేశ్ అగర్వాల్ మృతి చెందారు. గురుగ్రామ్‌లో రితేష్ కుటుంబం నివాసముంటున్న భవనం 20వ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ జారిపడటంతో రమేశ్ మృతి చెందారు. రితేశ్ వివాహం జరిగిన మూడు రోజులకే వారి ఇంట ఈ విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు ఈ ఘటన జరిగినట్లు చెబుతున్నారు. బాల్కనీ నుంచి రమేశ్ పడిపోయిన సమయంలో వారి ఇంట్లో రమేశ్ భార్య, రితేశ్, కొత్తగా ఇంటికి వచ్చిన ఆయన భార్య ఉన్నారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ ఘటనపై కుటుంబసభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఎలాంటి సూసైడ్ నోటు కూడా లభించలేదని పోలీసులు తెలిపారు. తన తండ్రి మరణం తమకు తీరని లోటని, ఈ విషాద సమయంలో తమ కుటుంబానికి కాస్త వ్యక్తిగత స్వేచ్ఛ ఇవ్వాలని రితేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7న రితేశ్ వివాహం ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగింది. ఈ వివాహానికి జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంక్ వ్యవస్థాపకుడు మసయోషి సన్, పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మ, ఫ్లిప్‌కార్ట్ సిఇఒ కల్యాణ్ కృష్ణమూర్తిలాంటి కార్పొరేట్ ప్రముఖులు హాజరయ్యారు.

# వివేకా హత్య ఆస్తులకోసమే

## సిబిఐ విచారణ సవ్యంగా సాగడం లేదు: ఎంపి అవినాశ్‌రెడ్డి

## నాలుగున్నర గంటలపాటు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, మార్చి 10. ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ మూడవసారి జరిగింది. ఈ కేసులో అనుమానితుడుగా చెబుతున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి అవినాష్ రెడ్డిని ఇప్పటి వరకు రెండుసార్లు విచారించిన హైదరాబాద్ సిబిఐ అధికారులు తాజాగా శుక్రవారం నాడు నాలుగున్నర గంటల పాటు విచారించి భిన్న అంశాలపై ప్రశ్నించారు. కాగా విచారణ అనంతరం బయట మీడియాతో మాట్లాడిన అవినాష్ రెడ్డి వివేకా హ త్య కేసుకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేవలం ఆస్తు కోసమే జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇందులో తనను ఇరికించేందుకు కుట్ర జ రుగుతోందని ఆయన ఆరోపించారు.

వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ ఊపందుకుంది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హై దరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఈ ఏడాది జనవరి నెల 28వ తేదీన మొదటి సారి, ఫిబ్రవరి నెల 24వ తేదీన రెండసారి అవినాష్‌ను విచారించిన సిబిఐ తాజాగా మరోసారి విచారణ చేయడం సంచలనం రేపింది. కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో వచ్చిన అవినాష్ రెడ్డిని మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు సిబిఐ అధికారులు విచారించారు. అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం విచారించింది. ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. సిబిఐ అధికారుల విచారణలో వివేకా హత్యలో అప్పట్లో వెలుగు చూసిన వివరాల ఆధారంగా అవినాష్ రెడ్డి ని ప్రశ్నలు సంధించారని సమాచారం. ముఖ్యంగా హత్య సమయంలో జరిగిన కొన్ని ఘటనలపై ఆయనను పలుమార్లు ప్రశ్నించారని తెలిసింది. కాగా అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో అన్ని అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగడం లేదని, వాస్తవాల ఆధారంగా కాకుండా వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని సాగుతున్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఈ కేసులో తనను లక్ష్యంగా చేసుకుని సిబిఐ అధికారులు విచారణ చేస్తు న్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఇందులో పెద్ద కుట్ర వున్నట్లు తనకు అనిపిస్తోందని ఆయన వెల్లడించారు, వివేకా హత్య ముమ్మాటికీ ఆస్తుల కోసమే జరిగిందని తాను మరోసారి స్పష్టం చేస్తున్నానని, ఇందులో ఏమాత్రం అనుమానం లేదని ఆయన తెలిపారు. వివేకా హత్య జరిగిన రోజున మార్చ్యూరీ వద్ద తాను మీడియాతో మాట్లాడానని, ఆ తరువాత రెండు రోజులకు మళ్లీ మాట్లాడానని, అప్పుడు ఏం మాట్లాడానో ఇప్పుడు అదే మాట్లాడుతున్నానని, ఎలాంటి కొత్త విషయాలు, మార్పులు, చేర్పులు లేవని ఆయన వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మీడియాలో వస్తున్న వార్తల వల్ల విచారణ పక్కదారి పడుతోందని ఆయన తెలిపారు. వివేకా హత్య తరువాత తనకు ఫోన్ వస్తే తాను బాధ్యత కలిగిన ఎంపిగా వెంటనే ఘటనా స్థలికి వెళ్లానని, ఇందులో తనకు ఎలాంటి దురుద్దేశం లేదని, అయితే తనపై కొన్ని మీడియా సంస్థలు కావాలనే ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కేసు విచారణకు భయపడి తాను ఎక్కడికి వెళ్లనని, ఇక్కడే వుంటానని ఆయన తెలిపారు. సిబిఐ విచారణ సందర్భంగా న్యాయవాదుల సమక్షంలో ఆడియో, వీడియోల తో రికార్డింగ్ చేయాలని తాను కోరగా అందుకు అధికారులు అంగీకరించలేదని అవినాష్ రెడ్డి చెప్పారు. తనను మరోసారి విచారణకు రావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు కోరారని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల అన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే త ప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం నాయకులు గూగుల్ టేక వుట్ అని అంటున్నారని, ఇందులో ఏముందనేది కాలమే చెబు తుందని, గూగుల్ టేకవుటా...? టిడిపి టేకవుటా...? అనేది చూడాల్సి వుందని ఆయన అన్నారు. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కేసులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను విచారణకు పిలువలేదు. ఈ విచారణ హైదరాబాద్ సిబిఐకి బదిలీ అయిన తరువాత నెలన్నర వ్యవధిలో మూడుసార్లు ఆయన్ను విచారించారు. మరోవైపు అవినాష్ రెడ్డి విచారణ సందర్భంగా వైకాపా కా ర్యకర్తలు సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసులను మోహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మోహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

# సిసోడియాకు మరో వారం రోజులు ఇడి కస్టడీ

- రిమాండు రిపోర్టులో కవిత పేరు మరోసారి ప్రస్తావన
- దక్షిణాది గ్రూప్ వ్యవహారాలన్నీ

ఎమ్మెల్సీ కవితకు తెలిసే జరిగిందని ఇడి వెల్లడి

**హైదరాబాద్, మార్చి 10. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో శుక్రవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ అరెస్టు చేసిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరో వారం రోజుల పాటు ఈడీ కస్టడీ విధిస్తూ ఆదేశాలు జారీ చేసి ంది. ఇదే సమయంలో ఇప్పటి వరకు సిసోడియా విచారణకు సంబంధించి ఈడీ అధికారులు కోర్టుకు శుక్రవారం నాడు సమర్పించిన రిమాండు రిపోర్టులో పలు కీలక విషయాలు వెల్ల డించడంతో పాటు ఈ మొత్తం స్కాంలో కవిత పేరును పలుమార్లు ప్రస్తావించారు. గత నెల 26వ తేదీన సిసోడియాను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఆయనను ఐదు రోజుల పాటు కస్టడీలో వుంచుకుని విచారణ చేశాక తీహార్ జైలుకు తరలించడం విదితమే. తిరిగి మరో కేసులో గురువారం నాడు ఈడీ మళ్లీ అరెస్టు చేసి శుక్రవారం నాడు రౌస్ అవె న్యూ కోర్టులో హాజరు పరిచి తాజా కేసులో సిసోడియాను మరింతగా విచారించేందుకు వారం రోజుల కస్టడీ కోర గా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీని తరువాత ఈడీ అధి కారులు సిసోడియాను తమ అదుపు లోకి తీసుకుని ఈడీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా లిక్కర్ స్కాంలో సిసోడియాను రెండవ సారి అరెస్టుకు దారితీసిన పరిస్థితులను ఈడీ అధికారులు కోర్టుకు వివరించడంతో పాటు దీనికి సంబంధించిన రిమాండు రిపోర్టును రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించారు. ఈ రిపోర్టులో ఈడీ అనేక విషయాలను కోర్టుకు వివ రించింది. లిక్కర్ స్కాంలో దక్షిణాది గ్రూప్‌కు సంబంధించిన వ్యవహారం అంతా హైదరాబాద్ కేంద్రంగానే సాగిందని అందులో ఈడీ వివరించింది. హైదరాబాద్‌లోని హోటల్ కోహినూర్‌లో ఈ గ్రూప్‌కు సంబంధించిన సమావేశం జరిగిందని ఈడీ వెల్లడించింది. ఈ సమావేశం ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తెలంగాణ ఎంఎల్‌సి కవిత ఆధ్వర్యంలోనే సాగి ందని ఈడీ తెలిపింది. లిక్కర్ స్కాంలో 65 శాతం వాటాను ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అరుణ్ రామచంద్ర పిళ్లై, సమీర్ మహేంద్రులకు దక్కగా కవితకు 33 శాతం వాటా దక్కిందని ఈడీ తన రిమాండు రిపోర్టులో వెల్లడించిం ది. ఈ స్కాంలో దక్షిణాది గ్రూపు నుంచి వంద కోట్ల రూపాయలు ఆప్ నేతలకు దక్కిందని, ఈ నిధులను ఆ పార్టీ నాయకులు గోవా అసెంబ్లీ ఎన్నికలకు వాడారని ఈడీ వెల్లడించింది. ఆప్ నేతల తరపున విజయ్ నాయర్ లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. కాగా తమ పార్టీకి దక్షిణాది గ్రూప్ వంద కోట్ల రూపాయలు ముడుపులు ఇచ్చినందకుగానూ ఢిల్లీలో 30 శాతం మద్యం వ్యాపారం వీరికి ఆప్ నేతలు అప్పగించారని ఈడీ పేర్కొంది. ఈ మొత్తం వ్యవహార ంలో కవితతో పాటు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, అప్పటి డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా తరపున ఆప్ పార్టీ కీలకనేత విజయ్ నాయర్ అన్నింటిని దగ్గరగా వుండి చూసుకున్నా డని ఈడీ పేర్కొంది. ఢిల్లీ అబ్కారీ పాలసీలోని కీలక అంశాలను సర్కారు ఆమోదించడానికి రెండు రోజుల ముందే కవిత వద్దకు చేరిందని. దీనిని గోరంట్ల బుచ్చిబాబు అందించాడని ఈ డీ పేర్కొంది. ఇండో స్పిరిట్ కంపెనీకి ఎల్ 1 లైసెన్స్‌ను ఇప్పించడంలో మనీష్ సిసోడియా కీలక పాత్ర వహించడాని, ఈ కంపెనీకి అర్హత లేకున్నా ఎల్ 1 లైసెన్స్ జెడ్ స్పీడ్‌తో మంజూ రయ్యిందని దీని వెనుక కూడా కవిత హస్తం వుందని ఈడీ వెల్లడించింది.

### అరుణ్ రామచంద్ర పిళ్లై రిమాండు రిపోర్టులో మరిన్ని విషయాలు వెల్లడి

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలోనే అరెస్టయిన హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైకి సంబంధించి ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో సమర్పించిన రిమాండు రిపోర్టులో మరిన్ని విషయాలను వెల్లడిం చారు. పిళ్లై అరెస్టు, విచారణలో వెలుగుచూసిన వివరాలకు సంబంధించి ఈడీ అధికారులు 17 పేజీలతో రిమాండు నివేదిక కోర్టుకు సమర్పించారు. ఈ స్కాంలో తెలంగాణ ఎంఎల్‌సి కవితకు లబ్ది చేకూర్చేందుకు పిళ్లై పనిచేశాడని ఈడీ పేర్కొంది. ఇందుకోసం అతను అన్నీ తానై వ్యవహరించాడని ఇందులో వుంది. సౌత్ గ్రూప్‌ను పిళ్లై దగ్గరుండి నడిపించాడని, ఈ గ్రూప్‌లో కవిత వున్నందునే అతను చురుకుగా పనిచేశాడని ఈడీ తన నివేదికలో పేర్కొంది. ఇదే గ్రూప్‌లో అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు వున్నట్లు ఈడీ వెల్లడించింది.

### బుచ్చిబాబుకు సిబిఐ కోర్టు బెయిలు ఇచ్చినా రెండు వారాల కస్టడీ ఇచ్చిన ఈడీ కోర్టు

మరోవైపు ఇదే కేసులో అరెస్టయిన హైదరాబాద్ వాసి గోరంట్ల బుచ్చిబాబుకు సిబిఐ కోర్టు బెయిలు మంజూరు చేసినా, ఇతన్ని తాము ఇంకా విచారించాల్సి వుందని ఈడీ అధికారులు చెప్పడంతో ఈడీ కోర్టు రెండు వారాల జూడిషియల్ కస్టడీ విధించింది. ఈ కేసులో బుచ్చిబాబు ఇచ్చే సమాచారం తమకు కీలకంగా మారనుందని ఈడీ ఈ సందర్భంగా కోర్టుకు తెలిపింది.

# తుదిమెరుగులు దిద్దుకుంటున్న కొత్త సచివాలయం

## పరిశీలించి సంతోషం వ్యక్తం చేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 10:** నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న నూతన సచివాలయం పనులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. తుదిమెరుగులు దిద్దుకుంటూ ప్రారంభానికి సిద్దమవుతున్న నూతన సచివాలయాన్ని చూసి సిఎం కెసిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం,తెలంగాణ అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని కెసిఆర్ పరిశీలించారు. చివరి దశకు చేరుకున్న ఎలివేషన్ పనులను, ఫౌంటేన్,గ్రీన్‌లాన్,టూంబ్ నిర్మాణం దానికి తుది దశలో అమరుస్తున్న స్టోన్ డిజైన్ వర్కు తదితర పనుల పురోగతిని పరిశీలించారు. సెక్రటేరియట్ ప్రధాన ద్వారం అత్యంత విశాలంగా నిర్మించిన తీరును,భోపాల్ నుంచి ప్రత్యేకంగా వుడ్ కార్వింగ్ చేసి తెప్పించి అమర్చిన ద్వారాన్ని పరిశీలించిన సిఎం సంతృప్తిని వ్యక్తం చేశారు.

### ఆహ్లాదకరణ వాతావరణాన్ని చూసి సిఎం ఆనందం

అనంతరం సిఎం చాంబర్ వుండే ఆరో అంతస్తుకు కెసిఆర్ చేరుకున్నారు. సిఎం చాంబర్‌లో ఏర్పాటు చేసిన టేబుల్స్,కుర్చీలు తదితర ఫర్నీచర్‌ను సిఎం పరిశీలించారు. గత పర్యటన సందర్భంగా కెసిఆర్ చేసిన సూచనల మేరకు వాల్ క్లాడింగ్, డెకరేషన్ తదితర తుది మెరుగులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెల్లని రంగుతో కూడిన గోల్డ్ కలర్ పట్టీలతో తీర్చిదిద్దిన గోడలు,గోడల రంగుతో సరిపోయే విధంగా వేసిన మార్బుల్ ఫ్లోరింగ్,విశాలమైన కారిడార్లు,అంతే అందంగా తీర్చిదిద్దన ఛాంబర్ల ద్వారాల పనితీరును పరిశీలించి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని,అధికారులను,వర్క్ ఏజెన్సీ అధికారులను సిఎం అభినందించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత అక్కడ చోట చేసుకున్న గాలి వెలుతురుతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని గమనించి సిఎం ఆనందం వ్యక్తం చేశారు.

### అన్ని ఛాంబర్లను పనరిశీలించిన కెసిఆర్

సిఎం ఛాంబర్‌లోని సమావేశ మందిరాన్ని కెసిఆర్ పరిశీలించారు. సిఎంవో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన చాంబర్లను,అందులో అమరుస్తున్న ఫర్నీచర్‌ను తిలకించారు. ఏర్పాట్లన్నీ సిబ్బంది పనికి అనుకూలంగా వుండే విధంగా వున్నాయా లేవా అని ఆరా తీశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చాంబర్‌ను,వారి సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన కార్యాలయాలను, కాన్ఫరెన్స్ హాల్‌ను,సందర్శకుల కోసం వేచివుండే గదులను అందులోని సౌకర్యాలను సిఎం పరిశీలించారు. సమావేశాలు సహా, డైనింగ్ తదితర అవసరాల కోసం మల్టిపుల్‌గా ఉపయోగించుకోవడానికి ఏర్పాటు చేసిన విశాలవంతమైన హాల్‌ను సిఎం పరిశీలించారు. నలుమూలలా కలియ తిరిగిన సిఎం కెసిఆర్ సిఎం కార్యదర్శులు, ఇతర సిబ్బంది కార్యాలయాలను పరిశీలించారు. మంత్రులకు కేటాయించిన శాఖలు అన్నీ ఒక దగ్గర వుండే విధంగా చర్యలు తీసుకోవాలని కెసిఆర్ సూచించారు. ఆ మంత్రికి చెందిన అన్ని శాఖల సిబ్బంది ఒకే చోట వుంటే బాగుంటుందని సిఎం అన్నారు. ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్యను అనుకూలంగా కార్యాలయాలు ఉండాలని కెసిఆర్ అధికారులకు సూచించారు.

# విచ్చలవిడిగా ఇసుక మైనింగ్

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట, మార్చి10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుకమాఫియా రెచ్చిపోతుందని ఇసుక మాఫియా వ్యాపారాలకు అండగా ఉండటానికి మంత్రులకు, ఎమ్మెల్యేలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వేచ్ఛ ఇచ్చినట్లు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో గ్రానైట్ క్వారీలు ఎక్కువగా ఉన్నాయని, ఒక్కొక్క గ్రానైట్ లారీ ఫ్యాక్టరీ నుండి వెళ్లిపోవటానికి రూ60వేల నుండి 70వేలు వట్టవలసి ఉండగా వ్యాపారులు మైనింగ్ మాఫియాగా ఎర్పడి ఒక్కో లారీకి 30వేల చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి దాచుకోండి దోచుకోండి అనే చందంగా మారి ప్రజా ప్రతినిధులకు మైనింగ్ మాఫియా చేసుకొనేందుకు వరాలు ప్రకటించారన్నారు. అక్రమ వ్యాపారాలను కట్టడి చేయలవలసిన విజిలెన్స్, ఇంటిలిజెన్స్, ఎస్ఈబి అధికారులు మొద్దు నిద్ర నటిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వానికి పన్ను కట్టకుండా గ్రానైట్ లారీలు రాష్ట్రం దాటి వెళుతున్నాయన్నారు. మీరు ఎవరైనా వస్తే నిరూపించేందుకు నేను సిద్దంగా ఉన్నానని ప్రత్తిపాటి విలేకరులను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్మో హన్‌రెడ్డి సంబందిత శాఖల ద్వారా సమాచారం తీసుకొని వెంటనే మైనింగ్, గ్రానైట్, ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సి ఎన్నికలలో గెలవలేమని గ్రాడ్యుయేట్ ఓటర్ల లిస్టులో అవకతవకలు జరిపారని ప్రత్తిపాటి ఆరోపించారు. దొంగ ఓటర్లను చేర్చుకొని గెలవాలని చూస్తున్నట్లు ప్రత్తిపాటి విమర్శించారు. రైతులు ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోయారని, వైసిపి రైతులను నట్టేటా ముంచిందన్నారు.

# శానిటేషన్ కార్యాలయంలో తనిఖీ

**మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**



**చిలకలూరిపేటటౌన్, మార్చి10, ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘంకు చెందిన శానిటేషన్ సిబ్బంది హాజరుని నిర్వహించే కార్యాలయాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది మచ్చుర్ పరిశీలించడంతో పాటు వారికి కావలసిన అవసరాలను తెలుసుకునా న్నమన్నారు. వారికి కావలసిన పనిముట్లు సదుపాయాలను ఎర్పాటు చేయాలని శానిటరి ఇన్‌స్పెక్టర్‌ను చైర్మన్ ఆదేశించారు. శానిటేషన్ విషయంలో పట్టణంలోని ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడుకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, శానిటరి మేస్త్రిలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పండరీపురంలో పారిశుధ్య సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

**: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**



**చిలకలూరిపేట, మార్చి10, ప్రభాతవార్త:** పట్టణంలోని పండరీపురం లో పారిశుధ్య పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. పండరీపురం చివరిలైన్ వరకు నడిచి పారిశుధ్య పరిస్దితులను గమనించారు. ఈ సందర్భంగా పండరీపురంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త ఉండటాన్ని ఆయన గమనించి వెంటనే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును చైర్మన్ ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**నాదెండ్ల, మార్చి10, ప్రభాతవార్త:**

మండలంలోని గణపవర ం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన పార్దు మహేంద్ర (17) అనే యువకుడు మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. పార్దుమహేంద్ర సిద్దార్ద డిఫెన్స్ అకాడమీ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుకుంటున్నాడు. శుక్రవారం ఉదయం కళాశాలకు వెళుతున్న పార్దు మహేంద్రపై చిలకలూరిపేట వైపునుండి గుంటూరు వైపు వెళుతున్న బస్సుటైర్ ఎక్కడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందారు. పార్దు మహేంద్ర తల్లి గణపవరం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా వర్కర్‌గా పనిచేస్తున్నారు, విద్యార్ధి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ఆసుప త్రికి పోలీసులు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థి తల్లిదండ్రులను పరామర్శ



**చిలకలూరిపేట, మార్చి10, ప్రభాతవార్త:** గణపవరం జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గణపవరం గ్రామానికి చెందిన విద్యార్ది మరణించారు. విద్యార్ది మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ఆసుప త్రికి తరలించారు. కాగా విషయం తెలుసుకున్న వెసిపి నాయకలు విడదల గోపి, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పల్నాడు జిల్లా విద్యార్ది విభాగం సయ్యద్‌సిరాజ్, కెల్లంపల్లి సుందరరావు, బొప్పాడి రామారావు, కాట్రురమేష్, తొట్టెంపూడి శ్రీను తదితరులు చిలకలూరిపేట ఆసుప త్రికి వెళ్లి విద్యార్ది తల్లిదండ్రులను పరామర్శించారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన



**చిలకలూరిపేట, మార్చి10, ప్రభాతవార్త:** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎపిజెఎసి నాయకులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసిన వ్యక్తం చేశారు. ఈ సందర భంగా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిజెఎసి పల్నాడుజిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రావు, చిలకలూరిపేట మండల అధ్యక్షుడు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులైన కుటుంబానికి రూ17వేలు ఆర్ధిక సహాయం అందజేత

**నాదెండ్ల, మార్చి10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో గురువారం బిసి కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన లక్ష్మీ కుటుంబం సర్వస్వం కోల్పోయారు. విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు పూర్తిగా దగ్దమయ్యాయి. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు శు క్రవారం నాదెండ్ల గ్రామానికి చేరుకొని ప్రమాదంలో నష్టపోయిన లక్ష్మిని కుటుంబసభ్యులను పరామర్శించి రూ17,500 ఆర్ధిక సహాయాన్ని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట రాజారమేష్ అందించారు. అనంతరం నాదెండ్ల వీఆర్ఓతో మాట్లాడి తక్షణమే ప్రభుత్వం తరుపున కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌భాషా, చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు షేక్ మునీర్‌హసన్, లీలా కిషోర్, శివశంకర్, పసుపులేటి సాయి, గౌస్, కరిముల్లా, నాదెండ్ల గ్రామ జనసేన పార్టీ నాయకులు శ్రీను, నాగేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# సంకురాత్రిపాడు సచివాలయం తనిఖీ



**నాదెండ్ల, మార్చి10, ప్రభాతవార్త:** స్పెషల్ ఆఫీసర్‌డే పురస్కరించుకొని మండలంలోని సంకురాత్రిపాడు గ్రామంలోని సచివాలయాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ బిజె బెన్ని శుక్రవారం తనిఖీచేశారు. సచివాలంలో సిబ్బంది బయోమెట్రిక్‌తోపాటు వివిధ రిజీష్టర్లను ఆయన పరిశీలించి ప్రతిఉద్యోగి బయోమెట్రిక్‌కు హజరుకావాలని తెలిపారు. సచివాలయంలో ప్రజలకు సంబందించి ఎటువంటి ప్రభుత్వ పనులు పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వైసిపి పార్టీ నాయకులు బోళ్ళయ్య, లక్ష్మీనారాయణ, గంగయ్య, వీరాస్వామి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేపై సమీక్షించిన డిప్యూటి కలెక్టర్



**యడ్లపాడు, మార్చి 10, ప్రభాతవార్త :** యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు శుక్రవారం సందర్శించారు. కార్యాలయంలోని అధికారులతో రీ సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా అయన తుర్లపాడు, మైదవోలు గ్రామాలలోని రైతులకు రీ సర్వేకు సంబంధించిన నోటీసుల జారీచేస్తున్నారా లేదా అనేవిషయాలపై అరాతీసారు. అయా గ్రామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రీ సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అదికారులను అదేశించారు.

# నివేశనా స్దలాల పంపిణీకి ప్రైవేట్ స్దలం పరిశీలించిన ఆర్డీవో



**యడ్లపాడు, మార్చి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు, ఉప్పరపాలెం గ్రామాలలోని భూములను అర్‌డివో శేషిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. అయా గ్రామాలకు సంబంధించి జగనన్న గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రైవేట్ భూములను స్దానిక అధికారులు గుర్తించిన వాటిని లబ్దిదారులకు అనుకూలంగా ఉన్నాయాలేదా అనే విషయాలపై క్షేత్రస్దాయిలో పరిశీలించారు. భూములకు సంబందించిన రహదారి తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. అనంతరం లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవుగా అని అడిగి తెల్సుకున్నారు. లబ్దిదారులు ఎటువంటి సమస్యలు ఉండవని వెంటనే పనులు పూర్తిచేసి వెంటనే నివేశనా స్దలాలను పంపిణీచేయాలని కోరటమైంది. అయనతోపాటు తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, మండల సర్వేయర్ రాంబాబు, సచివాలయ సర్వేయర్ గోపి, గ్రామ రెవిన్యూ అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కెల్లా రక్తదానం ఎనలేనిది

**గుంటూరు విద్య, మార్చి 10, ప్రభాతవార్త :**

పోలీసు డాక్టర్‌గా పేదల వైద్యుడిగా డాక్టర్ మండవ శ్రీనివాసరావు అందించిన వైద్యసేవలు ఎంతో అభినందనీయమని, అన్నిదానాల్లో కెల్లా రక్తదానం ఎనలేనిదని ఏపి సిఐడి చీఫ్ ఎన్ సంజయ్ అన్నారు. డాక్టర్ మండవ శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా శుక్రవారం స్థానిక కొత్తపేటలోని సాయిరత్న మల్టీస్పెషాలిటీ హాస్పటల్లో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ముఖ్యఅతిధిగా సీఐడీ చీఫ్ సంజయ్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత భారీ కేక్‌ను కట్‌చేశారు. క్యాలెండర్‌ను డాక్టర్ మండవ వైద్యసేవలతో ముద్రించిన పుస్తకాలను సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, డాక్టర్ల మధ్య డాక్టర్ మండవ శ్రీనివాసరావు అనుసంధాన కర్తగా వ్యవహరించారన్నారు. ప్రభుత్వ వైద్యుడిగా ఉంటూ ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు సొంత క్లినిక్‌లో అందించి, అందరి మన్ననలు పొందారన్నారు. నిత్యం ఒత్తిడితో ఇబ్బందులు పడే పోలీసు సిబ్బందికి సైతం ఉచిత వైద్యసేవలు అందించి పోలీసు వైద్యుడిగా గుర్తింపు పొందారన్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించేలా అందరూ ఆరోగ్యంగా ఉండేలా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, అందరి వైద్యుడిగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారన్నారు. ఆయన చికిత్సల పొందిన వారు ఆయన్ను సోదరుడి మాదిరిగా వైద్యసేవలు అందించారని గుర్తుచేశారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసే యువకులను సంజయ్ అభినందించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ మండవ మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పటి నుంచి పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నానని సేవలందిచండంతో తనకు ఎంతోతృప్తి లభిసు ్తందన్నారు. తాను చనిపోయే వరకు పేదల వైద్యసేవల్లో ముందుంటానని వెల్లడించారు. రక్తదానం చేసిన యువతకు తన ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు ప్రకటించారు. సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్ చక్కా శివరామకృష్ణ మాట్లాడుతూ ఉచిత వైద్యసేవలతో పేదల వైద్యుడిగా గుంటూరు జిల్లాలో డాక్టర్ మండవ శ్రీనివాసరావు అందరికి సుపరిచితులయ్యారన్నారు. కార్యక్రమంలో జనసేన నగరఅధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, డిఎస్పీ సీతారామయ్య, కార్పొరేటర్ పోతురాజు సమత, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల పురోగతికి సమాన అవకాశాలు

**గుంటూరు కల్చరల్, మార్చి 10, ప్రభాతవార్త :**

మహిళలకు ఎదుగుదల, పురోగతికి సమాన అవకాశాలను అందించేందుకు తన అంకితభావాన్ని అమెజాన్ దృవీకరిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు. అంతరా ్జతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు వినూత్న స్ఫూర్తి, నాయకత్వం మరియు శ్రేష్ఠతను సంస్థ వేడుకగా ఆచరిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది "ఎంబ్రేస్ ఈక్విటీ" అనే థీమ్‌తో, అమెజాన్ మహిళల భాగస్వామ్యాన్ని వృద్ధి చేసేందుకు వర్క్‌ఫోర్స్‌లోవారిసేవల వృద్ధికి వెసులుబాటు కల్పించే దిశలో తన కార్యక్రమాలను హైలైట్ చేయడానికి వరుసగా రెండవ ఏడాది తన షెల్స్ అమెజాన్ క్యాంపెయిన్ ప్రారంభించందని వెల్లడించారు.

# మహిళపై వేధింపులకు పాల్పడిన విలేకరి

**మాచర్ల విలేకరిపై మిర్యాలగూడలో కేసు నమోదు**

**మాచర్ల, మార్చి 10 ప్రభాతవార్త:**

విలేకరిగా ఉన్న అతను ఆ పత్రికను అడ్డు పెట్టుకొని చేయని అక్రమాలు లేవు, అక్రమ సంపాదనలు, బెదిరింపులతో అధికారులను, బిల్డర్ల ద్వారా పొలాలు, ప్లాట్లు సంపాదించినట్టు ఆరోపణలున్న అతను ఓ వివాహితపై లైంగిక వేధింపులకు పాల్పడే వరకూ వెళ్లింది. బాధితురాలి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుమేరకు వివరాలిలా ఉన్నాయి. మాచర్లలో పెద్దపత్రికకు విలేకరి అని అక్కడే ఓ బ్యాంకు ఉద్యోగి భార్యకు దగ్గరయ్యాడు. మీ తమ్ముడికి ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఆమె వద్ద ఉంచి లక్షల రూపాయలు వసూలు చేశాడు. ఆమెకు మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. ఆమె ఆస్తినిసైతం చేజిక్కించుకోవటానికి పన్నాగం పన్నాడు. ఎంతకీ తన తమ్ముడికి ఉద్యోగం రాకపోవడం, డబ్బులు తీసుకోవడమే గానీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో ఆమె నిలదీసింది. దీంతో అతని పన్నాగం బెడిసి కొట్టింది. ఆ వివాహితను మానసికంగా, శారీరకంగా హింసించడం మొదలుపెట్టాడు. సదరు విలేకరి బెదిరింపులు తట్టుకోలేక తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడలో అతనిపై కేసు పెట్టింది. విలేకరి బారి నుంచి తనను కాపాడాలని ప్రాధేయపడడంతో పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేశారు. అయితే అతను తన విలేకరి పలుకుబడిని ఉపయోగించుకొని ఆవివాహిత తనకు నగదు బాకీ ఉందని ఆమెపై కేసు పెట్టాడు. ఆ విలేకరితోపాటు చెల్లెలు ఉన్నా తన తండ్రికి తాను ఒక్కడినే కొడుకును అని గతంలో తప్పుడు సర్టిఫికెట్ పుట్టించి చెల్లికి రావాల్సిన వాటా రానియ్యకుండా ఒక్కడే కాజేశాడని తెలిసింది. దళిత మహిళపై వేధింపులకు పాల్పడి ఆమె వద్ద నుంచి లక్షల రూపాయలు తీసుకున్న మాచర్ల విలేకరిపై చర్యలు తీసుకుంటారా లేదా? అంటూ పలువులు సందేహాలు వ్యక్తంచేస్తున్నారు.

# చేనేతను నిర్వీర్యం చేసింది చంద్రబాబే

**-ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ధ్వజం**

**మంగళగిరి, మార్చి 10, ప్రభాతవార్త :**

చేనేతను నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో మదనపల్లిలో ఆప్కో చేనేత వర్గాల మీద టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజి చిరంజీవి మాట్లాడుతూ నేటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు బిసి కులాల తోక కత్తిరిస్తామని బెదిరించారని ఎవరైనా ఎస్సీ కులాల్లో పుట్టాలని కోరుకుంటారా అని ఎస్సీ కులాలను అవమానించిన తీరు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు తెలిసిందే అన్నారు. నారా లోకేష్ చేనేత కులంలో పుట్టిన తనను, అవమానపరచడం బాధాకరమన్నారు. అలాంటి పదాలు మేము వాడితే ఎలా ఉంటుందో లోకేష్ తెలుసుకోవాలని సూచించారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ఏం పీకాడని దుర్భాషలాడ్డం చిన్న కులాలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. తాను పదవిలోనికి వచ్చి 35రోజులైందని, రాష్ట్రంలో ఉన ్న పురాతన సొసైటీలను సందర్శించడం జరిగిందన్నారు. గతంలో 2014నుంచి 2019 వరకు అధికారంలో ఉనన చంద్రబాబు 40సంవత్సరాల అనుభవం కలిగిన చంద్రబాబు చేనేతలను ఏ విధంగా ఉద్దరించాడో, చేనేత సంక్షేమం కోసం ఏంచేశారో చెప్పాలని ప్రశ్నించారు. చేనేతలను ఓటుబ్యాంకుగా వాడుకొని కూరలో కరివేపాకు లాగా ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసన్నారు. అధికారం పోయాక అయోమయంలో చిన్న కులాలను అవమానపరిస్తే 2024లో ఇంతకంటే ఘోరమైన పరాభవం ఎదుర్కొవాలని దుయ్యబటా ్టరు. ఆప్కో నిర్వీర్యం అయిపోవడానికి చేనేత కుటుంబాలను దిగజారీ పోవడానికి తెదేపా ప్రభుత్వ విధానాలు కారణమని ఆరోపించారు. అధికార దాహంతో లోకేష్ చేస్తున్న పాదయాత్రలో విషయపరిజ్ఞానం లేకుండా లోకేష్ మాట్లాడుతున్నారని అధికారంలోకొస్తే చేనేతలకు అదిచేస్తాం ఇది చేస్తామని చెబుతున్నారని మీరు అధికారంలో ఉన ఐదు సంవత్సరాల్లో ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మీ ప్రభుత్వం ఏం చేసిందో రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏం చేశారో తేల్చుకుందామని బహిరంగ చర్చకు మీరు సిద్దమని సవాలు విసిరారు. మంగళగిరి నియోజకవర్గంలో చేనేతల కోసం కోట్ల రూపాయలతో షెడ్లు నిర్మిస్తున్నామని ఇక్కడికి వస్తేఏమి అభివృద్ధి చేస్తున్నామో చూపిస్తామని స్పష్టంచేశారు. చిన్న కులాలను గౌరవించడం నేర్చుకోవాలని తీరు మారకపోతే రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు.




# సౌజన్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరల పంపిణీ



**తాడేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :** బిసీ వెల్ఫేర్ జేఏసి ఫౌండర్ అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు ప్రొత్సాహంతో జేఏసి స్టేట్ ఉమెన్ వింగ్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని సౌజన్య వృద్ధాశ్రమంలో మహిళలు వృద్ధులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు అందజేశారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జేఏసి ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నాగేశ్వరీ జేఏసి ఉమెన్ వింగ్ లీగల్ అడ్వైజర్ లక్ష్మీ జేఏసి ఉమెన్ సెక్రటరీ సిహెచ్ శ్రీదేవి మంగళగిరి నియోజకవర్గ ఉమెన్ ప్రెసిడెంట్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ లెటర్‌తో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోండి



**మంగళగిరి, మార్చి 10, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణ పోలీస్టేషన్‌లో శుక్రవారం మధ్యాహ్నం నియోజకవర ్గ తెలుగు మహిళా నాయకులు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త పాలేటి కృష్ణవేణిపై ఫిర్యాదు చేశారు. పాలేటి కృష్ణవేణి తన సోషల్ మీడియా ఖాతాల్లో దళిత నాయకురాలు, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై , టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్నాయుడు రాసినట్లుగా ఒక ఫేక లెటర్ సృష్టించి దాన్ని తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా పోస్టు చేయడంపై చర్యలు తీసుకోవాలని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పట్టణ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు చేసినవారిలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తెలుగు మహిళా నాయకులు ఊట్ల దుర్గామల్లేశ్వరీ, అన్నెం కుసుమ, కొసరాజు శైలజ, పత్తిరిపల్లి కృష్ణవేణి, యలమంచిలి పద్మజ, దివ్వెల కనకదుర్గా, వాసా పద్మ, అప్పల శాంతి, మోదుకూరి సుజాత, షేక్ బాజి, దివి విజయలక్ష్మీ, గుమ్మడి కోటేశ్వరమ్మ, మేరుగ మేరీ, పద్మ తదితరులు ఉన్నారు.

# ఏపి ఎస్ఆర్ఎంలో ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభం

**-సీటు దొరికితే 100శాతం ట్యూషన్ ఫీజు రాయితీ**

**మంగళగిరి, మార్చి 10, ప్రభాతవార్త :**

ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 2023-24విద్యాసంవత ్సరానికి ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. కంప్యూటర్ సైన్ ్స, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ్స, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన ప్రోగ్రామ్ ్సలో విద్యార్థులకు ప్రవేశాలను కలి ్పస్తుంది. ఈ మేరకు అడ్మిషన్ ్స డైరెక్టర్ యల్లంపల్లి శివశంకర్ శుక్రవారం అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను వెల ్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విద్యాప్రమాణాలను అందిస్తున్న ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నిష్ణాతులైన ప్రొఫెసర్లతో ఎంటెక్ కోర్సులను నిర్వహిస్తుంది. టెన్త్, ఇంటర్, బిటెక్‌ల్లో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బిటెక్ విద్యార్థుళు ఎంటెక్ కోర్సుకు ధరఖాస్తు చేసేందుకు అర్హులుగా డాక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఏపి ఎస్ఆర్ఎం వైబ్‌సైట్‌లో ధరకాస్తు చేసుకోవాలని కోరారు. ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ ప్రొగ్రాములు ఉంటాయని, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో వీఎల్ఎస్ఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌ల్లో థర్మల్ ఇంజనీరింగ్, మెటీరియల్స్ అండ్ మ్యాన్యుపాక్చరింగ్ ప్రోగ్రాములను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హత గల వారికి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఎంటెక్‌లో సీటు లభించిన విద్యార్థికి 100శాతం ట్యూషన్ ఫీజు రాయితీ ఉంటుందని, దీంతో పాటు ఏడాదికి రూ. 72వేల స్టయిఫండ్ కూడా అందుతుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యలో పరిశోధనలను ప్రోత ్సహించే ప్రక్రియలో భాగంగా ఫీజు రాయితీ అందుబాటులో ఉంచినట్లు డాక్టర్ శివశంకర్ పేర్కొన్నారు. ఎంటెక్ కోర్సుల్లో ప్రవేశాలు కోరు విద్యార్థులు ఏపి ఎస్ఆర్ఎం వెబ్‌సైట్‌లో రూ. 1200లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఆగస్టులో తరగతులు ప్రారంభం కానున్నాయని వివరించారు.



# ఆకట్టుకున్న పాకుడురాళ్ళు నాటక ప్రదర్శన

**గుంటూరు కల్చరల్, మార్చి 10, ప్రభాతవార్త :** డాక్టర్ రావూరి భరద్వాజ రచించిన పాకుడురాళ్ళు నాటిక ప్రదర్శన నస్రీన్ ఈషాక్ దర్శకత్వంలో శుక్రవారం సాయంత్రం వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో ప్రదర్శించడం జరిగింది. గుంటూరు కళాపరిషత్ ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్టు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. నాటక ప్రదర్శనకు ముందు పరిషత్ రజతోత్సవ ప్రత్యేక సంచిక దర ్పణం ఆవిష్కరణ జరిగింది. ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని ఆవిష్కరించగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు పుస్తక పరిచయం చేశారు. పి. వి. మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ విజయభాస్కర్, వల్లూరు శివప్రసాద్, ఆలోకం పెద్దబ్బయ్య, వల్లూరు తాండవకృష్ణ, గుమ్మడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొనగా ప్రధాన కార్యదర్శి బి. పూర్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# ముగిసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్



## 480 పరుగులకు ఆలౌట్

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టుమ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఉస్మాన్ ఖవాజా 180 పరుగులతో చెలరేగాడు. కామెరూన్‌గ్రీన్ 114 పరుగులతో ఇద్దరూ సెంచరీలు బాదారు. భారత్ ఇక తన తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా రెండోరోజు ఆటముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులుచేసింది క్రీజులో రోహిత్‌శర్మ 17, శుభమన్‌గిల్ 18 పరుగులతో ఉన్నారు. దీనితో ఆసీస్ కంటే 444 పరుగులు వెనకబడింది. మూడోరోజు పూర్తిగా బ్యాటింగ్‌చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బందిరాదు. ఆసీస్‌మాదిరిగా టీమిండియా బ్యాటర్లు రాణించాలి. ఉస్మాన్‌తోపాటు గ్రీన్‌కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీలు బాదారు. బ్యాటింగ్‌కు పిచ్ అనుకూలంగా మారడంతో ఆసీస్ బ్యాటర్లు చెలరేగారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4తో కలిపి రెండోరోజు ఆటను ప్రారంబించిన ఆసీస్ తొలి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా ఇవ్వలేదు. ఈ క్రమంలోగ్రీన్‌కూడా టెస్టుల్లో తొలిసెంచరీని పూర్తిచేసాడు. ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులుజోడించారు. రవిచంద్రన్ అశ్విన్ 91/6 విజృంభించి వికెట్లు తీసాడు. కామెరూన్ గ్రీన్‌తో పాటు విలియమ్ క్యారీకూడా వెనువెంటనే పెవిలియన్‌కు చేరాడు. తర్వాత వచ్చిన స్టార్క్ కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు క్రీజును వీడాడు. తొలి ఓవర్‌నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్‌పటేల్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. డిఆర్‌ఎస్‌కువెళ్లిమరీ టీమిండియా ఫలితం రాబట్టింది. దీనితో 208 పరుగులకు ఎనిమిది వికెట్లను ఆసీస్‌కోల్పోయింది. మరో రెండు వికెట్లు తీసి ఆసీస్ జట్టును సత్వరమే ఆలౌట్‌చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ 41, లయన్ 34 పరుగులతో అంతుబట్టనివిధంగా చెలరేగారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 70 పరుగులుజోడించారు. అశ్విన్ బౌలింగ్‌లో మర్ఫీ వికెట్లముందు చిక్కాడు. చివరిలో లయన్‌కూడా అశ్విన్ బౌలింగ్‌లోనే విరాట్‌కోహ్లీ చేతికి క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ ఆరు, షమీ, జడేజా, అక్షర్ చెరో వికెట్‌తీసారు.



## ముంబయి ఇండియన్స్‌కు కొత్త జెర్సీ

**ముంబయి:** ఐపిఎల్ మాజీ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ వచ్చే ఐపిఎల్‌నుంచి కొత్త అవతారంలో దర్శనమిస్తున్నది. ఈ ఏడాది మరికొన్ని రోజుల్లో ఐపిఎల్ 2023 ప్రారంభం కానున్న తరుణంలో ఈక్యాష్‌రిచ్‌లీగ్ 16వ సీజన్‌కు ముందు ముంబై జట్టు తమ జెర్సీని మార్చేయాలని నిర్ణయించింది. అధికారిక ట్వీట్‌చేస్తూ తమ కొత్త జెర్సీ డిజైన్‌ను కూడా షేర్‌చేసింది. పాత బ్లూ, గోల్డ్ డిజైన్‌నుంచి మరీ డీవియేట్ కాకుండా ముంబయి ఫ్రాంచైజీ కొత్తజెర్సీని డిజైన్‌చేసింది. జెర్సీపై డార్క్, లైట్‌బ్లూ కలయికపైగోల్డ్ కలర్‌గీతలు కనిపిస్తున్నాయి. కొత్త జెర్సీతో అయినా తమ అదృష్టం మారుతుందని ముంబయి భావిస్తోంది. గత ఏడాది ఆడిన 14 మ్యాచ్‌ల్లోనే ముంబయి ఇండియన్స్ కేవలం నాలుగు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. పాయింట్లపట్టికలో అట్టడుగు భాగాన నిలిచింది. ఇప్పటివరకూ ఐదు ఐపిఎల్ ట్రోఫీల్లో నెగ్గిన ముంబయి ఫ్రాంచైజీ ఈ సారి బలంగానే కనిపిస్తోంది. దానికితోడు రోహిత్, సూర్యకుమార్‌యాదవ్ తదితరులు మంచి ఫామ్‌లో ఉన్నారు. దీనితో తమ ఆరోట్రోఫీ ఖాయం అన్న ధీమాతో జట్టు ఉంది. జట్టులో పేసర్‌బుమ్రా ఈ ఏడాది ఐపిఎల్‌కు రాలేకపోతున్నాడు. వెన్నునొప్పికి శస్త్రచికిత్స చేసారు. ఆరునెలలపాటు ఆటకు దూరం అవుతున్న బుమ్రాతోపాటు రిచర్డ్సన్‌కూడా గాయంతో ఈసీజన్‌కు దూరం అయినట్లు ఆసీస్‌క్రికెట్‌బోర్డు తెలిపింది. కనీసం ఆరువారాలపాటు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. తొలిమ్యాచ్‌లో ఆర్సీబీని ఢీకొట్టనున్న ముంబయి ఇండియన్స్ కొత్త జెర్సీతో హడావిడిచేయనున్నది.

## ఆసీస్ కెప్టెన్‌కు మాతృవియోగం



**సిడ్నీ:** ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆతని తల్లి మరియా కమిన్స్ కన్నుమూసారు. భారత్‌లో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌ల తర్వాత మూడో టెస్టులో కమిన్స్ ఆడలేదు. తల్లికి అనారోగ్యంతో స్వదేశం వెళ్లాడు. ఆమెపరిస్థితి విషమించడంతో నాలుగోటెస్టుకు కూడా తిరిగి రాలేదు. ఈసమయంలోనే కమిన్స్ తల్లి మరణించింది. ఈక్రమంలోనే నాలుగో టెస్టు రెండోరోజున ఆసీస్ ఆటగాళ్లందరూ చేతికి నల్లటి ఆర్మ్‌బ్యాండ్ ధరించి ఆడతారని ఆసీస్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. మరియాకమిన్స్ మరణవార్త తెలిసి మేం చాలా బాధపడుతున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టుతరపున ప్యాట్‌కమిన్స్, ఆతని కుటుంబం, స్నేహితులకు మా సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించింది. బిసిసిఐ కూడా మరియా మరణవార్తపై స్పందించింది. భారత క్రికెట్ తరపున మరియా మరణంపై చాలా బాధపడుతున్నాం. ఈ కష్టకాలంలో ప్యాట్ ఆతని కుటుంబానికి మా సానుభూతి అని ట్వీట్‌చేసింది. కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో మరియా బాధపడుతున్నది. ఇటీవలి కాలంలో పరిస్థితి మరింత దిగజారడంతో ఆమె ఆసుపత్రి పాలయింది. ఈ క్రమంలోనే భారత్‌లోజరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీనుంచి అర్థాంతరంగా ప్యాట్‌కమిన్స్ స్వదేశానికి వెళ్లాడు. ఇపుడు నాకుటుంబంతో ఉండటమే ముఖ్యం అనుకుంటున్నా. అస్ట్రేలియా క్రికెట్‌బోర్డు, జట్టునుంచి నాకు లభించిన మద్దతుకు కృతజ్ఞతలు నాపరిస్థితిని అర్థంచేసుకున్నందుకు ధన్యవాదాలు అన్ని కొన్నిరోజులక్రితం ప్యాట్‌కమిన్స్ తెలిపాడు.

## క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆసీస్ స్టార్ ఓపెనర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ షాన్ మార్ష్ ఫస్ట్‌క్లాస్‌క్రికెట్, అంతర్జాతీయ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై ఆతడు కేవలం టి20 క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నాడు. 39 ఏళ్ల మార్ష్ 2001లో వెస్టన్ ఆస్ట్రేలియా తరపున ఫస్ట్‌క్లాస్ అరంగేట్రం చేసాడు. 2022లోప్రతిష్టాత్మక షెపీల్డ్ ట్రోఫీని సారథిగా వెస్టన్ ఆస్ట్రేలియాకు మార్ష్ అందించాడు. లిస్ట్ ఎ కెరీర్‌లో 177 మ్యాచ్‌లు ఆడిన మార్ష్ 44.45 సగటుతో 7158 పరుగులుచేసాడు.

26 ఏళ్ల ఫస్ట్‌క్లాస్‌కెరీర్‌లో వెస్టన్ ఆసీస్‌కు ఎన్నో విజయాలను షాన్ అందించాడు. ఇక షాన్ అంతర్జాతీయ కెరీర్‌పరంగాచూస్తే ఆస్ట్రేలియా తరపున 38 టెస్టులు, 73 వన్డేలు,15టి20ల్లో పాల్గొన్నాడు. 2019లోనే టెస్టుక్రికెట్‌కు మార్ష్ గుడ్‌బై చెప్పాడు. టెస్టుల్లో ఆతడు 32.32 సగటుతో 2265 పరుగులు సాధించాడు. ఆతడి టెస్టు కెరీర్‌లో ఆరుసెంచరీలు పది అర్ధశతకాలు ఉన్నాయి. అదేవిధంగా వన్డేల్లో 2773 పరుగులు, టి20ల్లో కేవలం 255 పరుగులు మాత్రమే మార్ష్‌చేసాడు. కాగా షాన్ మార్ష్‌సోదరుడు మిచెల్‌మార్ష్ ప్రస్తుత ఆస్ట్రేలియా జట్టులో కీలక సభ్యుడుగా కొనసాగుతున్నాడు.


## కొత్తజెర్సీతో గుజరాత్ టైటాన్స్




**అహ్మదాబాద్:** ఐపిఎల్ గత సీజన్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కూడా ఈసారి కొత్త జెర్సీతో సిద్ధం అవుతోంది. తమ కొత్తజెర్సీని కూడా సోషల్‌మీడియాలోప్రకటించింది. టీమిండియా స్టార్‌క్రికెటర్ హార్ధిక్ పాండ్యా అద్భుత కెప్టెన్సీతో ఐపిఎల్ 2022లో గుజరాత్ అద్భుతంగా రాణించింది. ఫైనల్‌లో సంజూశాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌తో తలపడి ట్రోఫీ నెగ్గింది. అదేజోరులో ఈ ఏడాదికూడా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త జెర్సీని విడుదలచేసింది. తమ పాత బ్లూజెర్సీకే చిన్నచిన్న మార్పులుమాత్రమే చేసి విడుదలచేసింది. మా జెర్సీలో స్టార్‌పెట్టుకున్నందుకు గర్వంగా ఉంది. అందరూ ప్రేమించే జెర్సీ మా గెలిచే స్వభావాన్ని ప్రతిబింబించేలా ఉందని ఈ జెర్సీ విడుదలను చూడండి అంటూ గుజరాత్ టైటాన్స్ ఒక విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో సూపర్‌గా రాణించిన గుజరాత్ వరుస విజయాలతో మొదటిగా నాకౌట్స్‌లోకి వచ్చింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. తర్వాత తొలి క్వాలిఫయర్‌లో రాజస్థాన్‌ను ఓడించి ఫైనల్‌చేసింది. ఫైనల్‌లో మరోసారి రాజస్థాన్‌తో తలపడింది. ఈ మ్యా చ్‌లోట్రోఫీ గెలిచి తమ తొలిసీజన్‌లోనే ట్రోఫీ నెగ్గి చరిత్రసృష్టించింది. ఈ సీజన్తర్వాత భారత జట్టులోకూడా హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్‌గా గుర్తింపు లభించింది. ఈ క్రమంలోనే భారత జట్టులో రోహిత్ లేనపుడు టి20 కెప్టెన్‌గాకూడాకొనసాగాడు.

## 8యేళ్ల తర్వాత భారత్‌లో పెరిగిన బాండ్ల రాబడులు


**న్యూఢిల్లీ, మార్చి 10:** ప్రపంచవ్యాప్తంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం కారణంగా దేశాలకు ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంగా సెంట్రల్ బ్యాంకులు చేపడుతున్న చర్యలు పూర్తిస్థాయిలో అనుకున్న ఫలితాలను ఇవ్వటం లేదు. ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఆర్థిక మాంద్యం సుడిగుండంలో చిక్కుకున్నాయి. కొన్ని చిన్న దేశాలు కూడా ఇరుకున్నాయి. ప్రస్తుతం పరిస్థితులను చూస్తుంటే ఇండియా కూడా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనికి సంబంధించిన సంకేతాలు మనకు అదే విషయాన్ని చెబుతున్నాయి. మే 2015 తర్వాత మొదటిసారిగా భారత్ బాండ్ ఈల్డ్ కర్వ ఇన్వర్ట్ కావడం ఇదే విషయాన్ని సూచిస్తోంది. 364 రోజుల ట్రెజరీ బిల్లు కటాఫ్ ఈల్డ్ క్లుప్తంగా బెంచ్‌మార్క్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువ పెరగడం ఇప్పుడు ఆర్థికవేత్తలను ఆందోళనలోకి నెడుతోంది.




ఇది ఆర్థిక మాంద్యం రావడానికి ముందు కనిపించే ఒక కీలక సంకేతం. మే 2015లో యేదాది కాల పరిమితి బాండ్ 10 సంవత్సరాల బాండ్ కంటే ఎక్కువగా ట్రేడ్ అయింది. తాజాగా ఆర్‌బిఐ 364 రోజుల నోట్లను 7.48 శాతం వడ్డీ రేటుకు విక్రయించింది. అయితే 10 సంవత్సరాల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి 7.26 శాతంగా ఉంది. 2032 బాండ్ ఈల్డ్ గరిష్టంగా 7.4728 శాతానికి చేరి 7.4547 శాతం రేటు వద్ద ముగిసింది. అక్టోబరు 2018 నుంచి ఇది అత్యధిక రేటు కావడం మార్కెట్‌లో ఆందోళనలకు కారణంగా మారింది. తక్కువ కాలం బాండ్లపై వడ్డీ రాబటి దీర్ఘకాలిక బాండ్ల కంటే ఎక్కువగా ఉన్నట్లయితే దానిని బాండ్ ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ అని అన్నారు. ప్రస్తుతం హెచ్చరికలను చూస్తుంటే భారతదేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందా అని చాలా మంది సామాన్యులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే ట్రెజరీ బిల్లుల అమ్మకాలపై ఊహించిన దానికంటే ఎక్కువ కట్ ఆఫ్‌ల కారణంగా భారత దేశంలో ఇన్వెర్షన్ జరిగింది. ఇది బ్యాంకింగ్‌వ్యవస్థలో లిక్విడిటీ లోటు కారనంగా ప్రేరేపించబడిందని తెలుస్తోంది. లిక్విడిటీలో ఈ క్షీణత కారణంగా ఈల్డ్ కర్వ్ ఇన్వెర్షన్ ధోరణి మరికొంతకాలం కొనసాగే అవకాశం నిపుణుల అంచనా.

## హెచ్‌సిఎల్‌కి ప్రపంచ స్థాయి గుర్తింపు

**ముంబై, మార్చి 10:** దేశీయ టెక్ కంపెనీలు అభివృద్ధిలో దూసుకు పోతున్నాయి. అంతర్జాతీయ శ్రేణిలో సత్తా చాటుతున్నాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్‌లు అగ్ర సంస్థలుగా వెలుగొందుతుండగా, తాజాగా హెచ్‌సిఎల్ కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందినట్లు సిఇఒ విజయ కుమార్ వెల్లడించారు. క్లయింట్లు, వినియోగదారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడేందుకు తాము అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ, సామాజిక, పాలనలో బలమైన పనితీరు కనబరుస్తూ హెచ్‌సిఎల్ రికార్డు సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పరిశోధన, రేటింగ్ ఏజెన్సీలచే మంచి గుర్తింపు పొందింది. ఎక్చేంజ్ ఫైలింగ్ ద్వారా ఈ మేరకు కంపెనీ ప్రకటించింది. కార్పొరేట్ సుస్థిరతను అమలు చేయడంలో సాధించిన గణనీయమైన పురోగతికి ఇది నిదర్శనమని పేర్కొంది. సాఫ్ట్‌వేర్, సేవల విభాగంలో హెచ్‌సిఎల్‌టెక్‌ని సిఎస్‌జి లీడర్‌గా ఎంఎస్‌సిఐ రేటింగ్ ఇచ్చింది. 8,500 కంపెనీలు పరిశ్రమ ఇఎస్‌సికి అనుగుణంగా ఉన్నాయా అని పరిశోధించి, రిస్కులను బహిర్గతం చేసింది.




నష్టాల నిర్వహణ సామర్థ్యాన్ని అంచనా వేసింది. లీడర్, యావరేజ్, లాగార్డ్‌గా రేటింగ్‌లను విభజించింది. కాగా ఈ యేడాది ఎఎ రేటింగ్‌తో హెచ్‌సిఎల్ అగ్రగామి సంస్థగా గుర్తించబడింది. గతేడాది ఎతో పోలిస్తే గణనీయమైన వృద్ధి సాధించినట్లు వెల్లడించింది. హెచ్‌సిఎల్ టెక్‌ని ఇండస్ట్రీ మూవర్‌గా ఎస్అండ్‌పి గ్లోబల్ సస్టైనబిలిటీ ఇయర్‌బుక్ 2023 గుర్తించింది. స్థిరమైన వ్యాపార పద్ధతులను ప్రదర్శించిన ప్రముఖ కంపెనీల జాబితాను ఈ సంస్థ నివేదిస్తుంది. 2023 ఎడిషన్ కోసం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 61 పరిశ్రమల్లోని 7,800 సంస్థలను ఎస్అండ్‌పి విశ్లేషించింది. కఠినమైన కార్పొరేట్ సస్టైనబిలిటీ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్కుపై దాని రేటింగ్ ఆధారపడి ఉంటుంది.

## రికార్డులు సృష్టిస్తున్న వాల్‌మార్ట్

**న్యూఢిల్లీ, మార్చి 10:** అమెరికాకు చెందిన రిటైల్ వ్యాపార దిగ్గజం వాల్‌మార్ట్. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ సంస్థ తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కంపెనీ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేయడంతో భారీ విస్తరణ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. అమెరికా బయట వాల్‌మార్ట్ అతిపెద్ద మార్కెట్‌గా చైనా ఉంది. అయితే ప్రస్తుతం దీనిని అధిగమించడానికి భారత్ సిద్ధంగా ఉందని వాల్‌మార్ట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జాన్ డేఇడ్ రైనీ వెల్లడించారు. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే ఉత్తేజకర మైన అవకాశాలు దేశంలో పెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయని వెల్లడించారు. ఈ యేడాది చైనాను అధిగమించి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరిస్తుందని తాను నమ్మకంతో ఉన్నానని రైనీ వెల్లడించారు. ఇది భవిష్యత్తులో నిజంగా మంచి అవకాశమని ఆయన తెలిపారు. రానున్న కాలంలో కంపెనీకి ఆదాయ వృద్ధి చాలా వరకు ఫ్లిప్‌కార్ట్ నుంచి వస్తుందని అన్నారు. ఫిబ్రవరిలో పోస్ట్-ఎర్నింగ్ కాల్‌లో ఎగ్జిక్యూటివ్ పేర్కొన్న తర్వాత రైనీ చేశారు. చైనా గతంలో వాల్‌మార్ట్‌కు అతిపెద్ద విదేశీ మార్కెట్‌గా ఉంది. కంపెనీ ఇక్కడ 365 రిటైల్ యూనిట్లను కలిగి ఉంది. అయితే బిసిజి-ఆర్‌ఎఐ నివేదిక ప్రకారం, భారతదేశ రిటైల్ పరిశ్రమ యేడాదికి 10శాతం చొప్పున వృద్ధి చెందుతోందని వెల్లడైంది. ఇది 2023 నాటికి ఏకంగా రెండు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని వారు అంచనాలు వేశారు. కంపెనీ కేవలం భౌతిక స్టోర్లలో మాత్రమే కాకుండా ఆన్‌లైన్ స్టోర్‌లలో పురోగతి కనిపిస్తోంది. అయితే వాల్‌మార్ట్ నాల్గవ త్రైమాసికంలో నిర్వహణ ఆదాయం 72శాతం మేర తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోయింది.




## 18యేళ్ల తర్వాత ఐపిఒకు టాటా టెక్ !

## వాణిజ్యం

**ముంబై, మార్చి 10:** టాటా మోటార్స్ అనుబంధ సంస్థ టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. టాటా మోటార్స్ సహా మరో ఇద్దరు ఇన్వెస్టర్లు 23.6శాతం వాటాను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను పబ్లిక్ ఇష్యూకు తెచ్చిన టాటా గ్రూప్ 18 యేళ్ల తర్వాత మళ్లీ మరో సంస్థను ఐపింకు తీసుకొస్తోంది. ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కిందే జరగనుంది. టాటా మోటార్స్ 8,11,33,706 షేర్లు, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ 97,16,853 షేర్లు, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్ 48,58,425 షేర్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా ఎంత మొత్తం నిధులను సమీకరించాలనుకుంటున్నది మాత్రం తెలియరాలేదు. ఇటీవలి టాటా టెక్ బైబ్యాక్ ప్రకారం కంపెనీ విలువను రూ.16,080 కోట్లుగా అంచనా వేశారు. దాని ప్రకారం, తాజా ఐపిఒ పరిమాణం రూ.3,800 కోట్ల వరకు ఉండొచ్చునని సమాచారం. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్ ఒక ప్రొడక్ట్ ఇంజినీరింగ్, డిజిటల్ సేవల సంస్థ. సిఇఒ వారెన్ హ్యారిస్ నేతృత్వం వహిస్తున్న ఈ సంస్థలో 11వేల మంది పనిచేస్తున్నారు. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని ఇతర సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. టాటా టెక్నాలజీస్‌లో 2022 మార్చి 31 నాటికి టాటా మోటార్స్‌కు 72.48 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్‌లకు వరుసగా 8.96శాతం, 4.48శాతం చొప్పున వాటాలున్నాయి. టాటా మోటార్స్ ఫైనాన్స్, టాటా ఎంటర్‌ప్రైజెస్, ఓవర్సీస్, జెడ్రా కార్పొరేట్ సర్వీసెస్, ప్యాట్రిక్ రేమాన్ మెక్‌గోల్డ్‌రిక్ సంస్థలకు మిలిగిన వాటాలున్నాయి.




## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టపోయాయి. ఉదయం భారీ నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. బ్యాంకింగ్, స్థిరాస్తి రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు అధిక వెయిటేజీ ఉన్న హెచ్‌డిఎఫ్‌సి జంట షేర్లు, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోవడమూ ప్రతికూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ చివరికి 671.15 పాయింట్లు నష్టపోయి 59,135.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 176.70 పాయింట్లు క్షీణించి 7,412.90 పాయింట్ల వద్ద ముగిసింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐబ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్ షేర్లు శుక్రవారం మిశ్రమంగా ముగిసాయి. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్, అదానీ టోటల్ అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి. అదానీ పవర్ 4.59 శాతం పెరిగాయి. ఎసిసి, అంబుజాసిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీవిల్మర్, ఎన్‌డిటివి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రూ.10వేల నోట్లు ముద్రించి నిలిపివేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మార్చి 10:** మనం చిన్నప్పటి నుంచి ఐదుపైసల కాయిన్ నుంచి 10 రూపాయల కాయిన్ వరకు చూసే ఉంటాం. ఇక నోట్ల విషయానికి వస్తే, రూపాయి నోటు నుంచి రెండు వేల రూపాయల నోటు వరకు చూశాం. ఇప్పుడు అంతకన్నా పెద్ద నోటు అంటే 10వేల రూపాయల నోటు చూడబోతున్నాం. అయితే కొన్నేండ్ల క్రితం రూ.10వేల నోటుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముద్రించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒకానొక సమయంలో ఈ నోటుని ముద్రించి మళ్లీ ఆపేసినట్లు తెలిసింది. అయినా రిజర్వ్ బ్యాంకు ఎందుకు ఆ నోటును ముద్రించింది, ఎందుకు రద్దు చేసింది, ఆ నోటు ఎప్పుడు ముద్రించారు అనే విషయాన్ని తెలుసుకుందాం. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1938 సంవత్సరంలో రూ.10వేల నోటను ముద్రించింది. ముద్రించిన ఎనిమిది సంవత్సరాలకే అంటే 1946 జనవరిలో డీమోనిటైజ్ చేశారు. మళ్లీ ఎనిమిది సంవత్సరాలకు అంటే 1954 సంవత్సరంలో రూ.10వేల నోట్లను ముద్రించడం ప్రారంభించింది. 24యేళ్ల పాటు చలామణిలో ఉన్న పదివేల రూపాయల నోట్లని చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు చివరగా 1978లో రద్దు చేశారు. ఈ నోట్లు ముద్రించిన తర్వాత చిల్లర సమస్యలు, ఇతర ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిసి ప్రభుత్వం డీమెనిటైజ్ చేసి ముద్రణను నిలిపివేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. చాలా మంది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కేవలం రెండు వేల రూపాయల నోటు వరకు మాత్రమే ముద్రిస్తుందని అనుకుంటారు. కానీ 1934, సెక్షన్ 24 ప్రకారం, కేవలం రూ.2, 5, 10,20,50, 100, 200, 500, 2000, 10వేల నోట్లను ముద్రించవచ్చు. అయితే ముద్రించే హక్కు ఉంది కదా అని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విచ్చలవిడిగా నోట్లను ముద్రించదు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో నిబంధనలను అనుసరిస్తూ కరెన్సీని ముద్రి స్తుంది.



అయితే కేంద్ర ప్రభుత్వం కూడా తుదినిర్ణయం తీసుకోవడానికి ముందు ఆర్‌బిఐతో చర్చిస్తుంది. ఆర్థిక లోటు, వృద్ధిరేటు, జిడిపి ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్‌బిఐ ఎంత కరెన్సీ ముదించాలో నిర్ణయించుకుంటారు. ఎంత పెద్ద బ్యాంకు అయినా నోట్లు ముద్రించే విషయంలో తుది నిర్ణయం తీసుకునేది మాత్రం కేంద్ర ప్రభుత్వమే. ఇక కరెన్సీని ఎక్కువగా ముద్రిస్తే ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుంది. ద్రవ్యోల్బణం రేటు గణనీయంగా పెరుగుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14